
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

శనివారం 19, ఆగస్టు 2017

పెండింగ్ పనులు తక్షణం పూర్తి



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

- గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులకు కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం
- రిజర్వాయర్ సందర్శన
- పునరావాస సమస్యలు పరిష్కరించాలని సూచన

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

దాహాకారాలు



"నడి రోడ్డుపై పదుల సంఖ్యలో డ్రమ్ములు! చుట్టూ ప్రజలు! ఇక్కడ ఏదో వివాహమో, వేడుకో జరుగుతుందనుకుంటే పొరపడినట్లే! ఇది సంతనూతలపాడు మండలం మంగమూరులో తాగునీటి సమస్యకు దర్పణం పట్టే దృశ్యం."



పూర్తిగా ఎండిపోయిన కురిచేడులోని అట్లపల్లి రిజర్వాయర్



"ఇది పీసీ పల్లిలోని చెరుకూరువారిపాలెంలో ఓ బోరు వద్ద పరిస్థితి. గ్రామంలో 300 మంది జనాభా ఉండగా వారందరికీ ఒక రక్షిత నీటి పథకం, మూడు చేతి పంపులు ఉన్నాయి. ప్రస్తుతం నీటి పథకం పని చేయకపోవడంతో బోర్ల వద్ద ఇలా బారులు తీరుతున్నారు."

జిల్లాలో తాగునీటి సమస్య విశ్వరూపం దాల్చింది. దాహాకారాలు మిన్నంటుతున్నాయి. నిండు వర్షాకాలంలో గుక్కెడు నీరు దొరక్క ఊరూ, వాడా గగ్గోలు పెడుతోంది. రెండేళ్లుగా సరైన వర్షాలు లేకపోవడం, జిల్లాలో మూడొంతుల ప్రాంతానికి తాగునీటి వనరు అయిన సాగర్ డ్యాంలో నిల్వలు నిండుకోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రస్తుతం ఐదు రోజులకు ఒకసారి అరకొరగా నీరు ఇస్తుండగా, డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో నీరులేక తాగునీటి కొళాయిలు బంద్ చేసి ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. గిద్దలూరులో సగం కుటుంబాలకు ట్యాంకర్ల నీరే దిక్కు కాగా, కనిగిరిలోనూ ప్రజలు కటకటలాడుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో అంతకంటే దారుణమైన పరిస్థితి కన్పిస్తోంది. 386 ఆవాసాలకు నిత్యం ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాల్సిన దుస్థితి ఏర్పడటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

- జిల్లాలో తాగునీటి ఎమర్జెన్సీ
- వానా కాలంలో దాహం కేకలు
- ఒంగోలులో ఐదు రోజులకోసారి సరఫరా
- అది కూడా మూడుసార్లకే చాన్స్
- మార్కాపురంలో కొళాయిల ద్వారా సరఫరా బంద్
- గిద్దలూరు, కనిగిరిలలో దారుణం
- చుక్కనీరు లేని 136 చెరువులు..
- అడుగంటినవి మరో 100
- 386 గ్రామాలకు ట్యాంకర్లతో సరఫరా
- పది రోజులు దాటితే మరింత జటిలం
- సాగర్ నీరు వస్తేనే దిక్కు

15లో

రేషన్ బియ్యం.. మాకేం భయం!



- అద్దంకి ప్రాంతంలో యథేచ్ఛగా కొనుగోళ్లు, విక్రయాలు
- చిల్లర దుకాణాల్లో వస్తు మార్పిడి విధానం
- మారిన రవాణా రూటు.. చెక్క రిక్షాలపై తరలింపు
- కొన్ని చోట్ల పిండి చేసి విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

15లో

రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం రూటు మారింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ దందాలో డీలర్ల పాత్ర కొంత మేర తగ్గగా చిల్లర దుకాణాల నిర్వాహకుల జోరు పెరిగింది. రేషన్ బియ్యం.. మాకేం భయం అన్నట్లు వారు కార్డుదారుల నుంచి దర్జాగా బియ్యాన్ని సేకరిస్తున్నారు. కొందరు వస్తు మార్పిడి విధానాన్ని అమలు చేస్తున్నారు. డీలర్ కంటే కిలోకు రూ. 2 అదనంగా చెల్లిస్తుండటంతో కార్డుదారులు వీరికే విక్రయిస్తున్నారు. ఇలా బియ్యాన్ని సేకరిస్తున్న దుకాణదారులు ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిస్తున్నారు. అందులోనూ కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా చెక్క రిక్షాలపై చేరవేస్తున్నారు. అక్కడ మిల్లర్లు ఈ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారు. అద్దంకి ప్రాంతంలో జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం దందాపై ప్రత్యేక కథనం...



చెక్క రిక్షాపై తరలి వెళ్తున్న రేషన్ బియ్యం



శ్రావణ పూజలు

జిల్లావ్యాప్తంగా శ్రావణ శోభ వెల్లివిరిసింది. పవిత్ర మాసంలోని ఆఖరి శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని దైవ సేవలో తరించారు. : 2లో

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులకు జడ్పీ చైర్మన్ హరిబాబు ఆదేశం



7లో

వెల్లివిరిసిన శ్రావణశోభ



ఒంగోలు కొండమీద శివాలయం ఆవరణలో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

-జిల్లాలో పలు దేవాలయాల్లో వ్రతాలు

-పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళలు

ఒంగోలు కల్చరల్ : శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా జిల్లాలోని అనేక దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు దేవాలయాల్లో వరలక్ష్మి వ్రతాలు, ప్రత్యేక పూజలు చేశారు. కామేపల్లిలోని పోలేరమ్మ, కందుకూరులోని అంకమ్మతల్లి, సింగరాయకొండ లక్ష్మీనృసింహస్వామి, టంగుటూరు శ్రీ అనంతకోదండరామాలయం తదితర దేవస్థానాలలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఒంగోలులోని శ్రీలక్ష్మీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో అమ్మవారికి శ్రీసూక్త సహిత అభిషేకం, మహిళలచే వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రామనాధాచార్యులు యాజ్ఞీకంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు అధ్యక్షుడు కొల్లిపర సురేష్‌బాబు, కార్యనిర్వహణాధికారి కట్టా శివప్రసాదు పాల్గొన్నారు. సంతపేట సాయి బాబా మందిరంలో నాగలక్ష్మీ అమ్మవారికి అనేక రకాల పుష్పాలతో పూలంగి సేవ నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వరలక్ష్మీ వ్రతాలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఆలూరి రమణారావు, రామ కృష్ణారావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అటు రామ్‌నగర్ 8వ లైనులోని శ్రీ అనంతకోదండ రామాలయంలో వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. అనంతరం ప్రధాన అర్చకులు రత్నాకరం రఘునాధస్వామి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ హోమం నిర్వహించారు.

నగరంలోని అచలానంద ఆశ్రమం, లాయర్‌పేట సాయిబాబా మందిరం శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ భువనేశ్వరి సమేత పశుపతీ శ్వర స్వామి, శ్రీకంచి కామాక్షి తదితర దేవస్థానాలలో ప్రత్యేక కుంకుమార్చనలు, అభిషేకాలు జరిగాయి.



ఒంగోలు కోదండ రామస్వామి ఆలయంలో వ్రతాలు



కన్నులపండువగా అమ్మవారి అలంకారం



ఒంగోలు శివాలయంలో అభిషేకం



భక్తుల పూజలు

రైతు నేస్తాలు

మిత్ర కీటకాలతో పంటకు ఎంతో మేలు

విచ్చలవిడిగా మందుల వాడకంతో నశిస్తున్న మిత్ర పురుగులు

పంటలకు ఉపయోగపడే కీటకాలపై రైతులకు అవగాహన అవసరం

అద్దంకి టౌన్ : వానకాలం ప్రారంభమైంది. ఇప్పుడిప్పుడే వర్షాలు జోరందుకుంటున్నాయి. రైతులు పలు రకాల పంటలు సాగు చేశారు. చేస్తున్నారు. మరికొందరు సిద్ధమవుతున్నారు. పంట చేలో పురుగులు కనిపిస్తే రైతులు హడలిపోతారు. వాటి నివారణకు విచ్చలవిడిగా మందులు పిచికారీ చేస్తారు. కానీ ఆ పురుగుల విషయంలో సరైన అవగాహన లేక వారు ఏవంటే అవి పురుగుమందులు ఉపయోగిస్తున్నారు. అన్ని పురుగులూ పైరుకు శత్రువులు కాదు. వాటిల్లో పంటకు మేలు చేసేవీ ఉంటాయి. రైతులు పంటల సాగు విషయంలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడం వలన అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది.

శత్రు, మిత్ర పురుగులపై అవగాహన అవసరం

రైతులందరూ పంటలో ఉన్న పురుగుల గురించి ఖచ్చితంగా తెలుసుకోవాలి. అవి నష్టపరుస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించుకోవాలి. పంటలను ఆశించిన తెగుళ్ళు, చీడల గురించి అవగాహన పెంచు కోవాలి. ఇష్టారాజ్యంగా క్రిమిసంహారక మం దులను పిచికారీ చేస్తే పంటను కాపాడే మిత్రపురుగులూ చనిపోయి ఇబ్బందులు ప డాల్సి వస్తుంది. వాటిని కాపాడుకుంటే శత్రు పురుగుల నుంచి తమ పంటను కాపాడుకున్నట్లే.

ఆరుద్ర(అక్షింతల) పురుగులు (లేడీ బర్డ్ బీటిల్స్)

ఈ పురుగులు చిన్నగా, కుంభాకారంగా లేత రంగులో ఉంటాయి. వీటిపై నల్ల మచ్చలు తాబేలు చిప్పలా ఉంటుంది. ఇవి పంటలోని పేనుబంక, తెల్లబంక పురుగులను, పురుగు గుడ్లు, లార్వాలను తింటాయి. అలాగే చిన్న, చిన్న పురుగులు, దోమలు, తామర పురుగులను తిని పంటను కాపాడతాయి.



ఆరుద్ర పురుగులు



కందిరీగ

కందిరీగలు...

ఇవి మొక్కల్లో పర పరాగ సంపర్గానికి ఉపయోగపడి ఫలదీకరణం జరిగేలా సహాయపడతాయి. హానికరమైన చిన్న పురుగులు పంటపై పెట్టే గుడ్లను తినివేసి వాటి ఉధృతి తగ్గించడంతో పాటు పంటను రక్షిస్తాయి. లద్దె పురుగులను ఇష్టంగా తింటాయి.



డ్రాగన్‌ఫ్లై



ప్రేయింగ్ మాన్‌టిడ్



తుమ్మెదలు



గ్రౌండ్ బీటల్స్

గ్రౌండ్ బీటల్స్...

ఈ పురుగు గోధుమ లేదా నలుపు రంగు కలిగి మెరుస్తూ ఉంటాయి. ఇవి రాళ్ల కింద, దుంగలు, బెరడు, శిథిలాల కింద ఉంటూ రాత్రి పూట చీడ పురుగులు లద్దె పురుగులు, నల్లిగుడ్లు, స్లగ్స్, నత్తలను తింటాయి.

ప్రేయింగ్ మాన్‌టిడ్ (వనదేవత, గొల్లభామలు)

ఈ పురుగు ఆకుపచ్చగా ఉంటుంది. ఇది ముందు కాళ్లతో చిన్ని పురుగులపై దాడి చేసి అకస్మాత్తుగా తినేస్తుంది. శనగపచ్చ, లద్దె పురుగులను తిని పంటలకు మేలు చేస్తుంది.

డ్రాగన్ ఫ్లై(తూనీగ)...

తూనీగలు తనకంటే వేగంగా ఎగిరే కీటకాలను వేటాడతాయి. నీరు ఉన్న చోట సర్వ సాధారణంగా కనిపిస్తాయి. ఇవి ఎగురుతూ వాటి పెద్ద కళ్లను ఉపయోగించి ఆహారం కోసం వేటాడి ఎగురుతూనే తమ పదునైన కాళ్లతోనే పురుగులను చంపుతాయి. ముఖ్యంగా పంటలపై వాలినఈగలు, దోమలు తింటాయి.

సిల్ ఫీడ్ ఫెలస్(ఫ్లవర్ ఫైస్)....

ఇవి ముదురు రంగులో ఉంటాయి. ఆఫిడ్స్‌ను, చెద పురుగులను, చీమలను, తినే టీగలను తింటాయి.

తుమ్మెదలు(లైటింగ్ బగ్స్)...

ఇవి ఎక్కువగా వేసవి ప్రారంభంలో కనిపిస్తాయి. పంటను నష్టపరిచే చిన్న, చిన్న కీటకాలను, నత్తలను తింటాయి.



క్రైసోపా

క్రైసోపా(గ్రిన్‌లెస్ వింగ్)...

ఆకుపచ్చ లేద గోధుమ రంగులో ఉంటాయి. శరీరం కంటే రెక్కలు మూడు రెట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆఫిడ్స్, మిలీబగ్స్, త్రిప్స్‌నం తింటాయి. పూర్తిగా ఎదిగిన లార్వాలైతే రోజుకు వంద కంటే ఎక్కువ కీటకాలను నాశనం చేస్తాయి.

చీమలు...

ఇవి పొలాల్లో తిరుగుతున్న పురుగులను పేనుబంక, పచ్చదోమ గుడ్లను తిని రైతుకు మేలు చేస్తాయి.



చీమలు

సాలెపురుగు(స్పైడర్)..

ఈ పురుగులు పంట మొక్కల్లో గూళ్లు అల్లుతూ వీటి కంటే చిన్న పురుగులను దోమలను, నల్లులను, లార్వాలను, రెక్కల పురుగులను తిని పంటను రక్షిస్తాయి.



సాలెపురుగు

వానపాములు...

ఇవి మట్టిని తింటూ విసర్జించడం వల్ల భూమిలోని వ్యర్థ పదార్థాలను, పంట అవశేషాలను తింటూ భూమికి బలాన్ని, సత్తువ ఇస్తాయి. అందువలనే వీటిని రైతు నేస్తాలుగా పిలుస్తారు. వీటిని తోటల మొదళ్లల్లో వేస్తారు. పాదులలో వానపాములు తిరుగుతుండడంతో పాదులు గట్టి పడకుండా ఉండి నీటిని భూమిలోకి త్వరగా ఇంకిపోయేలా చేస్తాయి.

ఇలాంటి మిత్ర పురుగులే కాకుండా ఇంక ఎన్నో రకాల పురుగుల వలన పంటలకు హాని కలిగించే కీటకాలు నశించి రైతులకు సాయం చేస్తాయి. రైతులు వీటిని గుర్తించలేకపోతున్నారు. పురుగు మందులు విరివిగా పంటలపై పిచికారీ చేయడం వలన మిత్ర కీటకాలను చంపివేస్తున్నారు. ఈ విధానాన్ని పూర్తిగా మానుకోవాలి. పంటల్లో కనిపించే పురుగులు, కీటకాలు పంటను నష్టపర్చేవా, లాభం చేకూర్చేవా అని రైతులు గమనించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


విరిగిపడిన అడ్డదూలం


మృతి చెందిన వెంకటేశ్వర్లు

అడ్డదూలం విరిగిపడి వ్యక్తి మృతి

తర్లుపాడు: పొట్టకూటికోసం పోయి ఇంటి అడ్డదూలం విరిగి పడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి పంచాయతీలోని రోలుగుంపాడు ఎస్టీ కాలనీ శుక్రవారం జరిగింది. ఈ ఘటనలో కొండబోయిన చిన్న వెంకటేశ్వర్లు(50) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం రోలుగుంపాడు ఎస్టీ కాలనీలో ఫాస్టర్ ఇంటికి కొండబోయిన వెంకటేశ్వర్లు రేకులు వేస్తుండగా ఇంటి అడ్డదూళం విరిగిపడటంతో అడ్డదూళం కింద పడ్డ వెంకటేశ్వర్లు అక్కడి కక్కడే మృతి చెందాడు. పొట్టకూటి కోసం పోయి మృతి చెందటంతో కన్నబిడ్డలు,బంధువులు భోరున విలపిస్తున్నారు. మృతుడికి ఇద్దరు అ మ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. తర్లుపాడు యస్ఐ లక్ష్మారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలిం చి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

చోళ్ళవీడులో ఘర్షణ - ఒకరు మృతి

రాచర్ల : మండలంలోని చోళ్ళవీడు గ్రామంలో ఈనెల 16వ తేదిన రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో చిన్నబాలయ్య (70) తీవ్రంగా గాయపడి శుక్రవారం ఉదయం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే చిన్నబాలయ్య ఇంటి వద్ద గత కొన్ని నెలలుగా స్థలం వివాదంగా ఉన్నది. అయితే 16వ తేదిన ఈ స్థలవివాదంపై చిన్నబాలయ్య, సమీప బంధువుల మధ్య వివాదం నెలకొని ఉంది. దీనితో ఈ వివాదం చినికి చినికి పెద్దదైంది. ఈక్రమంలో ఆదిలక్ష్మి అనే మహిళ కర్రతో చిన్నబాలయ్యపై దాడి చేసింది. దీనితో చిన్నబాలయ్యకు తల, కడుపై తీవ్రగాయాలు కాగా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే శుక్రవారం ఉదయం చిన్నబాలయ్య మృతిచెందాడు. ఈసంఘటనపై బాలయ్య కుమారుడు ఏడుకొండలు తన తండ్రి మృతికి ఆదిలక్ష్మి, మరో ఆరుమంది కారణమంటూ ఫిర్యాదు చేశాడు. స్థానిక ఎస్ఐ యు.నాగశ్రీను 7 మందిపై మర్డర్ కేసు నమోదు చేసి గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

సింగరాయకొండ రూరల్: రైలు ఢీకొని గుర్తు తెలి యని మహిళ మృతి చెందిన మహిళ స్థానిక రైల్వేస్టేషన్లో రెండో ప్లాట్‌ఫారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఒంగోలు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ గుర్తు తెలియని యాచకురాలు తరచూ స్టేషన్లో ఉండేదని ఉదయం 11 గంటల మధ్య సమయంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఉండవచ్చునని హెడ్‌కానిస్టేబుల్ ఎంజె కిషోర్‌బాబు తెలిపారు. పంచనామా నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి ఆమెను తరలించినట్లు కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఇరువురికి గాయాలు

కలవకూరు(అద్దంకి రూరల్): ద్విచక్రవాహనం పైనుంచి పడి ఇరువురు వ్యక్తులు గాయాలపాలైన సంఘటన మండలంలోని కలవకూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. ధర్మవరం గ్రామానికి చెందిన గుంజి వీరనారాయణ, తవ్వా సురేష్‌లు ఇరువురు శుక్రవారం ఉదయం అద్దంకి పట్టణానికి వచ్చి తమ ద్విచక్ర వాహనంపై డీజిల్ క్యాన్ తీసుకు వెళుతూ కలవకూరు గ్రామం సమీపంలో ముందు వెళుతున్న లారీని దాటుకుంటూ వెళ్ళే సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇరువురు రోడ్డుపై పడి తీవ్ర గాయాలపాలయ్యారు. 108లో క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

24 టన్నుల ఎరువులు స్వాధీనం


దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

కొమరోలు : అనుమతి పత్రాలులేని 24.775 టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు మార్కాపురం డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎ.సుదర్శన్‌రావు తెలిపారు. మండలంలోని కొమరోలు, దద్దవాడ, తాటిచెర్ల మోటులో ఉన్న ఎరువుల దుకాణాలను మార్కాపురం డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎ.సుదర్శన్‌రావు, మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా మూడు గ్రామాల్లోని 10 ఎరువుల దుకాణాల్లో ఎరువుల అమ్మకానికి అనుమతి పత్రాలు లేని 24.775 టన్నుల ఎరువులను నిలుపుదల చేసి స్వాధీన పరచుకున్నారు. సంబంధిత ఎరువుల షాపు యజమానులు ఆన్‌లైన్ ద్వారా అనుమతి పత్రాలను పొంది స్వాధీనం చేసుకున్న స్టాక్‌ను విడుదల చేసుకోవాలని సుదర్శన్‌రావు తెలిపారు. నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే ఎరువుల దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కన్నకొడుకులు తరిమేశారు!

● పోలీసులకు ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు



వృద్ధ దంపతులు తాళ్లూరి యలమంద, పేరమ్మ

అద్దంకి: ఒంట్లో ఓపికున్నంత కాలం కష్టపడి పనిచేసి కన్న బిడ్డలకు సంపాదించి పెట్టారు. వృద్ధాప్యం రావడంతో ఓపిక నశించిన సమయంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నా నిరాదరణకు గురయ్యారు. అద్దంకి మండలం వెంపరాల ఎస్సి కాలనీకి చెందిన తాళ్లూరి యలమంద, పేరమ్మలకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వి వాహాలు చేసిన తరువాత కుమారులకు అద్దంకి పట్టణంలో ఉన్న రెండు ఇళ్లను పంచి ఇచ్చారు. చక్రాయపాలెం రెవిన్యూ పరిధిలో ఉన్న ఎకరా పొలాన్ని కూడా కుమారులకు ఇచ్చి తమ బాగోగులు చూడాలని కోరారు. దీంతో కొంతకాలం పాటు తండ్రి యలమంద అద్దంకిలో ఉన్న పెద్ద కుమారుడు వద్ద, తల్లి పేరమ్మ వెంపరాలలో ఉంటున్న చిన్న కుమారుడు నందయ్య వద్ద ఉంటూ వచ్చారు. పేరమ్మ గత మూడు సంవత్సరాల వరకు వెంపరాలలో పొగాకు గ్రేడింగ్ పనులకు వెళ్తూ జీవనం సాగించేది. మూడు సంవత్సరాల క్రితం పడి దెబ్బలు తగిలినప్పటి నుండి పనులకు వెళ్లలేక ఇంటి వద్దనే ఉంటుంది. దీంతో చిన్న కుమారుడు, కోడలు వారం క్రితం ఇంటినుండి గెంటివేశారు. దీంతో 5 రోజులు పాటు గ్రామంలోని తిండి తిప్పలు లేకుండా ఉన్న పేరమ్మ గురువారం బలరామకృష్ణాపురం పునరావాస కాలనీలో ఉంటున్న కుమార్తె వద్దకు చేరింది. యలమంద కూడా కొంత కాలంగా పెద్ద కుమారుడు వద్ద నుండి బలరామకృష్ణాపురంలోని కుమార్తె వద్దకు చేరాడు. పెద్ద కుమారుడు అప్పడప్పుడు కొద్దిపాటి నగదును ఇచ్చేవాడని ప్రస్తుతం అవి కూడా అందటం లేదని వాపోతున్నారు. అనారోగ్యంగా ఉన్న యలమంద అద్దంకిలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో తమ తిండితిప్పల పరిస్థితి ఏమిటని దుఃఖిస్తూ అద్దంకి పోలీసులను ఆశ్రయించారు. అద్దంకి పోలీసు స్టేషన్‌లో వృద్ధ దంపతులు ఇద్దరిని చూసిన ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటున్నారు.

అక్రమంగా తరలించిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ సిమెంట్ బస్తాల స్వాధీనం


అధికారులు స్వాధీనం చేసుకున్న సిమెంట్ బస్తాలు

కంభం: పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన కాకర్ల డ్యామ్, కాల్వల నిర్మాణానికి ఉపయోగించాల్సిన సిమెంట్‌ను అక్రమంగా తరలించిన ఓ వ్యక్తి వద్ద నుంచి రెవెన్యూ అధికారులు 50 బస్తాల సిమెంట్‌ను స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం తురిమెళ్ళలో జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ జితేంద్ర కథనం ప్రకారం తురిమెళ్ళ గ్రామానికి చెందిన గంగిపోగు సుగుణమ్మ స్థలాన్ని కొనుగోలు చేసిన యక్కలూరి వెంకటరమణ గృహనిర్మాణం చేపట్టాడు. అయితే శుక్రవారం ఈ గృహనిర్మానానికివాడుతున్న సిమెంట్ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం మంజూరు చేసిన సిమెంట్ బస్తాలు కావడంతో వాటిని గుర్తించిన స్థానిక యస్సీ నాయకులు ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరైన సిమెట్ నీవద్దకు ఎలా వచ్చిందని నిలదీయడంతో వెంకటరమణ సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానించిన యస్సీ నాయకులు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించడంతో యస్.ఐ రామానాయక్, డిప్యూటీ తహశీల్దార్ జితేంద్ర, ఆర్.ఐ ప్రసాద్, విఆర్‌ఓలు సంఘటనా స్థలానికి వెళ్ళి విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ సంఘటనా స్థలానికి వచ్చి ఆ సిమెంట్ బస్తాలు తాను ఇచ్చిందేనని మా ఇంటిలో పనిచేసే వెంకటరమణ ఇంటి నిర్మాణానికి సిమెంట్ కొరకు డబ్బులు ఇవ్వమని అడుగుతే తానే ఆ సిమెంట్ బస్తాలను ఇచ్చానని, ఆ బస్తాలు పంచాయితీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రాజెక్టు అధికారులు ఇచ్చారని తాను ఆ బస్తాలను తనకు ఇచ్చినా నేను ఆ బస్తాలను బయటినుంచి కొనుగోలు చేసి రోడ్డునిర్మిస్తానని ఇందులో అతని తప్పు ఏమీ లేదని చెప్పడంతో సర్పంచ్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి ఆ 50 బస్తాల సిమెంట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కొప్పరంలో జంటచోరీలు

సంతమాగులూరు: మండలంలోని కొప్పరం గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసుల వివరాల ప్రకారం కొప్పరం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున షేక్ మస్తాన్, షేక్ హస్సాన్ కు చేందిన రెండు ఇళ్ళలో దొంగలు విరుచుకుపడ్డారు. ఆ కుటుంబ సభ్యులు గురువారం రాత్రి వారి పంచలలో పడుకొని నిద్రిస్తుండగా దొంగలు వారి ఇళ్ళలో చోరీలకు పాల్పడ్డారు. వారు పడుకొన్న సమయంలో ఇంటికి తాళాలు వేయకపోవటమే కారనమని పోలీసులు భావిస్తున్నారు. ఈ జంట చోరీలలో 3 సవర్ల బంగారం, 20 సవర్ల వెం డి వస్తువులు, 19 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు రైటర్ భుజింగరావు తెలిపారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని ఒంగోలు నుంచి వచ్చిన క్లూస్ టీం పరిశీలించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.


మంచంపై చిందరవందరగా పడేసిన దుస్తులు


పగులగొట్టి ఉన్న బీరువా

బాలుడి మృత దేహానికి రీ పోస్టుమార్టం

అద్దంకి: అద్దంకి పట్టణంలోని గానుగపాలెంకు చెందిన బూదాటి పార్ధసారధి(11)మృతదేహానికి శుక్రవారం నర్రావారిపాలెం స్మశాన స్థలం వద్ద రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఒంగోలులో నివాసముంటున్న బూదాటి హరిబాబు కుమారుడు పార్ధసారధి ఏప్రిల్ 20వ తేదీ ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని అద్దంకి తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. వైద్యశాలలో వినియోగించిన మందుల వలన పార్ధసారధి మృతి చెందాడని తండ్రి హరిబాబు ఒంగోలు 2 టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం బాలుడు మృత దేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించారు. రిమ్స్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్, 2 టౌన్ సీఐ దేవ ప్రభాకర్, అద్దంకి తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడిపందెల స్థావరంపై పోలీసుల దాడి

కెల్లంపల్లి (ముండ్లమూరు) : మం డలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని అడవిలో కోడిపందెలు ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ పి. బాలరంగ య్య, సిబ్బంది వెళ్ళి దాడి చేయగా నలుగురు పందెపు రాయుళ్ళ, 6 ద్విచక్రవాహనాలు, రూ.2100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో ఎఎస్ఐ డి.ఎలీషా, హెడ్‌కానిస్టేబుల్ లంకా రాములు, మోహన్‌రావు, సిబ్బంది సూర్యనారాయణ, అంజిబాబు, అనిల్‌కుమార్, బాలమురళీ, రామమోహన్‌రావు పాల్గొన్నారు.

మంత్రి నారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

కంభం : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘ అధ్యక్షుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి మాటలు చూస్తుంటే దళితులపై ఎంత వివక్షత ఉందో అర్థమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాల్యానికి భరోసా కరువు

- అటకెక్కిన బాల ఆరోగ్య రక్ష పథకం
- వైద్యసేవలకు నోచుకోని విద్యార్థులు

కొమరోలు : బాల్యానికి భరోసా ఇస్తూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జవహర్ బాల ఆరోగ్యరక్ష పథకం ప్రస్తుతం కనుమరుగైంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి శారీరక, మానసిక ఎదుగుదల, ఆరోగ్య సమస్యల వివరాలను నివేదిక రూపంలో పాఠశాలల్లో పొందుపరచేవారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 43, ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 3, ఎయిడెడ్ పాఠశాలలు 14 ఉన్నాయి. వీటిలో వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో బాల ఆరోగ్యరక్ష పథకం కింద కనీస వైద్యసేవలు అందించడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. అయితే ఈ పథకం కింద ప్రతి మూడు నెలలకు ఒకసారి పాఠశాలల్లో వైద్యపరీక్షలు చేయాల్సి సంబంధిత వైద్యాధికారులు ఏడాదికి ఒక్కసారి నామమాత్రపు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

మంజూరు కాని కొత్త కార్డులు

గతంలో ప్రతి విద్యార్థికి జవహర్ బాల ఆరోగ్యరక్ష కింద కార్డులను పంపిణీ చేయగా ప్రస్తుతం కొత్తగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు కొత్త కార్డుల ఊసే లేదు. వైద్యపరీక్షలు నిర్వహించి, ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది కార్డుల్లో నమోదు చేయాల్సి ఉంది. అయితే విద్యాశాఖ కార్డులు అందించకపోవడం వల్ల ఈ పథకాన్ని ఉన్నతాధికారులు అటకెక్కించారు.


నిరుపయోగంగా ఉన్న బాల ఆరోగ్యరక్ష కార్డులు

కన్యకాపరమేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారపేట : బేస్తవారపేటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. శ్రావణ ఆఖరి శుక్రవారం కావడంతో గాజులచే అమ్మవారిని సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్షణ స్వామి గుప్త, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మట్టాశేషు, కమిటీ సభ్యులు బాదం వెంకట సుబ్బారావు, మంచిగంటి సుబ్బారావు, వాగిచెర్ల సుబ్బారావు, బీసు అరుణ్‌కుమార్, యువజన సంఘ అధ్యక్షుడు వాగిచర్ల మారతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


అలంకరణలో అమ్మవారు

టీడీపీ శిక్షణ తరగతులు

గిద్దలూరు : కందుకూరులో జరిగిన టీడీపీ శిక్షణా తరగతులకు గిద్దలూరు మండల టీడీపీ నాయకులు శుక్రవారం హాజరయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు బండి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, నాయకులు నందిరెడ్డి, నాగయ్య, నాగూరు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఖాసీం తదితరులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండి వెంకటస్వామి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి. వారి బాగోగులు చూసుకుంటూ వారి మన్ననలు పొందితే ఆ నాయకులకు, పార్టీకి మంచి భవిషత్తు ఉంటుందన్నారు.

సమయపాలన పాటించాలి

కొమరోలు : ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గిద్దలూరులోని గ్యాస్ ఏజెన్సీలో దరఖాస్తును అందజేసి, ప్రధానోపాధ్యాయుడు ఆధార్‌కార్డు, సబ్సిడీ నగదును చెల్లించి గ్యాస్ స్టౌవ్, సిలిండర్‌ను పొందాలన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు 20న సన్మానం

బేస్తవారపేట : మండలంంలోని మోక్షగుండం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, సైయింట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ బోధనపు వెంకట మోహన్‌రెడ్డికి స్వగ్రామంలో గ్రామ పెద్దలు ఈ నెల 20న సన్మానించనున్నారు. మోహన్‌రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధికి రూ.25 లక్షలు, ఆర్‌వో ప్లాంట్లు, బోరు పైప్‌లైన్‌కు రూ. 13 లక్షలు అందజేశారు. ప్రభుత్వం నుంచి కూడా నిధులు మంజూరు చేయించి, గ్రామంలో రోడ్లు, ట్యాంక్‌లు నిర్మించారు. ఈ సేవలకు కృతజ్ఞతగా ఆయనను ఘనంగా సత్కరించనున్నట్లు గ్రామస్థుడు తిరుపతిరెడ్డి తెలిపారు.

ఆర్టీసీ బస్సులను సక్రమంగా నడపాలి

కంభం : కంభం నుంచి బేస్తవారిపేట మండలం, అర్ధవీడు మండల లోయలకు ఆర్టీసీ బస్సులను సకాలంలో నడపాలని కోరుతూ ఎఫ్‌ఎఫ్ నాయకుడు వెంకట్ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేశారు. బేస్తవారిపేట మండలం, జెన్నివారిపల్లి గ్రామానికి ప్రతి రోజు నాలుగు గంటలకు బస్సు వెళుతుంది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఆ బస్సులో జెన్నివారిపల్లికి వెళుతుంటారు. అయితే శుక్రవారం 4 గంటలకు బస్సు ఎక్కినా కదలకపోవడంతో ఆర్‌టీసీ కంట్రోలర్‌ను ప్రశ్నించగా ప్యాసింజర్‌లు ఎక్కువమంది లేరని సాయంత్రం 6గంటలకు పంపిస్తామని అప్పటి వరకు బస్సులో కూర్చోమని చెప్పడంతో విద్యార్థులు ఆందోళన చెందారు. సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 7గంటలకు ఇంటికి చేరితే తాము ఎప్పుడు హోం వర్క్ చేసుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బేస్తవారిపేట, కంభం వచ్చిన కలెక్టర్‌కు బస్సుల సక్రమంగా తిరగడంలేదని చెప్పగా స్పందించిన ఆయన ఆర్‌ఎం, డీఎంలతో స్వయంగా మాట్లాడి బస్సులను సక్రమంగా నడసాలపి చెప్పినా పట్టించుకోకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తదితరులు

గిద్దలూరు : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని 21వ వార్డులో శుక్రవారం వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిందని, కనీసం రాజధాని కూడా ఏర్పాటు చేయలేదని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దుయ్యబట్టారు. ప్రస్తుతం లోటు బడ్జెట్‌లో ఉన్నా సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. టీడీపీతోనే నంద్యాల అభివృద్ధి సాధ్యమని, బ్రహ్మనందరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారానికి ముందు మంత్రులు భూమా అఖిల ప్రియ, పరిటాల సునీత, చంద్రమోహన్‌రెడ్డి పలువురు టీడీపీ ఎమ్మెల్యేలను కలిశారు అశోక్‌రెడ్డి వెంట గిద్దలూరు, అర్ధవీడు ఎంపీపీలు, కడప వంశీధర్‌రెడ్డి, నన్నెబోయిన రవికుమార్, కంభం, అర్ధవీడు, కొమరోలు మండలాల టీడీపీ అధ్యక్షులు కేతం శ్రీను, వెంకటేశ్వర్లు, ఎదురు శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, నారు అశోక్‌రెడ్డి, రెడ్డి కాశిరెడ్డి, సర్పంచ్ కోటయ్య, మాజీ సర్పంచ్ కాశయ్య, నాయకులు సూరా స్వామిరంగారెడ్డి, గోన చెన్న కృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే ధర్నా

- ఎంపీపీ ఓసూరారెడ్డి

కంభం : బేస్తవారిపేట మండలంలో ఆదివారంలోగా విద్యుత్ సిబ్బందిని నియమించడంతోపాటు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ సరఫరాను చక్కదిద్దకపోతే సోమవారం ఏడీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని బేస్తవారిపేట ఎంపీపీ ఓసూరారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక ఏడీఈ కార్యాలయంలో ఏడీఈ శ్రీనివాసరెడ్డిని కలిసి, సమస్యలను వివరించారు. బేస్తవారిపేట మండలంలోని 19 పంచాయతీలకు కేవలం నలుగురు లైన్‌మెన్లే ఉన్నారని, వీరు పంచాయతీల్లో ఏ సమస్య వచ్చినా సకాలంలో వెళ్లి పరిష్కరించలేకపోతున్నారన్నారు. 6 పంచాయతీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున డైరెక్ట్ పంపింగ్, ట్యాంకర్ల ద్వారా బోర్ల నుంచి నీటిని సరఫరా చేయాల్సి వస్తుందన్నారు. ఆయా లైన్లు ట్రిప్ అయితే మరమ్మతులు చేసేవారు లేక రోజుల తరబడి అలాగే ఉండిపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. బేస్తవారిపేట పట్టణంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందన్నారు. అడిగేవారు లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యాంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పలు గ్రామాల్లో స్తంభాలు బిగించి లైన్లు వేయకపోవడంతో అలంకార ప్రాయంగా మారాయని వివరించారు. ఖాజీపురం ఎస్సీపాలెంలో సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 6 నెలలైనా పట్టించుకోలేదన్నారు. స్పందించిన ఏడీఈ శ్రీనివాసరెడ్డి రెండు రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


ఏడీఈతో మాట్లాడుతున్న ఎంపీపీ ఓసూరారెడ్డి

అమిత్‌షా సమావేశానికి హాజరుకావాలి

కంభం : విజయవాడలో ఈ నెల 28న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ప్రత్యేక సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల బీసీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కంభంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జగ్గారపు రామ్మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబులు గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లం పార్థసారధి, కరుణాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశమైన బీజేపీ నాయకులు


ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులు

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపడుతున్న సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. హెడ్ పోస్టాఫీస్ వద్ద ధర్నా చేశారు. అనంతరం అక్కడ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తపాలా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఫఠాన్ అబ్దుల్ ఆజాద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ , సీపీఎం నా యకులు ఎండీ ఇబ్రహీం, సూరా అంకిరెడ్డి తదితరులు పాల్గొని ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

ఎస్సైకు సన్మానం

కంభం : స్నేహం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు టి.సుబ్బారావు ఆధ్వర్యంలో కంభం ఎస్సై రామానాయక్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆగస్టు 15న ఉత్తమ ఎస్సైగా అవార్డు అందుకున్నందుకు అభినందిస్తూ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల చేయాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్



ధర్నాలో మాట్లాడుతున్న కేవీవీ ప్రసాద్

ఒంగోలు కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన మూడవ విడత రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడవ విడత రుణమాఫీని చేసేందుకు ప్రభుత్వం రూ.3600 కోట్లు కేటాయించిందని, వాటిని వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదిన పూర్తి చేసేందుకు రూ.2వేల కోట్ల నిధులు కేటాయించి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాభావంతో ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. రాళ్ళపాడు ప్రాజెక్టుకు సంబంధించి జీవో నెంబరు 40 ద్వారా నీటిని నెల్లూరు జిల్లా చింతల దివికి తరలించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవండ్ల శ్రీనివాస్, యడ్లపల్లి సింగయ్య, గొల్లపూడి వెంకటేశ్వర్లు, తన్నీరు శింగరకొండ, ఎన్.వెంకట నారాయణ, టి. శేషు, పీవీర్ చౌదరి, కరువది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్: భూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోని అర్హులైన పేదలకు వ్యవసాయ భూములు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామ పేదలకు వ్యవసాయ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు మాట్లాడుతూ భూ అక్రమణ దారులకు సహకారం అందిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ నాయకులు తిరుమలయ్య మాట్లాడుతూ భూ అక్రమణలపై అనేక పర్యాయాలు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తిమ్మాపురం గ్రామం నుంచి వచ్చిన ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధర్నాలో సీపీఐ నాయకులు వి. హనుమారెడ్డి, పీవీఆర్ చౌదరి, శ్రీనివాస్, ఎం. బాలకాశయ్య,తదితరులు పాల్గొన్నారు.

దోమల ఉత్పత్తి కేంద్రాలుగా

క్వారీ గుంతలు

విషజ్వరాల గుప్పిట్లో చీమకుర్తి


రామతీర్థం వద్ద ఉన్న క్వారీగుంతలు

చీమకుర్తి: మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి విషజ్వరాలు మండల ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. రోగులతో ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు క్వారీయింగ్ చేయకుండా తవ్వేసి వదిలివేసిన క్వారీ గుంతలు విషజ్వరాలవ్యాప్తికి దోహదపడుతున్నాయి. క్వారీయింగ్ నిమిత్తం కొంతమేరకు తవ్వి నాణ్యమైన రాయి లేనట్లయితే వాటిని అలాగే వదిలివేసిన గుంతల్లో వర్షపునీరు చేరుతుంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో దోమల వ్యాప్తి కేంద్రాలుగా మారాయి. నిత్యం వేలాది మంది కార్మికులు, ప్రజలు ఈ పరిసరప్రాంతాల్లో తిరుగుతున్నారు. దోమలు కాటుకు ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం తర్వాత రాష్ట్రంలోనే అత్యధికంగా మాలేరియా కేసులు నమోదు అవుతున్న ప్రాంతంగా చీమకుర్తి పేరొందుతుంది. ఆగస్టు నెలలో వందకుపైగా మలేరియా కేసులు నమోదు ఆయ్యాయంటే పరిస్థితి తీవ్రత తెలుపుతుంది. ఇందులో దాదాపు పది కేసులు వరకు డెంగ్యూ లక్షణాలు ఉండడం ప్రజల భయభ్రాంతులకు గురిచేస్తుంది. గత ఏడాది వార్షకాలంలో చీమకుర్తిలో పెద్ద సంఖ్యలో మలేరియా జ్వరాలను హెచ్చుకావడంతో అప్పటి జిల్లా కలెక్టర్ సుజాత శర్మ చీమకుర్తిపై ప్రత్యేక దృష్టి సారించారు. నిల్వ నీరు తోడించే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మళ్ళీ పాత కదే పునరావృతం అయింది. ఈ సీజన్‌లో గత సీజన్‌కు తదన్నేలా విషజ్వరాలు చుట్టుముట్టాయి.

తూతూ మంత్రంగా వారోత్సవాలు

గనుల్లో ఈనెల 7నుంచి భద్రతవారోత్సవాలు నిర్వహించారు. కార్మికుల భద్రత పెద్దపీట వేస్తామంటూ అటు యజమానులు, ఇటు మైన్స్ సేఫ్టీ అధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పారు. ఆచరణలో మాత్రం నోచుకోలేదు. వారి కల్లముందే క్వారీయింగ్ నిర్వహించని నిటితో నిండిన గుంతలు ప్రమాదకరంగా కనపడుతున్నా వాటి జోలికి పోలేదు. నింబంధనల మేరకు తవ్వి వదిలివేసిన క్వారీ గుంతలను సంబంధిత యజమానులు తిరిగి పూడ్చివేయాల్సి ఉంటుంది. అందుకు మైన్స్‌సేఫ్టీ అధికారులు బాధ్యత వహిచాల్సి ఉంటుంది. భారీస్థాయిలో భద్రతా వారోత్సవాలు నిర్వహించినా కార్మికుల ప్రాణ ప్రమాదంగా మారిన గుంతలు పూడ్చివేసే దిశగా చర్యలు నిర్వహించలేదు. దాదాపు ఈ పరిసర ప్రాంతాల్లో 15కుపైగా నిల్వ నీటితో నిండి ఉన్న క్వారీలు ఉన్నాయి.

ఇదిలా ఉండగా వైద్యశాఖకు చెందిన సిబ్బంది వర్షాల సీజన్‌లో నీటితో నిండిన క్వారీ గుంతలలో దోమలు ఉత్పత్తిని నివారించడానికి చర్యలు తీసుకోవల్సి ఉన్నా, ఆ దాఖలాలు కనబడంలేదు. దీంతో క్వారీల్లో పనిచేసే కార్మికులతోపాటు పరిసరగ్రామాల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. పది రోజులు క్రితం పాటిమీదపాలెం, దేవరపాలెం గ్రామ ప్రజలు మంచంపట్టారు. ఉన్నతాధికారులు స్పందించి చీమకుర్తిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దసరా నాటికి పదోన్నతులు

గిద్దలూరు టౌన్: సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం కమిటీని నియమించినందున త్వరలో విధి విధానాలు రూపొందించి దసరా నాటికి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. నంద్యాల నుంచి గుంటూరు వెళుతూ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయ సంఘ భవనంలో విలేఖరులతో మట్లాడారు. హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుప త్రులలో ఉన్నత వైద్యం అందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖామం త్రితో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన వెంట పీఆర్‌టీయూ రా ష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షుడు ఎం.రాంభూపాల్‌రెడ్డి, పెన్షనర్ల అ సోసియేషన్ అధ్యక్షుడు జి.రవీం ద్రనాధరెడ్డి, ప్రదాన కార్యదర్శి ఎన్.సుబ్రమణ్యం, కోశాధికారి ఎస్.కొండయ్య, రిటైర్డ్ ఎంఈవో బి. క్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఈఎస్‌ఐ ఆస్పత్రి ఏర్పాటుచేయాలి

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలులో ఈఎస్ ఐ హాస్పటల్‌ను ఏర్పాటుచేయాలని ఈఎస్‌ఐ సబ్ స్క్రైబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.నాగరాజు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థాని క కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఒంగోలు నగరంలో ఉన్న ఈఎస్‌ఐ హాస్పటల్ అనుమతిని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా ఉద్యోగంలో వారికి రెం డేళ్ళ వరకు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయం లేదని, ప్రభుత్వం జారీ చేసిన జీవో ను రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభు త్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అం దుకోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఈఎస్‌ఐ అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ఉమ్మడి సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించే విధంగా చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా లో ఉపాధ్యక్షుడు దూళ్ళ నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి కట్టా రాఘవేంద్రరావు, కోశాధికారి టి.రమేష్, బొమ్మల శ్రీనివాసరావు, సయ్యద్, కిరణ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మొదటి స్థానం పొందిన చిత్రం (ఇన్‌సెట్‌లో) యుగంధర్

ఫొటోగ్రఫీ పోటీల్లో యుగంధర్‌కు ప్రథమ స్థానం

నాగులుప్పలపాడు : తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్‌లో జి.ఆర్. మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఈనెల 10 నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఫొటో గ్రఫీ పోటీల్లో ఉప్పుగుండూరుకు చెందిన కె. యుగంధర్‌కు ప్రథమస్థానం దక్కింది. కేరళలోని మున్నార్ తేయాకు తోటల్లో ప్రకృతి సౌందర్యాన్ని మిళితం చేస్తూ ఆయన తీసిన చిత్రం ప్రశంసలు అందుకుంది.

ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

మద్దిపాడు : ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని వ్యవసాయాధికారి జి. స్వర్ణలత సూచించారు. శుక్రవారం ఆమె ఏఈవోలు, ఎంపీఈవోలతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అనేక రాయితీ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. వీటిపై అవగాహన లేకపోవడంతో అనేక మంది లబ్ధి పొందలేకపోతున్నారన్నారు. భూసార పరీక్షల వలన ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి శేషు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

‘ఇంటింటికీ టీడీపీ’ని విజయవంతం చేయాలి

- ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజ్ఞప్తి


సమావేశంలో పాల్గొన్న విజయ్‌కుమార్, ఇతర టీడీపీ నాయకులు

సంతనూతలపాడు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండున్నరేళ్లలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. వీటిపై విస్తృత ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలు తాగునీటి సమస్యతో తల్లడిల్లుతున్న నేపథ్యంలో సాగర్ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. మండల, పట్టణ కమిటీలపాటు, వాటి పరిధిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు, టీడీపీ జిల్లా కార్యదర్శులు మన్నం ప్రసాదు, ఎం. వెంగన్న, పార్టీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి మాదాల రమేష్, చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ కె. రాఘవరావు, కె. గంగాధర్, నాయకులు జి. చంద్రశేఖర్, బి. రామాంజయులు, ఎం. జయంతిబాబు, ఎస్.కె. ఖాజావలి, చెరుకూరి శ్రీనివాసరావు, ఆర్.వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎంపీడీవో

చీమకుర్తి : నాలుగు నెలలుగా సెలవులో ఉన్న ఎంపీడీవో నరసింహారావు శుక్రవారం విధుల్లో చేరారు. ఏపీఐటీసీలో జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన ఆయన మరో మూడు రోజుల్లో ఎంపీడీవో బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే స్వామికి చంద్రబాబు శుభాకాంక్షలు

కొండపి: ఎమ్మెల్యే స్వామికి సీఎం చంద్రబాబు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కరణం బలరాం, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కరణం వెంకటేష్, టీడీపీ జిల్లా నాయకులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు శుభాకాంక్షలు చెప్పారు.

నీటి సరఫరాలో నాణ్యత పాటించాలి

● జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ హరిబాబు

అద్దంకి : అన్ని రోగాలకు మూలం నీరే అని, నీటి సరఫరా సమయంలో క్లోరినేషన్ చేసి నాణ్యంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు సూచించారు. నియోజకవర్గంలోని సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌ల పరిధిలో గ్రామాల సర్పంచులు, జడ్పీటీసీల సభ్యులతో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఈదర హరిబాబు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 49 సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌లు ఉండగా అద్దంకి నియోజకవర్గంలో 13 ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు వీటి నిర్వాహణ కాంట్రాక్టర్లు ద్వారా జరుగుతుందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. తక్కువ నిర్వాహణతో ఎక్కువ ఫలితం వచ్చే విధంగా ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంక్ నిధులతో ఎర్రగొండపాలెంలో చేపట్టిన మంచినీటి పథకాలకు వాటర్ మీటర్లు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా చేసి, వాటర్ మీటర్లను కల్పిస్తాన్నారు. దీని వల్ల ప్రతి ఇంటికీ సక్రమంగా నీటి సరఫరా జరిగే అవకాశం ఉంటుందన్నారు. మంచినీటి పథకాలకు నీటి వనరులు లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. ధర్మవరం మంచినీటి పథకం ద్వారా 12 గ్రామాలకు నీటి సరఫరా జరగాల్సి ఉన్నా నిరుపయోగంగా మారడంతో దానికి కమిటీని ఏర్పాటు చేసి ప్రయోజనమే మిటని అధికార్లను ప్రశ్నించారు. సజ్జాపురం మంచినీటి పథకం ద్వారా కొప్పెరపాలెంకు మంచినీటి సరఫరా జరగాల్సి ఉన్నా ఇంత వరకు సరఫరా జరగలేదన్నారు. 14వ ఆర్థిక సంఘం నుంచి రూ. 1.12 లక్షలు గ్రామ పంచాయితీ నిధుల్లో తీసుకోవడంపై కోట శ్రీనివాసరావు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కొణిదెనలో నీరు అందుబాటులో లేక మంచినీటి పథకం పనిచేయలేదని సర్పంచ్ చెరుకూరి ఆంజనేయులు వివరించారు. ముప్పవరం మంచినీటి పథకం నిరుపయోగంగా ఉందని కుక్కపల్లి ఏడుకొండలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల కమిటీల ఆధ్వర్యంలో మంచినీటి పథకాలు సక్రమంగా పనిచేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. సమావేశానికి నియోజకవర్గంలోని సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌ల పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ మహిళలు సర్పంచ్‌లుగా ఉన్న పంచాయతీల నుంచి షాడోలు హాజరు కావడంతో సమావేశంలో ఒక్క మహిళా ప్రజా ప్రతినిధి కానరాలేదు. సమావేశంలో ఎంపీపీ కరి అరుణ, జడ్పీటీసీ సభ్యులు వల్లెపు ఆంజనేయులు, కుక్కపల్లి ఏడుకొండలు, ఈఈ మర్దన్ ఆలీ డీఈ బాబా లతీఫ్, జేఈలు శ్రీనివాసరావు, రాజేష్ పాల్గొన్నారు.

కాగా, ఆర్‌డబ్ల్యూఎస్ అద్దంకి డీఈ కార్యాలయం మార్పురులో కొనసాగుతున్న నేపథ్యంలో అద్దంకిలోని గ్యాస్ గోడౌన్ రోడ్డులో బాలుర హాస్టల్ వద్ద ఉన్న పాత భవనానికి మరమ్మతులు చేసి మార్పు చేయాలని హరిబాబు సూచించారు.

నేడు అద్దంకి, పంగులూరులలో హైకోర్టు జడ్జి పర్యటన

అద్దంకి/పంగులూరు : హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టుఫోలియో జడ్జి కె.రామలింగేశ్వరరావు శనివారం పంగులూరు, అద్దంకిలలో పర్యటించనున్నట్లు హైకోర్టు న్యాయవాదుల అసోసియేషన్ కార్యదర్శి బాచిన హనుమంతరావు తెలిపారు. పంగులూరులోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. శింగరకొండలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

నేడు అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

అద్దంకి : అద్దంకి నియోజకవర్గంలో ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా గృహాలు మంజూరు, నిర్మాణంలో ఉన్న ఇళ్ల పురోగతిపై అధికారులతో శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రవికుమార్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ అరుణ తెలిపారు.

మందుబాబుల మధ్య ఘర్షణ

చీరాలటౌన్ : మద్యం మత్తులో ఉన్న మందుబాబుల మధ్య నంద్యాల ఎన్నికల అంశం చర్చకు వచ్చి అది కాస్త ఘర్షణకు దారితీసిన సంఘటన చీరాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. చీరాల గోపాలకృష్ణయ్య పార్కు సమీపంలో మద్యం సేవించిన కొందరి మధ్య నంద్యాల ఉప ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందన్న విషయంపై వివాదం నెలకొంది. చర్చి కాంపౌండ్‌కు చెందిన రత్నకుమార్ అనే వ్యక్తిపై నలుగురు దాడి చేసి గాయపర్చగా బాధితుడు చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలలో చేరాడు. అవుట్‌పోస్ట్ పోలీసులు అతని నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

యాచకుడు అనుమానాస్పద మృతి

చీరాలటౌన్ : యాచకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన పట్టణంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంకమ్మ(60) అనే యాచకుడు ప్రతి రోజు చీరాల చర్చి ముందు భిక్షాటన చేసి రాత్రిపూట ఎదురుగా ఉండే విజయసాయి ఆటో కన్సల్టెన్సీ కార్యాలయం ముందు నిద్రిస్తూ ఉండేవాడు. కన్సల్టెన్సీ యజమాని జగన్మోహన్‌రావు శుక్రవారం ఉదయం వచ్చి చూడగా యాచకుడు మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరుగుదొడ్ల విషయమై కొట్లాట

చీరాల టౌన్ : మరుగుదొడ్ల విషయంలో నెలకొన్న వివాదం ఇరువర్గాల మధ్య కొట్లాటకు దారితీసిన సంఘటన గురువారం రాత్రి చినగంజాం మండలం మోటుపల్లి గ్రామ పంచాయతీ రుద్రమాంబపురంలో జరిగింది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల రుద్రమాంబపురం గ్రామానికి 100 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో అధికంగా డబ్బులు వసూలు చేశారంటూ కె.అంజయ్య, అంకయ్య, ఏడుకొండలు అనే వ్యక్తులపై గ్రామసెంటర్‌లో ప్రకాష్, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీను, గోవిందులు ఇనుప రాడ్లు కర్రలతో దాడిచేసి గాయపరిచినట్లు తెలిపారు. అలాగే అంజయ్య తదితరులు తమపై కర్రలు, ఇనుపరాడ్లతో దాడిచేసి గాయపరిచినట్లు ఆంజనేయులు, శ్రీను తదితరులు తెలిపారు. చికిత్సనిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు చేరిన ఇరువర్గాల నుంచి పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

ఆటోవాలాపై కేసు నమోదు

చీరాల టౌన్ : ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయిన ఆటోవాలాపై చీరాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12న చీరాల మండలం దేవినూతల గ్రామానికి చెందిన ఏడుకొండలు, ఆదెమ్మ అనే వృద్ధురాలు, మీనాక్షి అనేబాలిక ద్విచక్రవాహనంపై వెళుతుండగా గుర్తుతెలియని ఆటో వెనుక నుంచి ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. రహదారిపై పడిపోయి గాయపడిన ముగ్గురిని మొదట బాపట్లలో వైద్యశాలలో చేర్పించారు. అనంతరం గుంటూరు రిఫర్‌చేశారు. గుంటూరు వైద్యశాల అవుట్‌పోస్ట్ పోలీసుల నుంచి వచ్చిన వివరాలు మేరకు రూరల్ ఎస్సై దాసరి ప్రసాద్‌పై కేసు నమోదు చేసి కోసం గాలిస్తున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పని సరి


← చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

పాపాయిపాలెం (వేట పాలెం) : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని ఎంపీటీసీ సభ్యురాలు నూరగాని లక్ష్మీ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.

జీఐఎస్ సర్వేకు సహకరించాలి

● మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు


సర్వే విధానాన్ని డిస్‌ప్లే ద్వారా వివరిస్తున్న దృశ్యం

చీరాల అర్బన్ : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించడానికి వీలుగా పట్టణంలో చేపట్టనున్న జీఐఎస్ సర్వేకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో జీఐఎస్ సర్వే విధానాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు డిస్‌ప్లే ద్వారా సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వివిధ రకాలైన పురపాలకసంస్థ సేవలను సత్వరమే అందజేయడానికి సర్వే దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఇంటి నెంబర్లు మార్పు చేసి శాస్త్రీయ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందని, సర్వే చేసేందుకు ఎన్యూమరేటర్స్ ఇళ్లకు వస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. సర్వే ద్వారా పురపాలక సంస్థ సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఈ గణపతి, మున్సిపల్ అధికారులు మాల్యాద్రి, రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ


క్రేన్ సహాయంతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తోన్న దృశ్యం

చీరాల అర్బన్ : నాలుగు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన జాండ్రపేట శివాలయంలో నూతన జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. నాలుగున్నర ఏళ్ల క్రితం పడిపోయిన ధ్వజస్తంభం స్థానంలో కొత్తది ఏర్పాటు చేయడంలో గ్రామసేనాధిపతులు, గ్రామస్థులు సంయుక్త సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జాండ్రపేట పరిసర ప్రాంత ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వేదపండితుల బృందం ప్రత్యేక యాగాలు, ప్రతిష్ఠ హోమాలు నిర్వహించారు. క్రేన్ సహాయంతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. చీరాల-ఒంగోలు ప్రధాన రహదారిలోనే శివాలయం ఉండటంతో, భారీగా భక్తులు హాజరుకావడంతో గంటన్నరకు పైగా ట్రాఫిక్ స్తంభించింది.

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

సంతమాగులూరు : శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ మాసంలో వచ్చే ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. మరికొంత మంది మహిళలు ఇళ్ల వద్దనే వరలక్ష్మీ వ్రతాలు చేసుకున్నారు. ముఖ్యంగా యువతులు వారి ఇళ్లలోని ముత్తయిదువుల చేత ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

భవిత భవనం పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శామ్యూల్

అద్దంకి టౌన్ : పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిత భవనాన్ని శుక్రవారం ఐఈ జిల్లా కోఆర్డినేటర్ శామ్యూల్ పరిశీలించారు. విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఐఈఆర్‌టీలు బోధించే విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట అసిస్టెంట్ ఐఈ కోఆర్డినేటర్ జగన్నాథరావు, ఐఈఆర్‌టీలు పి.యోనా, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకానికి రూ. 10 కోట్లు

బల్లికురవ : గుండ్లకమ్మ నూతన ఎత్తిపోతల పథకానికి రూ. 10 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. శుక్రవారం వెలమవారిపాలెం గ్రామంలో ఆయన గ్రామ పెద్దలతో మాట్లాడుతూ అంతా సమష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు. అర్హులందరికీ పింఛన్లు, గృహాలు మంజూరు చేయిస్తామన్నారు. గ్రామం అభివృద్ధికి ఆర్‌డీఎఫ్ నిధులు రూ. 30 లక్షలు కేటాయించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని కేటాయించండి..

వెలమవారిపాలెం ప్రాథమిక పాఠశాలకి మరో ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు విన్నవించారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించగా డీఈవో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రేపు ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

అద్దంకి రూరల్: అన్ని గ్రామ పంచాయతీల్లో ఆదివారం ఎన్ఎంఎంఎస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సాక్షరభారతి నియోజక వర్గ సూపర్‌వైజర్ డి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పరీక్షలకు సం బంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మార్చి నెలలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల కు హాజరు కాని వారు, పరీక్షల కు హాజరై సి గ్రేడ్ వచ్చినవారి కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



అపరిశుభ్రంగా ఉన్న మంచినీటి ట్యాంక్

మంచినీటి ట్యాంకులకు

కొరవడిన పర్యవేక్షణ

రోగాల బారిన పడుతున్న పల్లె ప్రజలు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మార్కాపురం: తాగునీటి కలుషితంతో క్రిముల వల్ల సంక్రమించే వ్యాధులతో ప్రపంచవ్యాప్తంగా ఏటా 30 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిస్తున్నా పాలకులు, అధికారుల్లో చలనం రావటంలేదు. మార్కాపురం డివిజన్ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో సంవత్సరాలు గడుస్తున్నా మంచినీటి ట్యాంకుల శుభ్రతపై అధికారులు, ప్రజాప్రతిధులు కన్నెత్తి చూడటం లేదు. పరిశుభ్రమైన నీటి సరఫరా ప్రభుత్వం కనీస బాధ్యత. గ్రామాలలోని త్రాగునీటి ట్యాంకులను ప్రతి వారం శుభ్రం చేసి మంచినీరు అందించటంతో పాటు పారిశుధ్యంంపై దృష్టి సారించాల్సి ఉంది.

నీటి శుభ్రత ఏదీ!

గత సంవత్సర కాలం పైగా వర్షాభావంతో మంచినీటి ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. ప్రధానంగా మనుషులకు 50 శాతం వ్యాధులు కలుషిత నీటివల్లే వ్యాపిస్తున్నాయి. ప్రాణాంతకమైన వ్యాధులు టైఫాయిడ్, కలరా, రక్తవిరోచనాలు, గ్యాస్ట్రో ఎంటరైటీస్ ఇవన్నీ నీటిలోని బ్యాక్టీరియా, సూక్ష్మ క్రిముల వల్ల సంక్రమించే రోగాలు. మంఛినీటి ట్యాంకుల శుభ్రతకు జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా ప్రతి సంవత్సరం ఒక్కో పంచాయతీకి 10 వేల రూపాయలు నిధులు అందిస్తుంది. అయినప్పటికీ వీటి శుభ్రతపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారు.

తాగునీటికి అవస్థలు

ప్రతి కుటుంబానికి ఒక రోజు తాగేందుకు 20 లీటర్ల నీరు అందించాలన్నది ప్రభుత్వ నిర్దేశ్యం. ఇది ఎక్కడ అమలు కావటంలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఒక రోజు అన్ని అవసరాలకు కలిపి సుమారు 70 లీటర్లు అందించాలన్నది ఉద్దేశం. మార్కాపురం డివిజన్‌లోని పశ్చిమ మండలాలలో గుక్కెడు మం చినీరు దొరకటం గగనమైంది. ఇప్పటికి మార్కాపురం డివిజన్‌లలోని కొన్ని గ్రామాలు, గిరిజన గూడేల్లో చెలిమలలో నీరు తోడుకొని తాగుతున్నారంటే ముక్కున వేలు వేసుకోవాల్సిందే. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఇక్కడ మంచినీటి కోసం తహతహలాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డివిజన్‌లోని ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాల కోసం మినరల్ వాటర్ కొనుగోలు చేస్తున్నారు.

డివిజన్‌లో ఇదీ పరిస్థితి

డివిజన్‌లోని 12 మండలాల్లో 199 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 55, మార్కాపురం 50, గిద్దలూరు 103 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు. వీటిలో 60 శాతం పైగా ట్యాంకులు మరమ్మతులకు గురై శుభ్రం చేసేందుకు అవసరమైన నిచ్చెన్లు లేకపోవటంతో సంవత్సరాలుగా శుభ్రం చేయటానికి నోచుకోలేదు. వీటి మరమ్మతులపై పంచాయతీ అధికారులు కానీ, గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు వీటి నిర్వాహణపై దృష్టి సారించకపోవటంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీరు అందించటంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారు. నేటికి మంచినీటి పైపులు మురుగుకాలువల్లో ఉండటంతో మరమ్మతులకు గురై తాగునీరు కలుషితం అవుతుంది. దీనికితోడు పైపులైన్ల ద్వారా నీరు అందక గుంతల్లో నీరు పట్టుకుంటున్నారు. ఇలా పట్టుకోవటం వల్ల గుంటల్లో నిల్వ ఉన్న నీరు తిరిగి పైపుల్లోకి పోవటంతో కలుషితమవుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో ట్యాంకులకు పైకప్పులు లేకపోవటంతో నీరు కలుషితమవుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధప్రాతిపదికన ట్యాంకులు శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు వెంటాడే ప్రమాదం ఉంది.



మరమ్మతులకు గురైన ఓవర్ హెడ్ ట్యాంక్

దసరా నాటికి పదోన్నతులు

గిద్దలూరు టౌన్: సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం కమిటీని నియమించినందున త్వరలో విధి విధానాలు రూపొందించి దసరా నాటికి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. నంద్యాల నుంచి గుంటూరు వెళుతూ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయ సంఘ భవనంలో విలేఖరులతో మట్లాడారు. హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుప త్రులలో ఉన్నత వైద్యం అందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖామం త్రితో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన వెంట పీఆర్‌టీయూ రా ష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షుడు ఎం.రాంభూపాల్‌రెడ్డి, పెన్షనర్ల అ సోసియేషన్ అధ్యక్షుడు జి.రవీం ద్రనాధరెడ్డి, ప్రదాన కార్యదర్శి ఎన్.సుబ్రమణ్యం, కోశాధికారి ఎస్.కొండయ్య, రిటైర్డ్ ఎంఈవో బి. క్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుచేయాలి

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలులో ఈఎస్ ఐ హాస్పటల్‌ను ఏర్పాటుచేయాలని ఈఎస్ఐ సబ్ స్క్రైబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.నాగరాజు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థాని క కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఒంగోలు నగరంలో ఉన్న ఈఎస్ఐ హాస్పటల్ అనుమతిని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా ఉద్యోగంలో వారికి రెం డేళ్ళ వరకు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయం లేదని, ప్రభుత్వం జారీ చేసిన జీవో ను రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభు త్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అం దుకోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఈఎస్ఐ అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ఉమ్మడి సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించే విధంగా చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా లో ఉపాధ్యక్షుడు దూళ్ళ నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి కట్టా రాఘవేంద్రరావు, కోశాధికారి టి.రమేష్, బొమ్మల శ్రీనివాసరావు, సయ్యద్, కిరణ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూడో విడత రుణమాఫీ నిధులు విడుదలచేయాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్

ఒంగోలు కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన మూడవ విడత రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడవ విడత రుణమాపీని చేసేందుకు ప్రభుత్వం రూ.3600 కోట్లు కేటాయించిందని, వాటిని వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదిన పూర్తి చేసేందుకు రూ.2వేల కోట్ల నిధులు కేటాయించి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాభావంతో ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. రాళ్ళపాడు ప్రాజెక్టుకు సంబంధించి జీవో నెంబరు 40 ద్వారా నీటిని నెల్లూరు జిల్లా చింతల దివికి తరలించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



ధర్నాలో మాట్లాడుతున్న కేవీవీ ప్రసాద్

ధర్నాలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవండ్ల శ్రీనివాస్, యడ్లపల్లి సింగయ్య, గొల్లపూడి వెంకటేశ్వర్లు, తన్నీరు శింగరకొండ, ఎన్.వెంకట నారాయణ, టి. శేషు, పీవీర్ చౌదరి, కరువది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్: భూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోని అర్హులైన పేదలకు వ్యవసాయ భూములు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామ పేదలకు వ్యవసాయ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు మాట్లాడుతూ భూ అక్రమణ దారులకు సహకారం అందిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ నాయకులు తిరుమలయ్య మాట్లాడుతూ భూ అక్రమణలపై అనేక పర్యాయాలు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తిమ్మాపురం గ్రామం నుంచి వచ్చిన ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధర్నాలో సీపీఐ నాయకులు వి. హనుమారెడ్డి, పీవీఆర్ చౌదరి, శ్రీనివాస్, ఎం. బాలకాశయ్యతదితరులు పాల్గొన్నారు.

దోమల ఉత్పత్తి కేంద్రాలుగా

క్వారీ గుంతలు

విషజ్వరాల గుప్పిట్లో చీమకుర్తి

చీమకుర్తి: మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి విషజ్వరాలు మండల ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. రోగులతో ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు క్వారీయింగ్ చేయకుండా తవ్వేసి వదిలివేసిన క్వారీ గుంతలు విషజ్వరాలవ్యాప్తికి దోహదపడుతున్నాయి.



రామతీర్థం వద్ద ఉన్న క్వారీగుంతలు


క్వారీయింగ్ నిమిత్తం కొంతమేరకు తవ్వి నాణ్యమైన రాయి లేనట్లయితే వాటిని అలాగే వదిలివేసిన గుంతల్లో వర్షపునీరు చేరుతుంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో దోమల వ్యాప్తి కేంద్రాలుగా మారాయి. నిత్యం వేలాది మంది కార్మికులు, ప్రజలు ఈ పరిసరప్రాంతాల్లో తిరుగుతున్నారు. దోమలు కాటుకు ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ఎజెన్సీ ప్రాంతం తర్వాత రాష్ట్రంలోనే అత్యధికంగా మాలేరియా కేసులు నమోదు అవుతున్న ప్రాంతంగా చీమకుర్తి పేరొందుంతుంది. ఆగస్టు నెలలో వందకుపైగా మలేరియా కేసులు నమోదు ఆయ్యాయంటే పరిస్థితి తీవ్రత తెలుపుతుంది. ఇందులో దాదాపు పది కేసులు వరకు డెంగ్యూ లక్షణాలు ఉండడం ప్రజల భయభ్రాంతులకు గురిచేస్తుంది. గత ఏడాది వార్షకాలంలో చీమకుర్తిలో పెద్ద సంఖ్యలో మలేరియా జ్వరాలను హెచ్చుకావడంతో అప్పటి జిల్లా కలెక్టర్ సుజాత శర్మ చీమకుర్తిపై ప్రత్యేక దృష్టి సారించారు. నిల్వ నీరు తోడించే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మళ్ళీ పాత కదే పునరావృతం అయింది. ఈ సీజన్‌లో గత సీజన్‌కు తదన్నేలా విషజ్వరాలు చుట్టుముట్టాయి.

తూతూ మంత్రంగా వారోత్సవాలు

గనుల్లో ఈనెల 7నుంచి భద్రతవారోత్సవాలు నిర్వహించారు. కార్మికుల భద్రత పెద్ద పీట వేస్తామంటూ అటు యజమానులు, ఇటు మైన్స్ సేఫ్టీ అధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పారు. ఆచరణలో మాత్రం నోచుకోలేదు. వారి కళ్లముందే క్వారీయింగ్ నిర్వహించని నిటితో నిండిన గుంతలు ప్రమాదకరంగా కనపడుతున్నా వాటి జోలికి పోలేదు. నింబంధనల మేరకు తవ్వి వదిలివేసిన క్వారీ గుంతలను సంబంధిత యజమానులు తిరిగి పూడ్చివేయాల్సి ఉంటుంది. అందుకు మైన్స్‌సేఫ్టీ అధికారులు బాధ్యత వహిచాల్సి ఉంటుంది. భారీస్థాయిలో భద్రతా వారోత్సవాలు నిర్వహించినా కార్మికుల ప్రాణ ప్రమాదంగా మారిన గుంతలు పూడ్చివేసే దిశగా చర్యలు నిర్వహించలేదు. దాదాపు ఈ పరిసర ప్రాంతాల్లో 15కుపైగా నిల్వ నీటితో నిండి ఉన్న క్వారీలు ఉన్నాయి.

ఇదిలా ఉండగా వైద్యశాఖకు చెందిన సిబ్బంది వర్షాల సీజన్‌లో నీటితో నిండిన క్వారీ గుంతలలో దోమలు ఉత్పత్తిని నివారించడానికి చర్యలు తీసుకోవల్సి ఉన్నా, ఆ దాఖలాలు కనబడంలేదు. దీంతో క్వారీల్లో పనిచేసే కార్మికులతోపాటు పరిసరగ్రామాల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. పది రోజులు క్రితం పాటిమీదపాలెం, దేవరపాలెం గ్రామ ప్రజలు మంచంపట్టారు. ఉన్నతాధికారులు స్పందించి చీమకుర్తిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఓచాయాచిత్రం... మధురఘట్టాల తీపి జ్ఞాపకం.... సజీవరూపాలకు ప్రతిరూపం.... ప్రాచీనజీవన శైలికి ప్రత్యక్షదర్పణం..... పల్లె జీవుల శ్రమైక సౌందర్యం..... ప్రకృతి సోయగాల సౌరభం.... కష్టజీవుల జీవన వైచిత్రం.... ఆత్మీయ అనుబంధాలను పెనవేసే చెరగని దృశ్యకావ్యం.....గతచరిత్ర ఆనవాళ్లకు సజీవరూపం..... ప్రాంతాల మధ్య సమైక్యతను చాటిచెప్పే సజీవసాక్ష్యం.... ఫరిడవిల్లే ఆధ్యాత్మిక భావం.... ఏదైనా కళ్లకు కట్టినట్లు చూపించే గొప్ప కళానైపుణ్యం ఆ చాయగ్రాహకుడికే దక్కుతుంది. 78సంవత్సరాల వయస్సులో సైతం చాయాచిత్రాలను అపూర్వ కళాఖండాలుగా మలుస్తూ ప్రముఖుల ప్రశంసలుందుకుంటున్న గర్నేపూడి సూర్యనారాయణ నేటితరం ఫొటోగ్రాఫర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



శ్రమైక జీవన సౌందర్యం

చాయాచిత్రం... సజీవ దృశ్యకావ్యం



కళలకు లేదు వృద్ధాప్యం

ఏడుపదుల వయస్సులో రాణిస్తున్న వైనం


ఉత్తమ చాయాగ్రాహకుడు సూర్యనారాయణ

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



ఉక్కు కర్మాగారంలో ద్రవిస్తున్న ఉక్కు (ఫైల్)

మద్రిపూడి: మండలంలోని కూచిపూడిలో రంగయ్య మహాలక్ష్మమ్మ దంపతులకు సూర్యనారాయణ జన్మించారు. 55సంవత్సరాలుగా వేలాది ఫొటోలు తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందారు. ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా గుర్తింపు పొందారు. బిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఫొటోగ్రాఫర్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించిన సూర్యనారాయణ విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉన్నతాధికారిగా 18 సంవత్సరాలక్రితం ఉద్యోగ విరమణ చేశారు. 1960లో మద్రాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో సినిమా ఫొటోగ్రఫీ కోర్సు పూర్తి చేశారు. బిలాయ్‌లోని మాస్కో-సెంట్రల్ స్టూడియోలో శిక్షణ పొందారు. లండన్‌కు చెందిన రాయల్ ఫొటోగ్రఫీ, ఫొటోగ్రఫీ సొసైటీ ఆఫ్అమెరికా, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ఫొటోగ్రఫీ సంస్థలలో దీర్ఘకాలం పాటు సభ్యులుగా కొనసాగారు. 1974, 1976 సంవత్సరాలలో రష్యా ప్రావ్దా పత్రిక అవార్డు పొందారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ జనీవా, జపాన్‌కు చెందిన కెమేరా ఫొటోగ్రాఫిక్ ట్రేడ్‌మేగ్జైన్ అవార్డులను అందుకున్నారు. లలిత కళాఅకాడమీ విశాఖ, కూరెళ్ల ట్రస్ట్ మద్రాస్ తెలుగు అకాడమీ, విశాఖరత్న కళాపరిషత్‌లనుంచి ప్రతిష్టాత్మక అవార్డులను పొందారు. 2000 సంవత్సరంలో అప్పటి కర్నాటక గవర్నర్ రమాదేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఫొటో జర్నలిస్టుగా వివిధ ఆంగ్ల, హిందీ, తెలుగు పత్రికల్లో ఆయన రాసిన వ్యాసాలు 140కి పైగా ప్రచురితమయ్యాయి. రెట్టించిన ఉత్సాహంతో వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా ఫొటోగ్రఫీపై తనకున్న ఆసక్తితో భారతదేశం అంతా కలియతిరుగుతూ అక్కడి చారిత్రక విశేషాలను, వింతలను సజీవ దృశ్యాలతో నేటితరం యువతకు అందిస్తున్న సూర్యనారాయణ కృషిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



సూర్యాస్తమ వేళ..



అలనాటి గ్రామీణ జీవన దృశ్యం



కర్నాటక గవర్నర్ రమాదేవి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న సూర్యనారాయణ (ఫైల్)

మంచినీరు మహాప్రభో..



ఎండిపోయిన మంగమూరు చెరువు

జిల్లా కేంద్రానికి(ఒంగోలు) కూత వేటు దూరంలో ఉన్న మంగమూరులో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. చుక్క నీరు దొరక్క గ్రామ ప్రజలు అలమటిస్తున్నారు. దాహార్తితో అల్లాడుతున్నారు. ఎండిన గొంతులతో బిందెలు పట్టుకుని నీటి కోసం పరుగెత్తుతున్నారు. రోజువారీ అవసరాలకు అమ్మకానికి వచ్చే ట్యాంకర్లనీటిని డ్రమ్ము రూ.50 కి కొనుగోలు చేస్తున్నారు. ఆ నీటిని నిల్వ చేసుకునేందుకు డ్రమ్మును రోజుకు రూ.30కు అద్దెకు తీసుకుంటున్నారు. ప్రజలంతా పనులు మానుకొని నీటికోసం పడరాని పాట్లు పడుతున్నారు. మూడు దశాబ్దాల తర్వాత ఇంతటి నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని, అదీ వానాకాలంలో ఇబ్బంది పడుతున్నామని మహిళలు వాపోతున్నారు.

దాహార్తితో అల్లాడుతున్న మంగమూరు ప్రజలు

వారం రోజులుగా నీటి కోసం పాట్లు

డ్రమ్ము నీరు రూ. 50కి కొనుగోలు

మూడు దశాబ్దాల తర్వాత నీటి ఎద్దడి





మంగమూరులో నీటి కోసం ప్రజలు పడుతున్న పాట్లు ఇవీ..



సుదూర ప్రాంతంలో ఉన్న బావి వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్న మహిళ


సంతనూతలపాడు : అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు అలసత్వంతో మంగమూరు ప్రజల గొంతెండుతోంది. మూడు దశాబ్దాల తరువాత గ్రామంలో మంచినీటి ఎద్దడి తలెత్తింది. ఐదువేల జనాభా ఉన్న మంగమూరు పాలనాపరంగా డోలయామాన పరిస్థితి ఎదుర్కొంటోంది. ఒంగోలు కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు యంత్రాంగం నిర్ణయం తీసుకుంటే గ్రామస్థులు అందుకు అడ్డుచెప్పారు. దీంతో హైకోర్టు వరకు వెళ్లి గ్రామం పంచాయతీ పరిధిలో ఉండేలా కేసు వేశారు. దీంతో ఆగ్రామానికి స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదు. కార్పొరేషన్ పరిధిలో విలీనం కాలేదు. అటు ప్రజాప్రతినిధులు , ఇటు అధికారులు ఆ గ్రామ అభివృద్ధిని పట్టించుకున్న పాపన పోలేదు. అదే క్రమంలో చెరువుకు సాగర్ నీరు నింపేందుకు ఏఒక్కరూ ఉత్సకత చూపలేదు. సరిపడినంత వర్షంలేక ,చెరువుకు సాగర్ నీరు రాక ఎండిపోయింది. తీవ్రమైన నీటి ఎద్దడి తలెత్తడంతో నీటి కోసం ప్రజలు బావుల వైపు పరుగుతీస్తున్నారు. డ్రమ్ము నీటిని ఏభైరూపాయలు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు వర్షం వస్తే ఇంట్లో ఉన్న బిందెలు ,బక్కెట్లు బయట పెట్టి నీటిని పట్టుకుంటున్న దయనీయ స్థితిని ఎదుర్కొం టున్నారు. చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధులవరకు రోజంతా సుదూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకునే పనిలో ఉండిపోతున్నారు. భూగర్భ జల మట్టం అడుగంటడంతో గ్రామానికి సూదూరంగా ఉన్నబావులూ అడుగంటాయి. బోర్లు వేస్తే ఉప్పునీరు వస్తున్నది. ఈ పరిస్థితుల లో తాగు నీటి కోసం ప్రజల నోరు తెరుస్తు న్నారు. వారంరోజులుగా ఆగ్రామాన్ని నీటి ఎద్దడి పట్టి పీడిస్తోంది. కూలీ పనులకు వెళ్లకుండా నీరు తెచ్చుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అంతేకాదు నీరు నిల్వ ఉంచుకునేందుకు రోజుకు డ్రమ్ము అద్దె 30రూపాయలు, నీరు 50 రూపాయలు వెచ్చించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. చెరువు ఎండిపోయి రక్షిత మంచినీటి పథకం మూలనపడింది. దీంతో మాఅవస్థలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు వాపోతున్నారు.



ఇరవైఐదేళ్ల తరువాత నీటి ఎద్దడి

- పాతూరి శేషమ్మ

మాగ్రామం ఇరవై ఐదు ఏళ్ల తరువాత నీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. మంచినీరు దొరకడం గగనంగా మారింది. వర్షపు నీరు పట్టుకుంటున్నాం. ట్యాంకర్ల ద్వారా వచ్చేనీరు సక్రమంగా సరిపోవడంలేదు. వాటి కోసం రోజంతా నిరీక్షించాల్సి వస్తున్నది.



నీళ్ల డ్రమ్ము రూ.50 కు కొనుగోలు చేస్తున్నాం

- స్వర్ణ వెంకటేశ్వర్లు

వారం రోజులుగా రక్షిత మంచినీటి పథకం పనిచేయడంలేదు. చెరువులో చుక్కనీరు లేదు. సాగర్‌నీరు నింపుకునే సమయంలో అధికారులు పట్టించుకోలేదు. దీంతో నీళ్ల డ్రమ్ము రూ. 50లకు కొనుగోలు చేస్తున్నాం. అవీచాలక అవస్థలు పడుతున్నాం.



మంగమూరులో నీటి కొనుగోలుకు ప్రతి ఇంటి ముందు డ్రమ్ములు పెట్టిన దృశ్యం



గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి

- గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులకు కలెక్టరు ఆదేశం
- రిజర్వాయర్ పరిశీలన
- పునరావాస సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచన

మద్దిపాడురూరల్: మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్టు పరిధిలో పూర్తికాని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను కలెక్టరు వినయ్‌చంద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉన్నదృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమయిన పనులను వారం రోజుల్లోనే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అధికారికంగా శుక్రవారం ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టరు బిజీబిజీగా గడిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు వద్దకు చేరుకొన్న కలెక్టర్ తొలుత ఎడమ కాల్వ హెడ్‌రెగ్యులేటరు వద్దకు చేరుకున్నారు. అక్కడ అధికారులతో హెడ్ రెగ్యులేటర్ల పనితీరు, వాటి కొలతలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పరిసరాల్లోని పార్కులను పరిశుభ్రంగా ఉంచి, జంగిల్ క్రియరెన్సును వెంటనే చేపట్లాలని ఆదేశించారు. హెడ్ రెగ్యులేటర్ల వద్ద పెయింటింగ్ పనులను చేపట్టాలని ఆదేశించారు. ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో పెండింగ్ సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండేళ్లగా ప్రాజెక్టులోకి పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్లో రావడం లేదని అధికారులు కలెక్టరుకు తెలిపారు. ప్రాజెక్టు నిండేందుకు ఎదురవుతున్న ఆటంకాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రాజెక్టు వద్ద టూరిజం, పచ్చదనం అభివృద్ధికి పెద్దపీట వేయాలని అధికారులను కోరారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాజెక్టు చెంతనే ఉన్న శ్రీప్రసన్న వేంటేశ్వరుణ్ణి కలెక్టర్ దర్శించుకొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కలెక్టరు వెంట జేసీ ఎస్ నాగలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఉదయభాస్కర్, ఆర్‌డీవో శ్రీనివాసరావు, ప్రాజెక్టు సూపరింటెండెంటు ఇంజనీరు రెడ్డయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణ,ఈఈ భూషణంబాబు, డీఈ సంగీత, ఏఈ కిరణ్, స్థానిక నాయకులు ఉన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద ఉన్న వేంకటేశ్వరుడిని దర్శించుకుని హారతి స్వీకరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి





ప్రాజెక్టు వద్ద అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్, జేసీ



చెట్టుపై ఠీవిగా కూర్చుని పహారా కాస్తున్నట్లు కనిపిస్తున్నది మామూలు వానరం అనుకుంటున్నారా....కానేకాదు. అది ఒక ప్రత్యేక ఒరాంగ్‌టాంగ్(బబూన్) అనే జాతికి చెందిన వానరం. గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్టు వద్ద సందర్శకులకు వానరాల బెడద ఎక్కువవడంతో ప్రాజెక్టు అధికారులు దీనిని శుక్రవారం హెచ్ నిడమానూరు నుంచి ఇక్కడకు తీసుకువచ్చారు. బబూన్ జాతి వానరం రాకతో అక్కడ ఇంతకాలం వీరవిహారం చేసిన వానర మంద పలాయనం చిత్తగించింది. బబూన్ అంటే మామూలు వానరాలకు హడలే మరి....

- మద్దిపాడు రూరల్

వచ్చే నెలాఖరులోగా యూనిట్ల గ్రౌండింగ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్: వివిధ కార్పొరేషన్ల యూనిట్లను సెప్టెంబరు 30 నాటికి గ్రౌండింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఈనెల 10న జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా యూనిట్ల గ్రౌండింగ్‌ను చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు యూనిట్ల గ్రౌండింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు.

2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా మంజూరుచేసిన యూనిట్ల లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌టీఆర్ జలసిరి బోర్లను 10880 కేటాయించడం జరిగిందని, లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. తుంపర, బిందు సేద్యంపై రైతులను ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్రతి మండలంలో నెలకు మూడు కిలో మీటర్ల సిమెంట్ రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఎక్కడైనా స్థల సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ వినయ్‌చంద్ పేర్కొన్నారు. జిల్లాను డిసెంబర్‌లో ఓడీఎఫ్‌గా ప్రకటించాల్సి ఉన్నందున ఆలోపు నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహ నిర్మాణాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సెప్టెంబరు 30లోపు గృహ నిర్మాణాల లబ్ధిదారులను ఎంపికచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఉపాధి పథకం కింద రోజుకు లక్షా 50వేల మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశిస్తే ప్రస్తుతం 40వేల మంది మాత్రమే పనులకు వస్తున్నారని తెలిపారు. అధికారుల ఉదాసీనత వల్లనే ఈపరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి పనుల నిర్వహణలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కూలీలకు ఆధార్ అనుసంధానం చేయని కారణంగా రూ.5 కోట్లు, ఎంపీసీఏ రిజస్ట్రేషన్ కారణంగా రూ.9 కోట్లు నిలిచిపోయాయన్నారు. వారం రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించి కూలీలకు నగదు చెల్లింపులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, జడ్పీ సీఈవో సాయికుమారి, స్టెప్ సీఈవో డాక్టర్ రవి, ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జానకిరాం, సీపీవో కేటీ వెంకయ్య, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళీ, డ్వామా పీడీ పోలప్ప, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

జిల్లాలో 8.6 మి.మీ., వర్షపాతం నమోదు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 8.6 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, అత్యధికంగా దర్శిలో 37.8 మి.మీ., అత్యల్పంగా వలేటివారిపాలెం మండలంలో 1.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. దొనకొండలో 36.2, అద్దంకిలో 30.2, పామూరులో 29.6, కొనకనమిట్లలో 28.6, టంగుటూరులో 26.0, వేటపాలెంలో 21.4, కొరిశపాడులో 17.4, మార్కాపురంలో 15.2 మి.మీ., వర్షపాతం నమోదైంది. అలాగే, యద్దనపూడిలో 15.0 మి.మీ., గిద్దలూరులో 14.0, తర్లుబాడులో 12.4, పెద్దారవీడులో 12.2, కొత్తపట్నంలో 12.0, కారంచేడులో 11.4, గుడ్లూరులో 11.2, పంగులూరులో 10.8, పొదిలిలో 9.8, చీరాలలో 9.6, కారంచేడులో 9.4, కురిచేడులో 9.0 మి.మీ. వర్షపాతం నమోదు అయింది. మరో 20 మండలాల్లో 1.0 నుంచి 9.0 మీ.మీ. లోపు వర్షపాతం నమోదైంది.

21నుంచి హెచ్‌ఎంల డివిజనల్ సమావేశాలు

ఒంగోలు విద్య: జిల్లాలో ఈనెల 21 నుంచి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల డివిజనల్ సమావేశాలను స్థానిక సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలోని సమావేశం హాలులో ఉదయం పదిగంటలకు నిర్వహిస్తున్నట్లు డీఈవో బి.విజయభాస్కర్ తెలిపారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్‌ఎంఎస్‌ఎ) నిధులు మంజూరవుతున్న అన్ని యాజమాన్యాలలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు సమావేశానికి హాజరుకావాలి. 2014-15, 2015-16, 2016-17 విద్యాసంవత్సరాలకు పాఠశాలలకు ఆర్‌ఎంఎస్‌ఏ పథకం కింద విడుదలైన నిధుల వివరాల కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈవో తెలిపారు. 21న ఒంగోలు డివిజన్, 22న మార్కాపురం డివిజన్, 23న పర్చూరు డివిజన్, 24న కందుకూరు డివిజన్ ప్రధానోపాధ్యాయుల సమావేశం జరుగుతుంది. సమావేశానికి హాజరయ్యే హెచ్‌ఎంలు ఆర్‌ఎంఎస్‌ఏ నిధులకు సంబంధించిన క్యాష్‌బుక్, బ్యాంకు పాస్‌బుక్, ఆడిట్ రిపోర్టులు తీసుకొని హాజరుకావాలని డీఈవో తెలిపారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఒంగోలు విద్య: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి ఎంవీ సుధాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చేతులు పరిశుభ్రం చేసుకోవడంపై టెటాల్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెటాల్ సంస్థ ఎంపిక చేసిన 43 పాఠశాలలకు బకెట్లు, మగ్గులు, టెటాల్ పౌడర్, లిక్విడ్ సరఫరా చేశారు. హ్యాండ్ క్లినిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆ పాఠశాలలకు పుస్తకాలను సరఫరా చేశారు.

సంఘమిత్రలో మెరుగైన సేవలు



కేక్ కట్ చేస్తున్న సంఘమిత్ర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తిరుమలరెడ్డి

ఒంగోలు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: ఒంగోలులోని సంఘమిత్ర వైద్యశాలలో ఎంఆర్ఐ స్కాన్, యూరాలజీ విభాగాల్లో మరికొన్ని మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దుంపా తిరుమలరెడ్డి తెలిపారు. అన్నింటికన్నా ముఖ్యంగా రోగులకు స్నేహపూర్వక వైద్యసేవలు, సేవా దృక్పథం తమ ప్రత్యేకత అని తెలిపారు. వైద్యశాల ఏడో వార్షికోత్సవంలోకి అడుగిడుతున్న సందర్భంగా శుక్రవారం సంఘమిత్ర వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆరేళ్లలో వివిధ రకాల వైద్య సౌకర్యాలను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన తీరును వివరించారు. తద్వారా అనునిత్యం ఇతర జిల్లాల వైద్యశాలలకు వెళ్లే రోగుల సంఖ్య కొంతమేరకు తగ్గిందన్నారు. గుండె శస్త్రచికిత్సలు కూడా చేస్తూ సంఘమిత్ర ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఎంఆర్ఐ విభాగంలో 1.5 టెస్లా సేవలను, యూరాలజీ విభాగంలో లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్లు తొలగించే అధునాతన చికిత్సలను తాజాగా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

కాగా, శుక్రవారమే తిరుమలరెడ్డి జన్మదినం కావడంతో ఆయన తండ్రి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇతర కుటుంబసభ్యులు, వైద్యశాల సిబ్బంది, శ్రేయోభిలాషులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యశాలకు చెందిన ప్రముఖ డాక్టర్‌లు, సిబ్బందితోపాటు, పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19వమార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జీవో నెం.40 రద్దుకై రాళ్లపాడు రైతుల రిలే నిరాహార దీక్షలు



కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాళ్లపాడు ఆయకట్టు రైతులు

కందుకూరు : రాళ్లపాడు రిజర్వాయరు నుండి నెల్లూరు జిల్లా చింతలదీవి వద్ద ఏర్పాటు కానున్న కామధేను క్షేత్రానికి ఎత్తిపోతల పథకం ఏర్పాటుకి అనుమతిస్తూ ప్రభుత్వం జారీచేసిన జిఓ నెం. 40 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టు రైతులు కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రాళ్లపాడు ఆయకట్టు పరిరక్షణ కమిటీ, ఎపి రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనల్లో ఆయకట్టు పరిధిలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. జిఓ నెం. 40ని రద్దు చేయాలని , సోమశిల ఉత్తర కాలువ పొడిగింపు పనులను వేగవంతంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళనలు తలపెట్టామని ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగురీతిలో స్పందించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆయకట్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ కాకుమాని మాధవరావు, రాళ్లపాడు ఆయకట్టుదారుల సంఘం మాజీ అధ్యక్షుడు గనిపినేని నరసింహారావులతో పాటు రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గినేని గోపిచంద్, కుర్రా వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టులో పంటలు పండక 25వేల ఎకరాల భూములు బీళ్లుగా మారటంతో పాటు ఈ రిజర్వాయరు ఆధారంగా రమారమి వంద గ్రామాలకు తాగునీరందించేలా రూపకల్పన చేసిన మూడు భారీ మంచినీటి పథకాలు మూలనపడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రాళ్లపాడు ఆయకట్టుకి సాగునీరందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిన ఉన్నతాధికారులు, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న చింతలదీవి రైతుల భూసమస్య పరిష్కరించి ఉత్తర కాలువ పొడిగింపు పనులు పూర్తి చేయించకుండా ఎత్తిపోతల పథకాన్ని మాత్రం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించటానికి పరుగులు తీస్తుండటం అన్యాయమని విమర్శించారు. కామధేను క్షేత్రానికి నీరందించేందుకు మేము వ్యతిరేకం కాదని అయితే సోమశిల కాలువ ఆ క్షేత్రంకు దగ్గరగానే వస్తుండగా అక్కడే నీటిని నిల్వ చేసుకునే ఏర్పాటు చేసుకోకుండా దిగువనున్న రాళ్లపాడు నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారంటే సోమశిల కాలువ ద్వారా నీరు రాదన్న సందేహం అధికారులకు కూడా ఉండి ఉండాలని వారు విమర్శించారు. అలాంటి అనుమానం ఉంటే ప్రతిరోజు 5 లక్షల లీటర్ల నీటిని ఇక్కడి నుండి ఎత్తిపోతల ద్వారా కామధేను క్షేత్రానికి తీసుకెళ్లే రాళ్లపాడు ఆయకట్టు పరిస్థితి ఏమిటి, మంచినీటిపథకాల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. సోమశిల ఉత్తర కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని, జిఓ నెం. 40 ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రిలే దీక్షలలో పాల్గొన్న రైతులు అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. శనివారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. తొలిరోజు ఆయకట్టు రైతు ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● **చైర్మన్ ఈదర హరిబాబు**



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు ఆదేశించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికా రులతో జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడారు. ప్రధానంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రహరీగోడల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినా పనులను పూర్తి చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రకరకాల కారణాలు చెప్తూ పనులు పూర్తి చేయకపోవడం తగదన్నారు పంచాయతీల నుంచి వెంటనే తీర్మాణాలు తీసుకొని పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు ప్రారంభం కాకుండా ఉన్న పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ కారణాలతో ఏదైనా సమస్య ఉంటే పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా ఆ పనులు చేసే విధంగా చూడాలన్నారు. అప్పటికూడా ఆ సమస్య పరిష్కారం కాకపోతే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈదర ఆదేశించారు. మరో వైపు జిల్లాలో మినీ అంగన్‌వాడీలను ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో 61 మంజూరు చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఈనెలాఖరులోపు ఆ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి రాష్ట్రంలోనే జిల్లా అదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా ఇంజనీరింగ్, ఎంపిడిఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మరో వైపు జిల్లా పరిషత్‌కు సంబంధించి పాత వాహనాలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని టెండర్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరో వైపు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకున్నాయని తెలిపారు.వాటిని సత్వరమే పూర్తి చేసి ఓడిఎఫ్‌గా ప్రకటించే విధంగా చూడాలన్నారు. మరో వైపు ఇంజనీరింగ్ అధికారుల వద్ద నిలిచి ఉన్న జిల్లా పరిషత్ నిధులను వెంటనే జిల్లా పరిషత్‌కు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈదర సూచించారు. మరో వైపు జిల్లా పరిషత్ నిధులు, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో రోడ్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని, వాటిని వెంటనే మంజూరు చేసే విధంగా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకో వాలని సూచించారు. జిల్లా పరిషత్ సిఇఓ సాయి కు మారి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ద్వారా మం జూరు చేసిన సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖ రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు పంచాయతీ, మండల పరిషత్‌ల నుంచి తీర్మాణాలు ఇచ్చే విధంగా చూడా లని కోరారు. అనంతరం అంశాలవారీగా సమీక్షించి ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచ నలను జిల్లా పరిషత్ చైర్మన్ ఇచ్చారు. సమావేశంలో జడ్పీ ఏఓ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడులు

అద్దంకి:గుండ్లకమ్మ నదిలో నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అయితే పోలీసుల రాకను గమనించిన ఇసుక అక్రమ రవాణాదారులు పలాయనం చిత్తగించారు. గుండ్లకమ్మ బ్రిడ్జి వద్దనే ఇసుక జల్లెడ పడుతూ పలువురు కూలీలు ఉన్నారు. వీరు కూడా జల్లెడలను అక్కడనే పడవేసి పరుగులు తీశారు. దీంతో ఇసుక కోసం వచ్చిన ఒక ట్రాక్టర్‌ను, గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఉన్న ఇసుక జల్లెడలను ఎస్ఐ సుబ్బరాజు స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బాధితురాలికి చెక్కు అందజేత

ఒంగోలు క్రైం : ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం మృతిచెందిన కానిస్టేబుల్ రాములు భార్య సునీతకు రూ.5.15లక్షల చెక్కును ఎస్పీ సత్యఏసుబాబు అందజేశారు. రాములు మద్దిపాడు పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తు వెగలపూడి బందోబస్తుకు వెళ్ళి తిరిగి వస్తూ అద్దంకి సమీపంలో మృతి చెందాడు. ఆయనకు పోలీసుశాఖ నుంచి రావాల్సిన జిఐయస్, యఫ్‌బిగ్రూప్ బీమా, పదిహేను వేలు అదజేశారు.

పోలీసు శిక్షణాకళాశాల ప్రిన్సిపాల్‌గా రామాంజనేయులు



ఒంగోలు క్రైం : ఒంగోలు పోలీస్ శిక్షణా కళా శాల ప్రిన్సిపాల్‌గా జి.రామాంజనేయులు శుక్రవా రం బాధ్యతలు స్వీకరించారు. 1985లో పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరి గుంటూరు, హైద రాబా దులలో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా పలు ప్రాంతాలలో పనిచేశారు. పదోన్నతిపై 2013లో మార్కాపురం డీఎస్పీగా పనిచేశారు. 2014లో అదనపుఎస్పీగా ఆదనపు ఎస్పీగా చేస్తూబదిలీపై పదోన్నతి పైపొంది గుంటూరురూరల్ అదనపు ఎస్పీగా చేస్తూ బదిలీపై ఒంగోలు పీటీసీకి ప్రిన్సిపాల్ గామార్చారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన రామాంజ నేయులును కళాశాల సిబ్బంది, పలువురు పోలీసు అధికార్లు అభినందించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు రామస్వామి కన్నుమూత

ఇంకొల్లు : దగ్గుబాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు గడ్డం రామస్వామి(96)గురువారం రాత్రి కన్నుమూశారు. 1921లో జన్మించిన రామస్వామి వ్యవసాయంలో నైపుణ్యం సాధించి ఉత్తమరైతుగా పేరొందారు. తమ స్నేహితులు గడ్డం కోటయ్య, గోరంట్ల రామస్వామి, గాలిబ్‌సాహెబ్‌లతో కలిసి 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రిటీష్‌వారి పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆంగ్లేయాధికారుల దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ రహస్యంగా మందుగుండు సామాగ్రి తయారు చేసి పట్టుబడ్డారు. రామస్వామి కుమారుడు డాక్టర్ ప్రకాశరావు ప్రముఖవైద్యునిగా గుర్తింపుపొందారు. రామస్వామి భౌతికకాయాన్ని శుక్రవారం మద్దినేని హనుమంతరావు, దేవభక్తుని చంద్రమౌళి, డాక్టర్ జగదీష్, కేపాల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, నల్లమోతు రమేష్‌బాబు, గుంటూరు డీఎస్పీ బీరం నాగేశ్వరరావు తదితర ప్రముఖులు సందర్శించి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢసంతాపం తెలియజేశారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
		14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
1) బి	7) సి	15) సి	23) సి	31) బి	39) ఎ
2) ఎ	8) ఎ	16) బి	24) డి	32) డి	40) ఎ
3) సి	9) డి	17) సి	25) బి	33) ఎ	41) సి
4) ఎ	10) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
5) ఎ	11) బి	19) సి	27) సి	35) డి	43) సి
6) బి	12) ఎ	20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చ్యూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రోస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) దుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫీ' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప
21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంకియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియా బి) మలేరియా
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియా
సి) ఫైలేరియా డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) దుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసేంది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబిస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్



46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ
47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. ఐటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పట్టుగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి	
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి	
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి	
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ	
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి	
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ	
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి	
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి	
			33) సి	42) సి		

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - మెరైన్ ఇంజనీర్ల పోస్టుల భర్తీకి ఉద్దేశించిన 'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్సుకు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్తీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఓ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఓఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఓఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

ఆంధ్రజ్యోతి
12
ఎర్రగొండపాలెం
ప్రకాశం • శనివారం 19 ఆగస్టు 2017
| ఎర్రగొండపాలెం | పుల్లలచెరువు | పెద్ద దోర్నాల | పెద్దారవీడు | త్రిపురాంతకం |

భవిత కేంద్రానికి ఫ్యాన్ బహూకరణ

త్రిపురాంతకం: మండల కేంద్రంలోని భవిత కేంద్రానికి వెల్లంపల్లి యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు జి.రాంబాబు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. వాటిని శుక్రవారం కె.టి.మల్లికార్జున్ నాయక్ చేతుల మీదుగా ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు విజయబాల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కందకాలు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు జలకళ

◆ నీటి వనరులతో రైతులకు సత్ఫలితాలు

◆ బోర్లలో పెరుగుతున్న నీటి మట్టం

పెద్దారవీడు: పొలాల్లో కందకాలు, రైతు వారి కుంటలకు వర్షపు నీరు చేరి జలకళ సంతరించుకున్నాయి. ప్రతి రైతు తమ పొలాల్లో నీటిని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా అవకాశం కల్పించింది. నేడు అవి సత్ఫలితాలు ఉన్నాయని కొందరు రైతులు అంటున్నారు.

మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి పనులు కూలీలతో తీసినటు వంటి ఫారంపాండ్స్, కందకాలు, రైతు వారి కుంటలలో నాలుగు రోజులుగా కురిసిన వర్షంతో నీరు చేరటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని ఇప్పటివరకు ఉపాధి హామీ ద్వారా ఫారంపాండ్స్ 569 తీయగా 715 నిర్మాణ దశలో ఉన్నాయి. వీటన్నింటికీ నీరు చేరింది. మండలంలోని వివిధ గ్రామాలలో 15 వేల మీటర్ల వరకు ట్రెంచ్‌లు తీయించారు. వీటిలో కూడా అన్ని గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో పశువులకు నీటి కొరత తీరిందని రైతులు హరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ఇప్పటివరకు బోర్లు అడుగంటి ఉన్నా యి. కుంటలకు, చెక్‌డ్యాంలు, కందకాలలో నీరు చేరటంతో బోర్లలో కొద్దిపాటి నీరు వస్తున్నాయని చెబుతున్నారు. రైతులు పొలాలు సాగు చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఉపాధి హామీ పనులలో బోర్లకు నీటి మట్టం పెరుగుతుందని వివిధ గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రైతులతో కలిసి ఉపాధి హామీ అధికారి ఈసీ కిశోర్‌కుమార్ ఫారం




కందకాలలో చేరిన నీరు, నిండిన నీటి కుంట



చెక్‌డ్యాంలోకి చేరిన నీటిని పరిశీలిస్తున్న ఉపాధి హామీ ఈసీ కిశోర్‌కుమార్

ఎంఈవోకు సన్మానం

పెద్దారవీడు: మండల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసినందుకు విద్యాశాఖాధికారి సి.హెచ్.వి.వెంకటరెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వైఎస్సార్‌టీఎఫ్ తరపున విద్యావరుల కార్యాలయంలో ఆయనను సన్మానించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటప్పారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వై.సత్యనారాయణరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోను సుబ్బారావు, మీరావలి, వై.వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు పంపిణీ

త్రిపురాంతకం: చంద్రన్న బీమాలో పేరు నమోదు చేసుకుని అనారోగ్యంతో మృతిచెందిన రాజుపాలెం గ్రామానికి చెందిన ఐ.సిద్ధార్థ శంకర్ కుటుంబసభ్యులకు వెలుగు ఆధ్వర్యంలో శుక్రవారం రూ.5 వేల నగదును అందజేశారు. మిగిలిన నగదును త్వరలోనే అందజేస్తామని వెలుగు ఏపీఎం ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగయ్య, బీమా మిత్ర గురవమ్మ, గ్రామ పెద్దలు ఎం.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ సమన్వయకర్తల సమావేశం

త్రిపురాంతకం: మండలంలోని అన్ని గ్రామాల సాక్షరభారత్ సమన్వయకర్తల సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీవో సురేష్ మాట్లాడుతూ ఎన్ఐవోఎస్ పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారికి సప్లిమెంటరీ పరీక్ష లు సెప్టెంబరు 20న నిర్వహించనున్నట్లు తెలిపారు. పాసైన వారికి త్వరలోనే ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని అన్నారు. మండలంలో 717 మంది నిరక్షరాస్యులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి కంఠాభరణం

◆ ఘనంగా అలంకరణ వేడుకలు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి బంగారు కంఠాభరణం అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్యులు దానిని తయారు చేయించి ఇచ్చారు. వేద పండితులతో శాంతి పూజలు నిర్వహించి కంఠాభరణాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, కలశ స్థాపన, కంఠాభరణం సంప్రోక్షణ, అష్టలక్ష్మి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సూరే వంశస్థులు నిర్మించిన రథశాల ప్రారంభోత్సవం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు మంగళ హారతులు ఇచ్చి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కందూరి కాశీవిశ్వనాథ్, జక్కా సుబ్బారావు, కోశాధికారి కాకుమాను వెంకట సురేష్‌బాబు, కమిటీ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ఆర్.శ్రీరామచంద్రమూర్తి వేద మంత్రోచ్చారణ చేశారు.




కంఠాభరణం బహూకరిస్తున్న ఆలయకమిటీ అధ్యక్షుడు కందూరి కాశీవిశ్వనాథ్, కార్యదర్శి జక్కా సుబ్బారావు, ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాఠశాలల్లో గ్యాస్‌పై వంట చేయాలి

ఎర్రగొండపాలెం: మండలంలో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ వినియోగించి ఇక నుంచి వంట చేయాలని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాటించాలని తెలిపారు. హెచ్ఎలు ఎస్ఎంసీ నిధుల నుంచి 4327 నగదు చెక్కును స్థానిక భవాని గ్యాస్ ఏజెన్సీ పేరిట మంజూరు చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలో వారంలో మూడురోజులు విద్యార్థులకు భోజనంతో పాటు గుడ్లు వడ్డించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సుబాని, ఇందిరా ప్రసాదు, శ్రీదేవి, ఎల్ఎఫ్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల మండలంలో...

మధ్యాహ్న భోజన పథకానికి వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయ్యాయని వాటిని వినియోగించుకోవాలని ఎంఈవో మస్తాన్ నాయక్ అన్నారు. ఎంఈవో కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తర్లుపాడు మండలంలో...

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న కుకింగ్ ఏజెన్సీలు వెంటనే గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఏరియా కో ఆర్డినేటర్ ఎం.ఏసోబు తెలిపారు. విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. బడిబయట పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుజాత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు వెంటనే తీసుకోవాలి

త్రిపురాంతకం: మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం అందజేస్తున్న గ్యాస్ కనెక్షన్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే తీసుకోవాలని ఎంఈవో కె.టి.మల్లికార్జున్ నాయక్ తెలిపారు. ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ ఇన్ఫోను అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫార్మెట్-1 పరీక్షల రిపోర్టును వెంటనే అందజేయాలని తెలిపారు. ఈ నెల విద్యార్థుల వివరాలను ఎమ్మార్సీలో అందజేయాలన్నారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ఎస్ఆర్, ఎల్‌పీసీ లను జీతాల కోసం వెంటనే కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ నెల 21,22,23 తేదీలలో ఉపాధ్యాయులకు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, భీమశేఖరరావు, సుబ్బారావు, రామాంజనేయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో మల్లికార్జున్ నాయక్

ఓబీసీ సభను జయప్రదం చేయాలి

ఎర్రగొండపాలెం : విజయవాడలో ఈనెల 28న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఆధ్వర్యంలో జరిగే ఓబీసీల సభకు నియోజకవర్గంలోని నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యిమ్మడి వెంకటసుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రగొండపాలెంలో జరిగిన నియోజకవర్గ ఓబీసీల సమావేశంలో మాట్లాడారు. ఓబీసీలకు ఆర్థిక రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్‌షా అధ్యక్షతన సభ జరుగుతుందని అన్నారు. నియోజకవర్గం నుంచి ఓబీసీ ప్రతినిధులకు సభలో పాల్గొనే అవకాశం ఇచ్చారని సమస్యలు తెలియజేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ సంఘ ఉపాధ్యక్షుడు రామమోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, ఆతుకూరి రామయ్య, ఉపాధ్యక్షుడు జిమ్మోజి నాగేశ్వరాచారి, బోడా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మార్కాపురం: ఆటో కార్మికులు మార్కాపురం ప్రాంతీయ రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు డి.కె.ఎం.రఫీ తెలిపారు. కార్యాలయంలో శుక్రవారం ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చలానా రుసుం చెల్లించి లైసెన్స్‌లు పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య, చిన్న రామయ్య, జాను, ఖాశింవలి, రామయ్య, అంకాలయ్య, నాగుల్ మీరా, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సేవా సంఘ కన్వీనర్‌గా ప్రసాదరావు

మార్కాపురం వన్‌టౌన్: మార్కాపురం డివిజన్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్‌గా కాకర్ల చెన్నకేశవ ప్రసాదరావు మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా మిరియాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక శివాజీ నగర్‌లోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ మిరియాల రాఘవ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు అభివృద్ధికి నోచుకోవటం లేదని, పేదరికంలోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనేక పథకాలు కల్పిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో దరిచేరటం లేదన్నారు. బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని, ముద్ర రుణాలు కూడా ఇవ్వటం లేదన్నారు. దీంతో విధిలేని పరిస్థితులలో ఫైనాన్స్ వ్యాపారుల బారినపడి అధిక వడ్డీలు కట్టుకోలేక దుకాణాలు మూసివేస్తున్నారన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నాయి ఫెడరేషన్ నుంచి నేరుగా రుణాలు ఇవ్వాలన్నారు. తెలంగాణలో మాదిరిగా క్షవర శాలలకు ఉచిత విద్యుత్ పథకం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేకూరి వెంకటేశ్వర్లు, మిరియాల సుబ్బయ్య, వై.పాలెం నియోజకవర్గ కన్వీనర్ అల్లూరయ్య, సురేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం, నాటుసారా స్వాధీనం

పుల్లలచెరువు: గ్రామాల్లో అక్రమంగా బెల్టుషాపు నిర్వహిస్తూ నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. అక్కపాలెం, యర్రబాలెం గ్రామాల్లో బెల్టుషాపులు, నాటుసారా ఊటలపై దాడులు జరిపారు. అక్కపాలెం బెల్టుషాపులో 16 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకుని చిన్న అంకయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. మర్రివేముల పంచాయతీలోని యర్రబాలెంలో నాటుసారా విక్రయిస్తున్న వెంకటేశ్వర్ల వద్ద 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

22న గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల గిరిజన కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఈ నెల 22వ తేదీన దోర్నాలలోని సంఘ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి దేవండ్ల బాలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ఎస్టీ డైరెక్టర్ స్థానాలకు చేతులు ఎత్తే పద్ధతిన ఎన్నుకుంటారని చెప్పారు. సంఘ మహాజన సభ 22వ తేదీ ఉదయం 11 గంటలకు దోర్నాలలో నిర్వహిస్తారని తెలిపారు. నామినేషన్లు అదే రోజు స్వీకరిస్తారని, పరిశీలన అనంతరం ఉప సంహరణ కూడా జరుగుతుందన్నారు. పోలింగ్ కూడా అదే రోజు జరుగుతుందన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

తర్లుపాడు: పట్టణంలోని గంగాపార్వతి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో నూతన జీవ ధ్వజ పునఃప్రతిష్ఠ, నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గణపతి హోమం, నవగ్రహ హోమం, వాస్తు హోమం, చండీ హోమం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం ధ్వజంకు తర్లుపాడు పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు.

సత్యసాయి మందిరంలో వరలక్ష్మీ వ్రతాలు

మార్కాపురం వన్‌టౌన్: ఎన్ఎస్ నగర్‌లోని భగవాన్ సత్యసాయిబాబా మందిరంలో శ్రావణ మాసం పురస్కరించుకుని శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. సత్యసాయి బాబా సమితి మహిళా కన్వీనర్ గోపాలుని ప్రసన్న దేవి, సేవాదళ్ ఇన్‌చార్జి యక్కలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా వరుణయాగం ప్రారంభం

మార్కాపురం వన్‌టౌన్: పట్టణంలోని 12వ వార్డు చెన్నరాయునిపల్లి సమీపంలోని చెరువులో వరుణ యాగం శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. మార్కాపురం ప్రాంతంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల నుంచి గట్టెక్కాలని, వర్షాలు కురవాలనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మూడురోజుల పాటు నిర్వహించే ఈ యాగంలో కంచి, శృంగేరి పీఠాలకు చెందిన వేద పండితులు పాల్గొంటున్నారు. చెన్నకేశవ స్వామి ఆలయ అర్చకులు నంద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి అప్పనాచార్యులు దీక్షా ధారణ చేశారు. అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ, జొన్నభట్ల రాముశర్మ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్, లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్‌బోర్డు చైర్మన్ యక్కల కాశీవిశ్వనాథ్ తొలి రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయం చైర్మన్ కశంరాజు శ్యాం సుందరరావు, పలువురు టీడీపీ నాయకులు, పుర ప్రముఖులు, ధర్మకర్తలు పాల్గొన్నారు. శనివారం వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించనున్నారు. ఆదివారం వరుణహోమం, పూర్ణాహుతి, సామూహిక వన భోజనాలు, వివిధ మతాల ప్రార్థనలు నిర్వహించనున్నారు.


వరుణయాగంలో పాల్గొన్న కందుల నారాయణరెడ్డి

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు



ప్రత్యేక అలంకరణలో బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారు, కుంకుమార్చన పూజలు చేస్తున్న భక్తులు

త్రిపురాంతకం: శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వర స్వామి, బాలాత్రిపుర సుందరీ దేవి అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా త్రిపురాంతకేశ్వరునికి అభిషేకాలు, చిన మస్తాదేవికి ప్రత్యేక పూజలు, బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి అర్చనలు, కుంకుమ పూజలు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ప్రధాన అర్చకులు పాలంక ప్రసాదుశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఎన్ఆర్ఎల్.నాగేశ్వరరావు అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రమేష్, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.

అంగన్‌వాడీలో కలర్స్ డే వేడుకలు

మార్కాపురం వన్‌టౌన్: స్థానిక గాంధీ బజారులోని అంగన్‌వాడీ కేంద్రంలో కలర్స్ డేను పురస్కరించుకొని అర్బన్ సీడీపీవో జె.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్ బ్లూమ్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పీఎంపీ షేక్ మహబూబ్ బాష మాట్లాడుతూ అంగన్‌వాడీలలో మానసిక వికాసం పెంపుకకు దోహదం చేస్తుందన్నారు. సీడీపీవో జె.లక్ష్మీదేవి మాట్లాడుతూ చిన్నారులకు రంగుల మీద అవగాహన కల్పించటానికి నెలకు ఒక కలర్ ను పరిచయం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. విద్యార్థులకు రెడ్ కలర్‌లో ఉన్న వస్తువులను చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ కో ఆర్డినేటర్ జె.భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ నీలోఫర్, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటరత్నం, పద్మావతి, ధనలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

త్రిపురాంతకం: రసాయనిక ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేయడం ఎంతో మేలని మండల వ్యవసాయాధికారి డి.బాలాజీనాయక్ అన్నారు. త్రిపురాంతకంలో రెండెకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ లాభాలు గడిస్తున్న రైతు త్రిపురాంతకేశ్వరరెడ్డి సాగుచేసిన జీలుగ, వరినారును ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు గత ఏడాది రసాయనిక ఎరువులు వాడకుండా 30 సెంట్ల పొలంలో బెండ పంటను సాగుచేసి 38 వేల ఆదాయం పొందినట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం వరిపంటను సాగు చేస్తున్నాడని తెలిపారు. దీనికోసం ముందుగా జీవామృతంతో విత్తన శుద్ధి చేసి నారు ఏపుగా పెరగటం కోసం మొదట విడతగా 200 లీటర్లు, రెండవ విడతగా 200 లీటరు జీవామృతం పోసినట్లు చెప్పారు. నారుపై ఇంతవరకు ఎటువంటి చీడపీడ పురుగులు, తెగుళ్లు రాలేదని అన్నారు. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగను సాగుచేశాడని, పచ్చిరొట్టను భూమిలో కలిపి దున్నటం వలన అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని కోరారు.


జీలుగను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి బాలాజీనాయక్

మెటీరియల్ పంపిణీ

పుల్లలచెరువు: కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం గ్రామ సర్పంచి వేముల క్రిష్ణయ్య ఇంగ్లీషు మీడియం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో లిల్లీప్రకాశ్‌వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

తర్లుపాడు: బుడ్డపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు ప్రగడ శ్రీనివాసులును శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. తుమ్మల చెరువు కాంప్లెక్స్ చైర్మన్ చీదా మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయుడు రంగారావు పాల్గొన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........................
2. SGNI ▶..........................
3. FTLI ▶..........................
4. CPYO ▶..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........................
2. వేశంమాస ▶..........................
3. కాగారారం ▶..........................
4. వాదేయంల ▶..........................


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం
3. కారాగారం 4. దేవాలయం

దాహాకారాలు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లా ప్రజానీకం తాగునీటి సమస్యతో తల్లడిల్లిపోతోంది. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ దాహాకారాలు మిన్నంటుతున్నాయి. కొన్ని చోట్ల పరిస్థితి చేయి దాటుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో జల ఘంటికలు మోగుతున్నాయి. రెండేళ్లుగా వెంటాడుతున్న వర్షాభావ పరిస్థితులు, సాగర్ నుంచి నీటి విడుదల కాకపోవడం ఈ పరిస్థితి కారణమైంది. జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో సాగు, తాగుకు సాగర్ నీరే ఆధారం. అయితే రెండేళ్లుగా కృష్ణా నది ప్రవాహం సరిలేక సాగునీటి సరఫరా నిలిచిపోగా కేవలం తాగునీటికి మాత్రమే అరకొరగా ఇస్తున్నారు. గత మేలో కొద్దిపాటి నీరు ఇవ్వగా ఆతర్వాత డ్యాం నుంచి నీటి విడుదల జరగలేదు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవకపోడం, సాగర్‌కు నీరు రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మరోవైపు జిల్లాలోనూ వర్షాభావ పరిస్థితులతో తాగునీటి వనరులకు నీరు చేర లేదు. ఈనెలలో ఒక మోస్తారు వర్షాలు కురుస్తున్నప్పటికీ ఎండుతున్న పంటలకు జీవం పోయడం తప్ప తాగునీటి సమస్యను తీర్చే స్థాయిలో లేవు. దీంతో జిల్లా అంతటా దాహాకారాలు వినిపిస్తున్నాయి.


ఒంగోలులో ఎస్‌ఎస్ ట్యాంకు-1లో అడుగంటిన నీరు

ఎండిపోయిన 40శాతం చెరువులు

జిల్లాలో సాగర్ కాలువల ఆధారంగా 292 నోటిఫైడ్, నాన్‌నోటిఫైడ్ చెరువులు ఉండగా వాటి ఆధారంగా సుమారు 12.34 లక్షల మంది ప్రజలు నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఆ చెరువుల నీటి సామర్థ్యం 2.13 టీఎంసీలు కాగా ప్రస్తుతం అందులో మూడో వంతు కూడా నీరు లేని పరిస్థితి ఉంది. దాదాపు 40శాతానికి పైగా చెరువులు పూర్తిగా ఎండిపోగా, మరో 40శాతం చెరువులు అడుగంటాయి. ఆ ప్రభావం వందలాది గ్రామాలపై కనిపిస్తున్నది.

400 గ్రామాల్లో జటిలం

జిల్లాలో దాదాపు 400కు పైగా గ్రామాల్లోనూ సుమారు పది లక్షల మంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం నీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మరోవైపు పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాలు పాతాళానికి చేరి వందల అడుగులు తవ్విన బోర్లు సైతం ఎండిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో తాగేందుకే కాక సాధారణ వాడకానికీ కూడా నీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

386 గ్రామాలకు ట్యాంకర్‌లే ఆధారం

తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రస్తుతం జిల్లాలోని 35 మండలాల్లో 386 ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నిత్యం నీటిని సరఫరా చేస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 227 ఆవాసాలు ఉండగా వాటిలో ప్రస్తుతం 104 అవాసాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా జరుగుతోంది. మార్కాపురం నియోజకవర్గంలో 193కు 89 ఆవాసాల్లోనూ, గిద్దలూరు నియోజకవర్గంలో 267కు 94 ఆవాసాలకు ట్యాంకర్ల నీరే దిక్కయింది. ఒక్క పర్చూరు మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఎన్నో కొన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. అది అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అంతేకాక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీరు తాగేందుకు అవకాశం లేకపోవడంతో పలుచోట్ల బబుల్స్ నీటిని కొనుగోలు చేస్తున్నారు. దీని కోసం ఒక్కో గారమంలో రోజుకు రూ. 10వేలకు పైగా ఖర్చు పెడుతున్నారు.

గొంతెండుతున్న గిద్దలూరు

నియోజకవర్గ కేంద్రమైన గిద్దలూరులో 50వేల మంది జనాభా ఉండగా ఏడాది నుంచి తాగునీటి ఇక్కట్లు తీవ్రంగా ఉన్నాయి. 500 అడుగులకు పైన తవ్విన డీప్ బోర్లు 120 ఉండగా వాటిల్లో దాదాపు వంద బోర్లు ఒట్టిపోయాయి. పట్టణంలోని 20 వార్డుల్లో ఎనిమిది వార్డుల్లో అరకొర నీటి సరఫరా జరుగుతుండగా 12 వార్డులకు ట్యాంకర్ల నీరే ఆధారమైంది. దాదాపు 7వేలకు పైగా కుటుంబాలకు రోజు 250 ట్రిప్పులు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని సాధారణ వాడకానికి వినియోగిస్తున్న ప్రజలు తాగేందుకు బబుల్స్‌ను కొనుగోళ్ళు చేయక తప్పడం లేదు.

మార్కాపురంలో కొళాయిలు బంద్

డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో ఇంతకంటే ఘోరమైన పరిస్థితి కనిపిస్తున్నది. పట్టణానికి సాగర్ నీటిని నింపే దూపాడు సమీపంలోని ఎస్‌ఎస్ ట్యాంకు నెల రోజుల క్రితమే పూర్తిగా ఎండిపోయింది. పట్టణంలో 160 డీప్ బోర్లు (500 నుంచి 800 అడుగుల లోతు వరకు తవ్విన) ఉండగా 130 బోర్లు అడుగంటి పోయాయి. మిగిలిన 30 బోర్ల నుంచి అరకొరగా నీరు వస్తోంది. తాజాగా 800 అడుగుల లోతులో 18 బోర్లు తవ్వగా కేవలం నాలుగింటిలో మాత్రమే కొద్దిపాటి నీరు వస్తోంది. దీంతో పట్టణంలోని 8వేల గృహ కొళాయిలకు మునిసిపల్ అధికారులు సరఫరా నిలిపివేసి మొత్తం పట్టణానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అక్కడ రోజుకు 700 ట్రిప్పుల ట్యాంకర్ల నీరు సరఫరా జరుగుతుండగా సుమారు లక్ష మంది జనాభా ఉన్న ఆ పట్టణంలోని ప్రజానీకం కనీస అవసరాలకు కూడా నీరు సరిపడక గగ్గోలు పెడుతున్నారు.


దూపాడు వద్ద ట్యాంకులో అడుగంటిన నీరు

ఒంగోలులో ఐదు రోజులకు ఇక మూడు సార్లే!

జిల్లా కేంద్రమైన ఒంగోలులో అధికారికంగా ఐదు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. సుమారు 2.50 లక్షల జనాభా నగరంలో ఉండగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు 1980 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఒకటి, 3850 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మరొకటి ఎస్‌ఎస్ ట్యాంకులు ఉన్నాయి. ఈ రెండింటికీ సాగర్ నీరే ఆధారం కాగా మే తర్వాత ఆ నీరు రాక అవి అడుగంటాయి. రెండింటిలోనూ కలిపి ప్రస్తుతం 500 మిలియన్ లీటర్ల నీరు మాత్రమే నిల్వ ఉండగా ఐదు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. అది కూడా మూడు విడతలకు మించి వచ్చే అవకాశం లేదు. అడుగంటిన నీటిలో మట్టి, బురద కూడా కొళాయిల్లో వస్తుండగా తాగేందుకు వీలు కాక పట్టణ ప్రజానీకం బబుల్ వాటర్‌పైనే ఆధారపడుతున్నారు. పది రోజులు దాటితో పట్టణంలో నీటి సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చే పరిస్థితి కనిపిస్తున్నది.



సాగర్ నీటి విడుదలపై స్పష్టత కరువు

జిల్లాలో తాగునీటి ముప్పును నెలన్నర క్రితమే గుర్తించిన యంత్రాంగం తక్షణం నాలుగు టీఎంసీల సాగర్ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సూచనలు రాలేదు. అందుతున్న సమాచారం మేరకు సాగర్, శ్రీశైలం డ్యాంలలో కూడా నీరు అడుగంటిపోయింది. ఎగువ నుంచి నీటి సరఫరా జరిగితే తప్ప వాటిలోకి నీరు వచ్చే అవకాశం లేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుందనేది అంచనాకు అందకపోతుంటడం జిల్లా ప్రజల్లో మరింత ఆందోళన కలిగిస్తున్నది. మరో పక్షం దాటితే జిల్లాలో నీటి సమస్య మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశం కనిపిస్తుండగా ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలన్నది అర్థంకాక అధికార యంత్రాంగం కూడా గందరగోళపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే ముస్ముందు సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

కనిగిరిలో కటకట

కనిగిరిలో నియోజకవర్గంలో నీటి ఎద్దడి తారాస్థాయిలో ఉంది. కనిగిరి పట్టణంలో సాధారణంగా మంచినీటి సరఫరా చేసే కొళాయిలు అసలు లేవు. తాగునీటికి దర్శి ఎన్‌ఎస్ ట్యాంకు నుంచి కనిగిరి కొండ సమీపంలోని దొరువు దగ్గరకు నీటి సరఫరా జరిగితే రిక్షాలు, సైకిళ్లు ఇతరత్రా మార్గాల్లో పట్టణ ప్రజలంతా అక్కడకు వెళ్లి నీటిని తెచ్చుకోవాలి. ప్రస్తుతం ఆ నీరు కూడా సరఫరా కావడం లేదు. ఇక సాధారణ అవసరాలకు ఇళ్లలో ఉండే బోర్లు లేదా డీప్ బోర్ల నుంచి సరఫరా చేసే మునిసిపల్ నీరే దిక్కు. అలా 30 డీప్ బోర్లు మునిసిపాలిటీ పరిధిలో ఉండగా వాటిలో 20 పూర్తిగా ఎండిపోయాయి. ఇక ఇళ్లలో ఉండే సుమారు 12వేల బోర్లలో ఇప్పటికే 8వేల బోర్లు ఎండిపోయాయి. దీంతో నీటి కోసం పట్టణంలోని 12వేల కుటుంబాలకు చెందిన దాదాపు 50వేల మంది ప్రజానీకం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు రోజుకు 250 ట్యాంకర్ల నీటిని సరఫరా చేస్తుండగా ఏ మాత్రం సరిపోవడం లేదు. దీంతో కాస్తంత స్తోమత ఉండే సుమారు వెయ్యి కుటుంబాల వారు నిత్యం ఒక్కో ట్యాంకరుకు రూ. 250 చెల్లించి నీటిని కొనుగోలు చేస్తుండగా మొత్తం ప్రజానీకంలో 75శాతం కుటుంబాల వారు తాగు నీటికి బబుల్స్ కొనుగోలు చేయక తప్పడం లేదు. ఇక పొదిలి, దర్శి, ఎర్రగొండపాలెం, కంభం, చీమకుర్తి, సింగరాయకొండ తదితర పలు పట్టణాల్లోనూ ఇలాంటి పరిస్థితే. నెలకొంది.


కనిగిరిలో ట్యాంకర్ వద్ద బారులు తీరిన మహిళలు

రేషన్ బియ్యం.. మాకేం భయం!

అద్దంకి : అద్దంకి ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. డీలర్‌లతోపాటు, కొన్ని చిల్లర దుకాణదారులు కార్డుదారుల నుంచి బియ్యాన్ని సేకరించి మిల్లర్లకు విక్రయిస్తున్నారు. డీలర్‌లు కిలోకు రూ. 8 నుంచి రూ. 10 చెల్లిస్తుండగా, వ్యాపారులు మాత్రం వస్తు మార్పిడి విధానాన్ని అమలు చేస్తున్నారు. డీలర్ కంటే చిల్లర దుకాణదారుడు కిలోకు రూ. 2 అదనంగా ఇస్తుండటంతో వారికే బియ్యాన్ని విక్రయించేందుకు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. నెలవారీ పక్క దారి పడుతున్న రేషన్ బియ్యంలో వీరి కొనుగోళ్ల శాతం అధికంగా ఉంటోంది.

అద్దంకిలోని 30 దుకాణాల్లో రేషన్ బియ్యం కొనుగోళ్లు


అద్దంకి పట్టణంలోనే సుమారు 30కు పైగా చిల్లర దుకాణాలలో రేషన్ బియ్యం కొనుగోలు జరుగుతోంది. ప్రతి నెలా 30 టన్నుల బియ్యాన్ని వీరు కార్డుదారుల నుంచి సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. డీలర్లు కూడా రేషన్ దుకాణాల వద్దే కొనుగోలు చేస్తున్నప్పటికీ గతం కంటే కొంత తగ్గింది. ఇక గ్రామాల్లో మోటార్ సైకిళ్లు, ఆటోలలో తిరుగుతూ రేషన్ బియ్యానికి కోడిగుడ్లు ఇస్తున్నారు. ఇలా పలు మార్గాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. రేషన్ దుకాణాలలో కంటే కిలోకు రెండు మూడు రూపాయలు అదనంగా చెల్లిస్తుండటంతో ఎక్కువ మంది కార్డుదారులు చిల్లర దుకాణాలలో అమ్మకానికే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఎక్కువ అక్రమ వ్యాపారం చిల్లర దుకాణాల్లో జరుగుతోంది. పలుసార్లు అధికారులు దాడులు నిర్వహించినా రేషన్ బియ్యం అక్రమ కొనుగోళ్లకు మాత్రం బ్రేకులు పడటం లేదు. అద్దంకి ప్రాంతంలో 80 శాతం రేషన్ బియ్యం కార్డుదారులు తిరిగి అమ్ముతున్నారు.

గుర్తించకుండా చెక్క రిక్షాలపై రవాణా

అద్దంకి పట్టణంలో చిల్లర దుకాణాల్లో కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా చెక్క రిక్షాల్లో బిల్లులకు తరలిస్తున్నారు. ఒకేసారి ఎక్కువ మొత్తం కాకుండా ఐదు నుంచి ఆరు బస్తాలను ఇలా ఎవ్వరూ గుర్తించకుండా చేరవేస్తున్నారు. పగలు సమయంలోనే అత్యధిక శాతం రేషన్ బియ్యం చిల్లర దుకాణాల నుంచి మిల్లులకు చేరుతున్నాయి. అక్కడ మిల్లర్లు ఈ బియ్యాన్ని కొనుగోలు చేసి పాలిష్ చేసి మళ్లీ ఎఫ్‌సీఐకు అమ్ముతున్నారు.

రైసు మిల్లులో రీసైక్లింగ్

అద్దంకిలోని రైసు మిల్లులకు రేషన్ బియ్యం ప్రధాన ఆదాయ వనరుగా మారింది. రేషన్ దందా నిర్వహించే వ్యక్తులే మిల్లులను లీజుకు తీసుకొని కథ నడుపుతున్నారు. అదే మిల్లుల నుంచి ఎఫ్‌సీఐ కు బియ్యం తోలుతున్నారు. మిల్లుకు చేరిన రేషన్ బియ్యాన్ని రాత్రికి రాత్రే ఎగుమతి చేస్తున్నారు. మరికొందరు అయితే రేషన్ బియ్యాన్ని పిండిగా మార్చి అమ్ముకుంటున్నారు. ఇలా పలు అక్రమదారుల్లో రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అద్దంకితోపాటు మేదరమెట్ల, సంతమాగులూరు, బల్లికురవ, పంగులూరు, మార్టూరు, వలపర్ల ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ బియ్యం వ్యాపారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



వేగవంతంగా

కొరిశపాడు ఎత్తిపోతల పనులు

- ఎకరాకు రూ.12 లక్షల పరిహారం
- కలెక్టర్ వినయ్‌చంద్



కొరిశపాడు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్ తదితరులు

మేదరమెట్ల: కొరిశపాడు ఎత్తిపోతల పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎర్రం చిన్నపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకంలోని కొరిశపాడు రిజార్వయర్‌ను, తమ్మవరం వద్ద ఉన్న పంప్ హౌస్‌ను కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎస్‌డీసీ ఉదయ భాస్కర్, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డియ్యలతో కలసి పరిశీలించారు. ఎత్తిపోతల పనులు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ్మవరంలోని ఎత్తిపోతల పంపు హౌస్ వద్ద మోటార్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొరిశపాడు రిజర్వాయర్‌లో ఎత్తిపోతల నుండి రిజర్వాయర్‌లోకి నీరు వచ్చే ప్రదేశాన్ని, ఫీడర్ కెనాల్ నిర్మాణాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంపు హౌస్ నుండి కొరిశపాడు రిజర్వాయర్‌కు నీటి విడుదలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. రిజార్వయర్‌లో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తూర్పుపాలెం గ్రామస్తులు రాఘవరెడ్డి, శ్రీనవాసరెడ్డిలు తమ పునరావాస సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. భూసేకరణ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తూర్పుపాలెం గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా సమస్యలు వెంటనే పరిశీలించాలని హామీ ఇచ్చారు. ఫీడర్ కెనాల్ తవ్వకానికి ఎకరానికి రూ.12 లక్షల పరిహారంపై జీవో విడుదలవుతుందని తెలిపారు. ముంపు గ్రామంలో ఉండటంతో గత 5,6 సంవత్సరాలలో అభివృద్ధి పనులు ఏమి జరగలేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి శనివారం తూర్పుపాలెం వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి ట్యాంకర్లతో త్రాగునీరు అందించాలని కోరారు. బొల్లవరప్పాడు రిజర్వాయర్ భూముల విషయం గురించి సుబ్బయ్య కలెక్టర్‌కు వివరించారు అందులో దళితులకు 144 ఎకరాల భూమి ఉందని దానికి పరిహారం ఇప్పించాలని కోరారు.

ఈ విషయమై అక్కడే ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ గతంలో తహసీల్దార్ ఆ భూములకు పట్టాలు ఇవ్వలేదని నివేదిక ఇచ్చారని తెలిపారు. తహసీల్దార్ ఆఫీసులులో ఉన్న డికే రిజిష్టర్‌లో వాళ్ల పేర్లు లేకపోతే పరిహారం ఇవ్వాలిన అవసరం లేదని, పేర్లు ఉంటే పరిహారం ఇవ్వాలని ఆయన కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం కొరిశపాడు జగజ్జీవన్‌రావు కాలనీ వాసులు కలెక్టర్ కాన్వాయ్‌ను ఆపి తమ కాలనీకి తాగునీరు రావడం లేదని, నిధులు మంజూరైన రోడ్లు వేయలేదని, ఉపాధి డబ్బులు రెండు నెలలుగా రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులందరూ శనివారం ఉదయం కాలనీవాసులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిందిగా ఆయన ఆదేశించారు. చెరువు కింద ఉన్న పాత మాగాణి భూములకు 3 సంవత్సరాల పంట నష్టపరిహారం అందజేస్తామని, వాటిని తీసుకోవాలని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రెడ్డయ్య, ఈఈ భూషణబాబు, ఆర్‌డివో శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఉదయభాస్కర్, తహసిల్దార్ నయీమ్ అహ్మద్, సర్పంచ్ గొల్లా శ్రీనివాస్, సర్వేయర్ పరిశుద్ధరావు, వీఆర్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై

కదిలిన రెవెన్యూ యంత్రాంగం

- కనపర్తి భూ కుంభకోణంపై విచారణ షురూ!
- నేడు ఆర్డీవో విచారణ



నాగులుప్పలపాడు: కంచే చేను మేసిన చందంలా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ అధికారి ఆ భూములను అక్రమార్కులకు కట్టబెట్టారు. అఅధికారి హయాంలో జరిగిన భూ కుంభకోణాన్ని వెలికితీసే పనిలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైంది. కనపర్తి రెవెన్యూ పరిధిలో ఉన్న 1550 సర్వే నెంబర్లలో ఉన్న భూముల స్థితిగతులపై విచారణకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఈపాటికే ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. అదేవిధంగా గత తహసీల్దార్ రమణారావు హయాంలో వెబ్‌ల్యాండ్‌లో జరిగిన మార్పులు చేర్పులపై విచారణ చేపట్టనున్నారు. గ్రామం మొత్తంగా ఉన్న భూములు వివరాలు, అనుభవదారులు, సాగు చేస్తున్న స్థితిగతులను ప్రస్తుత తహసీల్దార్ జాయింట్ కలెక్టర్‌కు నివేదిక అందించనున్నారు.

కనపర్తి భూములపై కన్ను

కనపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు మండల రెవెన్యూ అధికారులకు ఆదాయవనరుగా మారాయి. సుమారు మూడువేల ఎకరాలకుపైగా ప్రభుత్వ భూములు ఇక్కడ ఉన్నాయి. గతంలో పనిచేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ఇష్టారాజ్యంగా చేపల చెరువుల యజమానులకు ప్రభుత్వ భూములును రాసిచ్చారు. దీతోపాటు పేదలకు ఇచ్చిన డీకే భూములును సైతం తక్కువ ధరకే విక్రయించేలా యంత్రాంగం నడిపిన దాఖలాలున్నాయి. 1970 నుండి మొన్నటివరకు సుమారు రెండువేల మందికి పైగా పేదలకు ఇచ్చిన డీకే పట్టా భూముల్లో నేడు అసలైన లబ్ధి దారులు లేరు. వాటన్నింటిని ఎప్పటికప్పుడు ఖాళీ భూములుగా చూపుతూ లాభసాటి వ్యాపారంగా మార్చుకుంటూ వస్తున్నారు. నాగులుప్పలపాడు మండల రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిదులు సంయుక్తంగా ప్రభుత్వ భూములు కాజేయటం పరిపాటిగా మారింది.

నేటి నుంచి ఆర్డీవో విచారణ

కనపర్తి భూములు పందేరంగా అమ్మిన అధికారి, భూములు కొనుగోలు చేసిన యజమానులపై శనివారం నుండి ఒంగోలు ఆర్‌డిఓ విచారణ చేపట్టనున్నారు. గతంలో 8మందికి ఈ వ్యవహారంలో పాత్ర ఉన్నప్పటి నోటీసులు పంపించిన సంబంధిత అధికారి ఎదుట విచారణకు హాజరుకాలేదు. తిరిగి వారికే రెండవసారి నోటీసులు అందించారు. విచారణకు అప్పటి తహసీల్దార్, ఆ గ్రామ ప్రజాప్రతినిధి, భూములు కొనుగోలు చేసిన యజమానులు హాజరు కావాల్సి ఉంది. ఈ నోటీసుకు కూడా స్పందించకుంటే వారిపైచర్యలకు ఉపక్రమించనున్నట్లు సమాచారం. కనపర్తి ప్రభుత్వ భూములను పలహారంగా పంచుకున్న రెవెన్యూ సిబ్బంది, ఈవ్యవహారంలో పాత్ర ఉన్నవారిపై నిష్పాక్షంగా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న బోరుబావులను పూడ్చివేయాలి

- సర్క్యులర్ జారీ చేసిన కలెక్టర్
- మూడు డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో నిరుపయోగంగా ఉన్న బోర్ల గుంటలను సత్వరమే పూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. ఆమేరకు శుక్రవారం రాత్రి ఆయన సర్క్యులర్ జారీ చేశారు. ఈనెల 17వతేదీన ఆంధ్రజ్యోతి మినీలో 'నోళ్ళు తెరిచిన బోర్లు' శీర్షికన కథనాలు ప్రచురితమయ్యాయి.

దీనిపై స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్ జిల్లాలో బోర్లు వేసి నీరు రాక నిరుపయోగంగా ఉన్న వాటిని గుర్తించి వాటిని పూడ్చే విదంగా చర్యలు తీసుకోవాలని సర్క్యులర్ జారీ చేశారు. ఒంగోలులో 1077 టోల్‌ఫ్రీతో పాటు మార్కాపురంలో 08586- 222008, కందుకూరులో 8886616080 నెంబర్లతో ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు, కందుకూరు, మార్కాపురం రెవెన్యూ డివిజన్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలోని అధికారులు ఆయా ప్రాంతాల్లో పరిశీలన చేసి నిరుపయోగంగా ఉన్న బోర్లను గుర్తించి పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆ సర్క్యులర్‌లో ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఉందన్నారు. ఆర్డీవోలు తహసీల్దార్లను సమన్వయం చేసుకొని వెంటనే బోర్లను పూడ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరోజుకారోజు ఆర్డీవోలు కలెక్టరేట్‌కు నివేదికలు పంపాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో ఆదేశాలు జారీ చేశారు.

పారదర్శకంగా ఎయిడెడ్ పోస్టుల భర్తీ: డీఈవో

ఒంగోలు విద్య: జిల్లాలోని ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఎయిడెడ్ పోస్టుల భర్తీ, పదోన్నతులు, అబ్జాప్షన్లు ప్రక్రియ పారధర్శంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ తెలిపారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు సంబంధిత ఉపవిద్యాధికారులు, మండల విద్యాధికారులు సరైన ప్రతిపాదనలను డీఈవో కార్యాలయానికి పంపితే నిబంధనల మేరకు తగుచర్యలు గైకొననున్నట్టు తెలిపారు. ఈ విషయంలో పాఠశాలల యాజమన్యాలు అభ్యర్థుల నుంచి సొమ్ము వసూలు చేసినా, ఏవిధైన ఆరోపణలు వచ్చినా సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ మొత్తం ప్రక్రియకు సంబంధించి డీఈవో కార్యాలయంలో ఎటువంటి సొమ్ము చెల్లించనవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మిమోసపోవద్దన్నారు. ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతుందని డీఈవో విజయభాస్కర్ తెలిపారు.

ట్రెజరీ డీడీ లక్ష్మీకుమారికి అభినందనలు

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా ట్రెజరీ శాఖలో విశిష్ట సేవలు అందించిన ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీకుమారి స్వాతంత్ర్య దిన వేడుకల్లో ప్రశంసాపత్రాన్ని అందుకోవడంతో ఆ శాఖ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక ట్రెజరీ కార్యాలయంలో ట్రెజరీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీ నరసింహం, జిల్లా అధ్యక్షుడు కనమాల రాజారావు, జిల్లా కార్యదర్శి పి. హనుమంతరావు, వీరభద్రయ్య, సింగయ్య, కె. శ్రీనివాసమూర్తి, జానీబాషా, రాజీవ్ విద్యామిషన్ ఏఎ్‌ఫవో రాజేశ్వరి పాల్గొన్నారు.

సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలి



నీటి కిట్‌లను పంపిణీ చేస్తున్న అధికారులు

ఒంగోలు రూరల్ : గ్రామ పంచాయతీల తాగునీటి కమిటీలు సురక్షితమైన నీటిని బాక్టీరియాలు ఉన్నది, లేనిది పరీక్ష సరఫరా చేయాలని ప్రపంచ బ్యాంక్ ప్రోక్యూర్‌మెంట్ స్పెషలిస్టు ఎం.శ్రీనివాసరావు చెప్పారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద గల మానవనరుల సమావేశం భవనంలో శుక్రవారం గ్రామ పంచాయతీలకు నీరు సరఫరా చేసే కమిటీలకు శిక్షణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ కమిటీలే తాగునీటిలో చేయాలన్నారు. బాక్టీరియా ఉన్న నీటిని క్లోరినేషన్ చేసిన తరువాత గంటన్నర తరువాత మాత్రమే సరఫరా చేయాలని చెప్పారు. కొత్తపట్నం మండలంలో ఆలూరు, రాజుపాలెం, మద్దిపాడు మండలంలో నేలటూరు, నాగులుప్పలపాడు మండలంలో కె.తక్కెళ్లపాడు, మద్దరాలముప్పాళ్ల ప్రపంచబ్యాంక్ సహకారంతో తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌చంద్ర, కొత్తపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జొన్నలగడ్డ కాలేషా, ఎన్విరాన్‌మెంట్ స్పెషలిస్టు కె.అనూరాధ, సీడీఎస్ పి.పుల్లయ్య, డీఆర్పీ జి. ప్రసాదు పాల్గొన్నారు. అనంతరం నీటి పరీక్ష కిట్‌లను పంపిణీ చేశారు.

ఘనంగా ఆర్టీసీ ఎన్ఎంయూ 50వ వ్యవస్థాపక దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎంయూ నేతలు

ఒంగోలు వ్యవసాయం : నేషనల్ మజ్దూర్ యూనియన్ ఏభై ఏళ్లుగా కార్మికుల సేవలో పునీతమైందని, నిత్యం కార్మికుల శ్రేయస్సు కోసమే పాటుపడిందని ఆ యూనియన్ రీజనల్ కార్యదర్శి శింగరాజు ప్రసాదరావు (ఎస్.పి.రావు) చెప్పారు. స్థానిక డిపో ఆవరణలో ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ 50వ వ్యవస్థాపక దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రీజనల్ అధ్యక్షుడు వై.ఎస్ ప్రసాదరావు అధ్యక్షత వహించారు. తొలుత ఎన్ఎంయూ వ్యవస్థాపకులు రామ్మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల కోసం ఎన్ఎంయూ చేసిన కృషిని నాయకులు పలువురు వివరించారు. కార్మికులకు కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిపో చైర్మన్, రీజియన్ జాయింట్ సెక్రటరీ బి.శివాజీ, డిపో కార్యదర్శి కె.ఎస్.వాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కరణం శివశంకర్, అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.వి.ఎస్.కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు రూరల్ : దళితులను గురించి హేళనగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఒంగోలు మండల వైసీపీ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య కోరారు. శుక్రవారం త్రోవగుంట వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు నావూరి ఉత్తమకుమార్, నావూరి అంజిబాబు, తొట్టెంపూడి యల్లమంద, తొమ్మిశివ పాల్గొన్నారు.

పదవి నుంచి తొలగించాలి

ఒంగోలు కలెక్టరేట్ : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని పదవి నుంచి తొలగించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు, జేడబ్ల్యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. విష్ణునాయక్‌లు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

సాక్షరభారతి కోఆర్డినేటర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

ఒంగోలు రూరల్ : తమకు గౌరవ వేతనం వెంటనే ఇవ్వాలని ఒంగోలు మండలంలోని 14 గ్రామాల్లో పని చేస్తున్న సాక్షర భారత కో ఆర్డినేటర్లు కోరారు. జనవరి నుంచి గౌరవవేతనం ఇవ్వలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

సాయిబాబా స్కూలులో ఆకుపచ్చ దినోత్సవం

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూలులో కిండర్ గార్డెన్ చిన్నారులతో ఆకుపచ్చ వర్ణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. చిన్నారులు ఆకుపచ్చ వర్ణ దుస్తులతో, ఆకుపచ్చ వర్ణ శోభితమైన బాబూజీ హాలు ప్రాంగణంలో సందడి చేశారు. ఆకుపచ్చ రంగు వస్తువులు, అక్షరాలు, అంకెలు, కూరగాయలు, రైలు తదితర పొడువు కథలను చెప్పడంలోనూ, బొమ్మలు గీసి రంగులు వేసే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కల్నల్ సీవీ రమణయ్య, పాఠశాల కరస్పాండెంట్ మేజర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనానికే సుదర్శన క్రియ



సుదర్శన ప్రక్రియపై శిక్షణ ఇస్తున్న క్రాంతి

ఒంగోలు కల్చరల్ : ఎటువంటి ఒత్తిళ్లు లేని ఆరోగ్యవంతమైన జీవనవిధానానికి సులభతరమైన మార్గమే సుదర్శన క్రియ అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో ఆర్డినేటర్ వై.క్రాంతి చెప్పారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ రూపకర్త శ్రీశ్రీ రవిశంకర్ శుక్రవారం వారం నుంచి దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన ఆనందోత్సవ్ హ్యాపీనెస్ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఒంగోలు గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తెరపై సుదర్శన క్రియ గురించి శ్రీశ్రీ రవిశంకర్ సందేశాన్ని ప్రదర్శించారు. కోఆర్డినేటర్ వై.క్రాంతి మాట్లాడుతూ సుదర్శన క్రియ ద్వారా హృదయస్పందన వేగం తగ్గి రక్తపోటు అదుపులో ఉంటుందని, మానసిక కుంగుబాటుతో బాధపడేవారిలో నెలరోజుల సుదర్శన క్రియ తర్వాత 75 శాతం వరకు ఫలితం కన్పిస్తుందని చెప్పారు. అంతేకాకుండా ఈ క్రియను ఆచరించటం ద్వారా 12 వారాలలో శరీరంలోని వ్యాధినిరోధక కణాల సంఖ్య పెరుగుతుందన్నారు.

ప్రముఖ వైద్యురాలు నల్లూరి సంధ్యారాణి మాట్లాడుతూ ఇటువంటి సహజసిద్ధమైన క్రియల ద్వారా శ్వాసకోశాల పనితీరు మెరుగుపడుతుందని చెప్పారు. కార్యక్రమాన్ని ఆడిటర్ రాజేంద్రప్రసాద్, జగన్మోహన్, గుర్రం మురళీధర్ పర్యవేక్షించారు.

మూడో రోజుకు చేరిన గ్రామీణ డాక్ సేవకుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

ఒంగోలు వ్యవసాయం : అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్‌లందరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరుకుంది. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల సాధన కోసం ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నామన్నారు. ఏడో వేతన సవరణ సందర్భంగా కమలేష్ చంద్ర కమిటీ పది నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. అసమంజసమైన, సాధ్యం కాని టార్గెట్స్ ఇచ్చి అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడీఎస్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు. పెన్షన్ సౌకర్యాన్ని జీడీఎస్‌లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస్‌కుమార్, సంఘ నాయకులు కె.బి. మీరావలి, అరుణ, శైలజ, రమాదేవి, ఎన్.బసవయ్య, సత్యనారాయణ, రఫీ, పూర్ణచంద్రరావు, రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు గ్యాస్‌కనెక్షన్లను వెంటనే తీసుకోవాలి



ప్రసంగిస్తున్న ఎంఈవో సాల్మన్

ఒంగోలు రూరల్ : ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు కావాల్సిన గ్యాస్ కనెక్షన్లను వెంటనే తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఈ.సాల్మన్ చెప్పారు. ఒంగోలు సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఒంగోలు నగరం, ఒంగోలు మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఈనెల 21, 22, 23తేదీల్లో టెలికాన్ఫరెన్స్‌లకు ప్రధానోపాధ్యాయులు తప్పక హాజరుకావాలని చెప్పారు. ఈ కార్యక్రమం ఒంగోలు నగరం, ఒంగోలు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాల పరిశీలన



పంచాయతీ కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు రూరల్ : సర్వేరెడ్డిపాలెంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గురించి ఉన్నతాధికారులకు తెలియపరుస్తామని డీఎల్పీవో సుమతికళ చెప్పారు. ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెంలో శిథిలావస్థకు చేరిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా మండలి భవనం, పాఠశాల వద్ద అసంపూర్తిగా మిగిలి ఉన్న వంటగదిని శుక్రవారం డీఎల్పీవో సుమతికళ పశువులకు తాగునీటికి నిర్మించిన తొట్టిని పరిశీలించారు. ఈ తొట్టిలో చేతిపంపు నుంచి నీరు సరఫరా కావడానికి మరమ్మతులు చేయించాలని డీఎల్పీవో సుమతికళ చెప్పారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఎ.బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ మక్కెన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో కళాశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలులో సెలవు రోజైన ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఐవో మనోహర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం సెలవు దినం కోసం నారాయణా మేహాజీ లోకండే అనే నాయకుడు ఏనిమిదేళ్ల పాటు బ్రిటీష్ వారితో పోరాడి ఆదివారాన్ని సెలవు దినంగా వచ్చేలా చేశాడని తెలిపారు. ప్రస్తుత వ్యవస్థ ఆదివారాన్ని కూడా వదలకుండా విద్యార్థులను చదువుల పేరుతో వదలడంలేదని, కొంత మంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ జిల్లా సంఘటనా కార్యదర్శి హనుమంతు, వినయ్, ప్రభుకుమార్, సంతోష్, మనికంఠ, నవీన్, రాజశేఖర్, సంతోష్, సాయితేజ, వాసు, సురేంద్ర, శ్రీకాంత్, అశోక్, సాయి, కరీమ్, షరీఫ్, నాగార్జున, శివ పాల్గొన్నారు.

సుబ్బ నరసయ్య కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం

ఒంగోలు కలెక్టరేట్ : ది ప్రకాశం జిల్లా టెలికాం ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీ సభ్యుడు ఎరిచర్ల సుబ్బ నరసయ్య మృతి చెందడంతో శుక్రవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సొసైటీ కార్యదర్శి గోను సామ్యూల్ మాట్లాడుతూ సొసైటీ సభ్యుడు చనిపోతే రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించాలని నిర్ణయించామన్నారు. సొసైటీ అధ్యక్షుడు ఉసురుపాటి అంకయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ప్రకాశం • గుంటూరు
29 ఆగస్టు 2017
అద్దంకి
అద్దంకి । మేదరమెట్ల । బల్లికురవ । పంగులూరు । సంతమాగులూరు

అన్ని పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్‌లు

బల్లికురవ: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల కుకింగ్ ఏజెన్సీల నిర్వాహణకు వంట గ్యాస్ కనెక్షన్లు అందిస్తామని ఎంఈవో బి.వీరరాఘవులు తెలిపారు. హెచ్ఎంలు తక్షణమే పాఠశాల గ్రాంట్ నుంచి గ్యాస్ ఏజెన్సీలకు డీడీలు తీసి సిలిండర్లను పొందాలన్నారు. పొగపొయ్యిలపై వంట చేస్తే విద్యార్థులకు ఆరోగ్య సంబంధిత సమస్యలు వస్తున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది తెలిపారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

- రోడ్డు వెడల్పు, సెంటర్ పార్కింగ్‌కు చర్యలు
- రూ. 8.10 లక్షలతో సైడ్ డ్రైన్‌ల నిర్మాణం


మెయిన్ రోడ్డులో పార్కింగ్‌కు కొలతలను పరిశీలిస్తున్న కమిషనర్, ఏఈ


సెంటర్ మార్కింగ్‌ను వేస్తున్న దృశ్యం

అద్దంకి : పట్టణంలోని మెయిన్ రోడ్డు(నగర పంచాయతీ కార్యాలయం రోడ్డు)లో ఆక్రమణల తొలగింపు తరువాత ఒక రూపు తెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెయిన్ రోడ్డులో 60 అడుగుల వెడల్పు ఉండేలా ఇప్పటికే మార్కింగ్ ఇవ్వగా శుక్రవారం సెంటర్ మార్కింగ్‌కు శ్రీకారం చుట్టారు. రోడ్డు మధ్యలో 6 అడుగుల వెడల్పుతో మార్కింగ్ ఇస్తున్నారు. మార్కింగ్ ప్రాంతంలో ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం కేటాయిస్తున్నారు. దీంతో షాపుల ముందు వాహనాలు అడ్డదిడ్డంగా నిలపకుండా ఉండే అవకాశం ఉంది. అదే సమయంలో పొట్టి శ్రీరాములు బొమ్మ నుంచి గీతా మందిరం రోడ్డు వరకు కొత్తగా సైడ్ డ్రైన్ నిర్మానానికి రూ. 5 లక్షలు, పాత పోస్టాఫీసు సెంటర్ (ఆంధ్రాబ్యాంక్ ఎదురు నుంచి) కొత్త పేటరోడ్డు వరకు రూ. 3.10 లక్షలతో కొత్తగా సైడ్ డ్రైన్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు.

సోమవారం నుంచి సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను మొదలుపెట్టనున్నట్టు కమిషనర్ నారాయణరావు తెలిపారు. అయితే రోడ్డు వెంబడి ఆక్రమణలు తొలగింపులు పూర్తయినప్పటికీ విద్యుత్ స్తంభాలు మార్పు పనులు ఇంకా ప్రారంభించకపోవడంతో ఆక్రమణల తొలగింపు ప్రయోజనాలు ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదు. విద్యుత్ శాఖ అధికారులు కూడా స్తంభాల మార్పు పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ఉచితంగా మోటార్లు

- విద్యుత్ డీఈ సత్యనారాయణ



మాట్లాడుతున్న డీఈ సత్యనారాయణ

మేదరమెట్ల : రైతులకు ఖర్చు లేకుండా విద్యుత్‌ను ఆదా చేసే మోటార్లను ప్రభుత్వమే అందిస్తుందని విద్యుత్ శాఖ డీఈ కేవీ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మేదరమెట్ల విద్యుత్ సబ్ స్టేషన్‌లో రైతులకు విద్యుత్ ఆదా చేసే మోటర్లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పాత మోటార్లను స్థానంలో ఇఇఎస్ఎల్ కంపెనీ కొత్త మోటార్లను బిగిస్తుందని తెలిపారు. పాత మోటార్లను అక్కడే పనికి రాకుండా చేస్తారని తెలిపారు. ప్రస్తుతం అద్దంకి సబ్ డివిజన్‌లో విద్యుత్‌ను ఆదా చేసే 900 వ్యవసాయ విద్యుత్ మోటార్లు మంజూరయ్యాయని తెలిపారు. దశల వారీగా వ్యవసాయ విద్యుత్ మోటార్లన్నీ మారుస్తామన్నారు. కొత్తగా బిగించే మోటర్లకు 5 సంవత్సరాల పాటు వారంటీ, ఆన్‌సైట్ గ్యారెంటీలు ఉంటాయన్నారు. కొత్తగా బిగించిన విద్యుత్ మోటారులో ఏదైనా సమస్య వస్తే 72 గంటల లోపు కొత్త మోటారు బిగిస్తారన్నారు. రైతులు సిమ్ కార్డులను మోటారుకు అనుసంధానం చేస్తే కరెంటు వచ్చినా పోయినా మెసేజ్ వస్తుందని. ఎక్కడ ఉన్నా ఫోన్ ద్వారానే మోటార్‌ను ఆపరేట్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈ దీపిక్ రెడ్డి, సబ్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎల్ఐలు పాల్గొన్నారు.

3వ విడత రుణమాఫీ సొమ్ము చెల్లించాలి

బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు చెల్లించాల్సిన 3వ విడత రుణమాఫీ సొమ్మును ఇవ్వాలని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన చెంచు గరటయ్య కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల వారీగా గ్రామ కమిటీలు ఏర్పాటుతో వైసీపీ బలోపేతం అవుతుందన్నారు. టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యిందని విమర్శించారు. సమావేశంలో చింతల పేరయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై ఆయిల్ ఇంజను

సంతమాగులూరు : సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో వరప్రసాద్ పేర్కొన్నారు. ఆయిల్ ఇంజన్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకూ రూ. 10 వేల సబ్సిడీతో వారు ఎంచుకున్న ఇంజన్లు అందిస్తామన్నారు.

ఇంగ్లీషు మీడియం కొనసాగించాలని రాస్తారోకో

- విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన
- ఎమ్మెల్యే హామీతో విరమణ


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సంతమాగులూరు : మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు మీడియాన్ని కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. శుక్రవారం ఉదయం వారు పాఠశాల వద్దకు చేరుకున్నారు. హెచ్ఎంతో చర్చించారు. ఆమె ఇచ్చిన వివరణకు సంతృప్తి చెందక కర్నూలు-గుంటూరు రాష్ట్రీయ రహదారిపై రాస్తారోకో చేశారు. మా హైస్కూలుకు ఇంగ్లీషు మీడియం కావాలని నినాదాలు చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా 2 కిలోమీటర్లు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ చిక్కుకున్న గుంటూరు జిల్లా టీడీపీ కన్వీనర్ చిట్టా బత్తిన చిట్టిబాబు రాస్తారోకో చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి వారితో మాట్లాడారు. వెంటనే ఎమ్మెల్యే రవికుమార్‌కు ఫోన్లో సమస్యను వివరించారు. స్పందించిన రవికుమార్ ఆందోళన చేస్తున్న వారితో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో డీఈవోని కలిసి హైస్కూలుకు ఇంగ్లీషు మీడియం తెప్పించే బాధ్యత తనదని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రాస్తారోకోతో ఇబ్బంది పడిన ప్రముఖులు..

వినుకొండలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుమారుడు వివాహ రిసెప్షన్ శుక్రవారం వినుకొండలో జరుగుతున్న నేపథ్యంలో పలువురు ప్రముఖులు రాస్తారోకోలో చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న సంతమాగులూరు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

వాటర్ షెడ్ పనులు ప్రజలకు ఉపయోగపడాలి

- అడిషినల్ పీడీ రమేష్‌బాబు


ప్రజావేదికలో సమీక్షిస్తున్న అడిషినల్ పీడీ రమేష్‌బాబు

బల్లికురవ : వాటర్ షెడ్ ద్వారా చేపడుతున్న పనులు ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలని డ్వామా వాటర్ షెడ్ అడిషినల్ పీడీ రమేష్‌బాబు సూచించారు. శుక్రవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో చెన్నుపల్లి మెగా వాటర్‌షెడ్‌కు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరిగింది. ఈ సందర్భంగా మెగా వాటర్‌షెడ్‌లో ఉన్న కొత్తపాలెం, నక్కబొక్కలపాడు, చెన్నుపల్లి, ముక్తేశ్వరం, మల్లాయపాలెం, కొండాయపాలెం గ్రామాలలో 2013-2017 సంవత్సరాల్లో చేపట్టిన 517 పనులకు సంబంధించిన వివరాలను తనిఖీ బృందాలు గ్రామాల వారీగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా అడిషినల్ పీడీ రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు మెయింటినెన్స్ లేవని, క్షేత్ర స్థాయి సిబ్బంది వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కొన్ని గ్రామాల్లో ఫారంపాండ్స్ బిల్లులు కాగానే వాటిని పూడ్చి వేస్తున్నారని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాటర్ షెడ్ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయం పనిముట్లు అమ్మడం నేరమన్నారు. వాటర్ షెడ్‌కి ఇవ్వాల్సిన సొమ్మును రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. చెన్నుపల్లి గ్రామంలో కమిటీ చైర్మన్‌కు తెలియకుండానే కొన్ని వర్కులు చేసి నిధులు స్వాహా చేశారని గొట్టిపాటి శంకర్ ఏపీడీకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో జరిగిన అన్ని పనులకు సంబంధించి విచారణ జరపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్టూరు నీటి యాజమాన్య పీవో సుశ్మిత ఎస్ఆర్‌పీ వెంకయ్య వెలుగు ఏపీఎం సుబ్బారావు, డీఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రేణుకమ్మ కొలుపులు

సంతమాగులూరు : మండలంలోని కొప్పరం గ్రామంలో ఐదురోజులుగా రేణుకమ్మ కొలుపులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి రోజుకో దేవతామూర్తుల అలంకరణ చేశారు. శుక్రవారం కొలుపులు ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భారీ అన్నదానం నిర్వహించారు.

విద్యుత్ మోటార్ల వినియోగంపై

రైతులకు అవగాహన

పంగులూరు : మండలంలోని ముప్పవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఇఇఎస్ఎల్ కంపెనీ అందజేయనున్న నూతన విద్యుత్ మోటర్ల వినియోగం పట్ల రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. విద్యుత్ ఏఈ ఏవీబీ బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అద్దంకి ఏడీఈ శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ పంపు సెట్లలో విద్యుత్ వినియోగంలో ఇఇఎస్ఎల్ కంపెనీ అందజేసే మోటారు సెట్లు రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. పాత మోటార్లు స్వీకరించి వాటి స్థానంలో 5 హార్స్‌పవర్ కొత్త మోటర్లు కంపెనీ వారు రైతులకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఐదుళ్ల గ్యారంటీతో పాటు నూతన సాంకేతికతతో సెల్ ఫోన్ ద్వారా మోటారు ఆపరేట్ చేసుకునే సౌకర్యం, విద్యుత్ వినియోగంలో కలిగే పొదుపు రైతులకు లాభం చేకూరుస్తాయన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి కె.రామేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

12 మందికి ఎల్‌వోసీల మంజూరు

అద్దంకి : నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న 12 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ముందస్తు వైద్యం కోసం ఎల్‌వోసీలు మంజూరైనట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. శంకవరప్పాడుకు చెందిన కొమ్మాలపాటి రమణమ్మకు రూ. 60,000, పరిటాలవారిపాలెంకు చెందిన కొల్లిపర పాండు రంగారావుకు రూ. 2 లక్షలు, మామిళ్లపల్లికి చెందిన కొండేటి శ్రీనివాసరావుకు రూ. 1,20,000, ధేనువకొండకు చెందిన పల్లపు అంకమ్మకు రూ. 30,000, రావినూతలకు చెందిన కొండ్రు రుక్మిణమ్మకు రూ. 3 లక్షలు, కలవకూరుకు చెందిన కుంచాల పోతు రాజుకు రూ. 3.5 లక్షలు, అలవలపాడుకు చెందిన షేక్ జుబేదాకు రూ. 3.20 లక్షలు, అద్దంకిలోని కాకానిపాలెంకు చెందిన ధూళిపాళ్ల శివలీలకు రూ. 3 లక్షలు ధర్మవరంకు చెందిన తన్నా శ్రీరామాంజనేయులుకు రూ. 3.20 లక్షలు, శంకవరప్పాడుకు చెందిన కోట వెంకట సుబ్బులుకు రూ. 3 లక్షలు పసుమర్తిపాలెంకు చెందిన ఇక్కుర్తి శ్రీనివాసరావుకు రూ. 4 లక్షలు, ద్రైవాలరాయురుకు చెందిన మద్దినేని శ్రీలక్ష్మికి రూ. 3 లక్షలు మంజూరైనట్లు వివరించారు.

సినిమాలు •

అద్దంకి

వీఎన్ఎస్	- నేనే రాజు నేనే మంత్రి
మినీ వీఎన్ఎస్	- లై
కళామందిర్	- జయ జానకి నాయక
శ్రీరామ	- ఆనందో బ్రహ్మ

మేదరమెట్ల

నారాయణ	
చిత్రాలయ	- జయ జానకీ నాయక

రేపు వ్యాసరచన పోటీలు

చీరాల రూరల్ : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 147వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక శారదామందిరంలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రకాశం పంతులు జీవిత చరిత్ర అనే అంశంపై 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు ఈ నెల 23న బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

ప్రతి ఇంటికీ.. జియో ట్యాగింగ్

- సమాచారం నమోదు చేస్తున్న అధికారులు
- తగిన సిబ్బంది లేక ఇబ్బందులు

వేటపాలెం : పుస్తకం ద్వారా నమోదు ప్రక్రియకు చరమగీతం పాడుతూ అంతా ఆన్‌లైన్‌లోనే అధికారిక ప్రక్రియలు కొనసాగాలనే లక్ష్యంతో మండల అధికారులు ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం మండలంలో పంచాయతీలు వారీగా ప్రతి ఇంటినీ జీపీఆర్ఎస్ ద్వారా జియో ట్యాగింగ్‌లో నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో ఎనిమిది వేలకుపైగా గృహాలున్నాయి. వీటిలో ప్రస్తుతం కేవలం 400 మాత్రమే జియో ట్యాగింగ్‌లో నమోదు చేశారు. మిగిలిన వాటిని పొందు పరచాల్సి ఉంది. అయితే వీటిని నమోదు చేయడానికి తగినంత సిబ్బంది లేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులకు అప్పగించినా వారుకూడా తగినంత మంది లేక పోవడంతో ఈ పక్రియ నత్తనడకన సాగుతోంది.

ఇంటి పన్నులకు...

జియో ట్యాగింగ్ వల్ల ఇంటి యజమాని పేరు, ఇల్లు డాబా, పూరిల్లా అనే విషయాలు కూడా స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ఏ ప్రాంతంలో ఇల్లు ఉందనే విషయం ఖచ్చితంగా తెలుస్తోంది. అదే విధంగా ఏ ఇంటికి ఎంత పన్ను కడుతున్నది కూడా తెలిసిపోతుంది. ఈ ప్రక్రియ అంతా జియో టాగింగ్ ద్వారా ఆన్‌లైన్ చేయడం వల్ల పన్నుల రూపంలో ఎంత ఆదాయం వస్తుందనే విషయంలో కూడా స్పష్టత వస్తుంది. ఈ విధానం ద్వారా ఆదాయం మరింత పెరిగేందుకు అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.



ఇంటి వివరాలు జియో ట్యాగింగ్‌లో నమోదుచేస్తున్న పంచాయతీ సిబ్బంది

పారదర్శకత కోసమే...

వివరాలు పారదర్శంగా ఉండాలనే ఉద్దేశంతో పాటు ఇంటి పన్నులు కూడా ఆన్‌లైన్‌లో కట్టించుకునే విధంగా జియో ట్యాగింగ్‌లో ప్రతి ఇంటిని నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే ఈ ప్రకియను నెట్టుకొస్తున్నాం. డిగ్రీ పూర్తి చేసి స్మార్ట్ ఫోన్‌పై పూర్తి అవగాహన ఉన్న వారిని తీసుకుని ట్యాగింగ్ చేయడానికి తగిన చర్యలు తీసుకొంటున్నాం. ఈ విధానం వల్ల ఇంటి పన్నులు వసూళ్లలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదు.



- సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డీ, వేటపాలెం

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

చీరాల అర్బన్ : దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించారని నిరసన తెలుపుతూ శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక విజయ్‌నగర్‌కాలనీలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. దళితులను అవమాని స్తూ మాట్లాడిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించి, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేసి, దళితులకు టీడీపీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలన్నారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని నా యకులు హెచ్చరించారు. కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా కార్యదర్శి వైజీ.సురేష్‌కుమార్, దుడ్డు భాస్కరరావు, గొర్రెపాటి రవికుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బి.లక్ష్మీనరసయ్యమాదిగ, ఎన్.మురళి, ఏ.స్టాలిన్, కె.శ్యాంసన్, డి.లూక య్య, జోసెఫ్, ప్రకాష్, మోషే, సదానందరావు, కృపారావు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు అవార్డు

చీరాల : చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలో ఆగష్టు 15న జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో వారికి ఉత్తమ కంటిన్‌జెంట్ యూనిట్‌గా అవార్డును యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్లును కళాశాలల సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్ అభినందించారు. జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎన్‌సీసీ యూనిట్ ఉన్న కళాశాల తమదే కావడం హర్షనీయమన్నారు. తమ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు పలు సందర్భాల్లో సేవా, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమదైన శైలిలో అందరికీ ఆదర్శంగా ఉండటం గర్వకారణమన్నారు. కళాశాల ఎన్‌సీసీ యూనిట్ ప్రతినిధి శ్రీధర్ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి 24 మంది క్యాడెట్లు మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొని అవార్డు సాధించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ కమాలుద్ధీన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు బ్రాహ్మణ సంఘ సమావేశం

చీరాల రూరల్ : బ్రాహ్మణ సంఘ సమావేశం ఆదివారం ఉదయం 10.30 గంటలకు స్థానిక శారదా మందిరంలో నిర్వహించనున్నట్లు చీరాల బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు అన్నంరాజు సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి బ్రాహ్మణ సోదరులంతా హాజరుకావాలని కోరారు.

సినిమాలు

చీరాల

మోహన్	- జయ జానకి నాయక
సంగం	- లై
సాయిప్యాలెస్	- నక్షత్రం
శాంతి	- నేనే రాజు నేనే మంత్రి

తల్లిని మించిన దైవం లేదు

చీరాల అర్బన్ : ప్రపంచంలో తల్లికి మించిన దైవం లేదని, తల్లిదండ్రులను గౌరవిస్తే జన్మచరితార్థమవుతుందని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, చీరాల వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా బాలికోన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ చీరాల క్షీరపురి వారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అమ్మకు పాదాభివందనం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడారు. బాలికల సంరక్షణకు చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వారికి రక్షణగా ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. బాలికలు ఏ విషయంలోనూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందిపెట్టినా, ఇతర సమస్యలున్నా పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని, సమస్యవస్తే నిర్భయంగా తెలియజేయాలన్నారు. తల్లులకు వారి పిల్లలు కాళ్లు కడిగి పాదాభివందనం చేశారు. ఈ



అమ్మకు పాదాభివందనం కార్యక్రమంలో కమిషనర్, సీఐ,

సందర్భంగా దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ చీరాల క్షీరపురి అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వెంకటేశ్వర్లు, టి.రమేష్‌కుమార్, చక్కా చెన్నకేశవులు, స్కూల్ హెచ్‌ఎం పి.వెంకటేశ్వర బాబు, మురళీకృష్ణ, పి.భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

మూడో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

చీరాల అర్బన్ : డిమాండ్ల సాధనకై ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ప్రకాశం డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరుకుంది. చీరాల ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో నిరసన తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టు అమలు పరచాలని, జీతభత్యాలను పెంచాలని, కోర్టు తీర్పును అనుసరించి జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని, రెగ్యులరైజ్ చేయాలని, టార్గెట్ల ఒత్తిడి తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ చీరాల సబ్‌డివిజన్ నాయకులు టి.రమేష్‌బాబు, రమణమూర్తి, రామాంజనేయులు, ప్రసాద్, శ్రీను, మీరాఖాన్, మోహన్‌రావు, ఏడుకొండలు, మధు, అంకయ్య, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ఎన్ఎంయూ లక్ష్యం

చీరాల అర్బన్ : నేషనల్ మజ్దూర్ యూనియన్ స్థాపించిన నాటి నుంచి ఆర్టీసీ కార్మికులు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తూనే ఉందని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్‌యూనియన్ చీరాల డిపో సెక్రటరీ తులసి శ్రీనివాసరావు అన్నారు. ఎన్ఎంయూ స్థాపించి 50సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీనియర్ నాయకులు పి.దయబాబు అధ్యక్షతన గేట్‌మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎంయూ వ్యవస్థాపకుడు రామ్మోహన్‌రావు సేవలను ప్రశంసిస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని యూనియన్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో చినగంజాం శ్రీను, ప్రవీణ్, ఆంజనేయులు, సాంబయ్య, రవి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎంయూ నాయకులు

పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్ తప్పనిసరి

చీరాల అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తప్పనిసరిగా సబ్సిడీపై అందించే గ్యాస్ కనెక్షన్‌ను తీసుకోవాలని ఎంఈవో లక్ష్మీనారాయణ ఆదేశించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం పాఠశాల కాంప్లెక్స్‌ల చైర్మన్లు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సమీక్షించి, సూచనలు చేశారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు కె.వీరాంజనేయులు, ఆర్‌వీరమణ, బి.బద్రిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ మాదవీలత

వేటపాలెం : మండలంలోని ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి జాతాలు సిద్ధం చేయాలని డిప్యూటీ తహసీల్దార్ మాదవీలత ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు కొత్తగా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ 419 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వీరిలో 230 మంది అర్హులుగా గుర్తించినట్టు చెప్పారు. అర్హుల జాబితాలతో గ్రామాలకు వెల్లి వారి దరఖాస్తులు పునఃపరిశీలించాలని సూచించారు.

ఉత్తమ ఉద్యోగులకు సత్కారం

ముండ్లమూరు : ఉత్తమ పురస్కారాలు అందుకున్న మండల అధికారులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. మండలంలో ఆరుగురు ఉద్యోగులకు పురస్కారాలు రావడం అభినందనీయమని ఎంపీపీ మందలపు వెంకట్రావు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, ఈవోపీఆర్డీ చూడామణి, భీమవరం పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఏపీవో కె. నాగేశ్వరరావు, టైపిస్ట్ రవిప్రసాద్, ఐఆర్‌టీ ఉపాధ్యాయుడు ఫిలిప్‌రెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు, తహసీల్దార్ బి. గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటలకు గండ్లు

దర్శి : గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి చందలూరు వాగులో నిర్మించిన నీటికుంటలు తెగిపోయాయి. పడమర వాగులో నీరు నిల్వచేసేందుకు వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో వాటిని నిర్మించారు. భారీవర్షం కురవడంతో మూడు కుంటలు తెగిపోయాయి.కట్టలు తెగిపోవడంతో నీరు వాగు ద్వారా ప్రవహించి మూసీనదిలోనికి చేరింది. పనులు పటిష్ఠంగా చేపట్టకపోవడంతోనే నిర్మించిన ఏడాదికే అవి తెగిపోయాయని తెలుస్తోంది. దీనిపై వాటర్ షెడ్ పీవో రాజశేఖర్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా నీటికుంటలను నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మించామని చెప్పారు. భారీవర్షాల ప్రభావంతో ఎగువ ప్రాంతం నుంచి అధికనీరు రావడంతో కట్టలు తెగిపోయాయని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చుతామని ఆయన చెప్పారు.



కుంటలు తెగడంతో వృథా అవుతున్న సాగునీరు

ఇంటర్వ్యూ



తాళ్లూరి జీవరత్నం, వెలుగు ఏపీఎం, తాళ్లూరు

స్వయం సహాయక సంఘాలకు చేయూత

ప్రశ్న : మండల పరిధిలో ఎన్ని స్వయం సహాయక గ్రూపులు ఉన్నాయి?

జవాబు : 16 పంచాయతీల్లో 928 గ్రూపులు ఉన్నాయి.

ప్రశ్న : 2017-18 ఏడాది ఏ మేరకు రుణాలు అందజేశారు?

జవాబు : 2017-18 ఏడాది పలు సంఘాలకు రూ15లక్షల 99వేల రుణాలు ఇవ్వాలని నిర్ణయించగా, ఇంత వరకూ 5కోట్ల రూపాయలను పంపిణీ చేశాం.

ప్రశ్న : చంద్రన్న బీమా వల్ల కలిగే ఫలితాలు ఏమిటి ?

జవాబు : నిరుపేదలకు ఛంద్రన్న బీమా వరం. అసంఘటిత కార్మికుల పేర్లన్నింటినీ ఇప్పటికే నమోదు చేశాం. వారికి ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబాన్ని ఈ పథకం ద్వారా ఆదుకోడానికి అవకాశం ఉంటుంది.

ప్రశ్న : వెలుగు సంస్థ లక్ష్యాలు ఏమిటి ?

జవాబు : ఉద్యాన వనాలు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, ఎవెన్యూ ప్లాంటేషన్ తదితర కార్యక్రమాలను చేపడతున్నాం.

- తాళ్లూరు



నంద్యాలలో మంత్రి శిద్దాతో పాటు ప్రచారం చేస్తున్న తాళ్లూరు నేతలు

నంద్యాలలో తాళ్లూరు నేతల ప్రచారం

తాళ్లూరు : నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావుతోపాటు తాళ్లూరు మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు. శుక్రవారం వారు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు షేక్ పెదకాలేషావలి నంద్యాలలో మాట్లాడుతూ, ముస్లింలంతా టీడీపీ వైపే ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు పిన్నిక రమేష్, ముస్లిం మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు షేక్ కాశీంసైదా తదితరులు ఉన్నారు.

బోరుబావి పూడ్చివేత



బోరుబావిని రాళ్లతో పూడ్చివేస్తున్న కాలనీ వాసులు

కురిచేడు : నాంచాపురంలో ఎస్సీ కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరు బావిని శుక్రవారం పూడ్చివేశారు. గతంలో ఓ రైతు బోరు వేయించగా నీరు పడకపోవడంతో దానిని వదిలి వేశాడు. అందులోపడి ఓ పాము, కుందేలు చనిపోవడంతో స్పందించిన కాలనీ వాసులు వెంటనే రాళ్ల మట్టి వేసి బోరుబావిని పూడ్చివేశారు.

ఉపాధి పనుల పరిశీలన

తాళ్లూరు : తూర్పుగంగవరం, సోమవరప్పాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో సానికొమ్ము సత్యం శుక్రవారం పరిశీలించారు. కూలీలకు కూలిగిట్టుబాటు అవుతుందా లేదా అని ఆరా తీశారు. పనికి వచ్చే వారికే తప్పకుండా హజరు వేయాలని క్షేత్ర స్థాయి అధికారికి సూచించారు. పనులకు వెళ్లినా, బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింక్ కాకపోవడంతో గత కొంత కాలంగా బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని కూలలు వివరించగా, సకాలంలో బిల్లులు అందిస్తామని చెప్పారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

వనితా కార్డు ఎంతో మేలు

ముండ్లమూరు : ఆర్టీసీ కల్పిస్తున్న వనిత ఫ్యామిలీ కార్డును సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజర్ రామమోహన్‌రావు సూచించారు. ముండ్లమూరులో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు గల ఐదుగురు సభ్యుల గల కుటుంబానికి వనిత ఫ్యామిలీ కార్డును అందజేస్తామన్నారు. దీనివల్ల లక్ష రూపాయల బీమాను వర్తిం పజేస్తామన్నారు.సమావేశంలో ఎంపీడీఓ వెంకటరెడ్డి, తహసీల్దార్ గంగాధరరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ముండ్లమూరులో వర్షం

ముండ్లమూరు : మండలంలోని శుక్రవారం మోస్తారు వర్షం కురిసింది. పులిపాడు, రెడ్డినగర్, కెల్లంపల్లి, వేముల, పసుపుగల్లు, ముండ్లమూరు, మారెళ్ళ, భీమ వరం, ఈదరలో వర్షం కురవడంతో కంది, జొన్న, సజ్జ, మినుము పైర్లకు మేలు చేకూరినట్టు అయ్యింది.

క్షతగాత్రులకు ఆర్థిక సాయం

తాళ్లూరు : క్షతగాత్రులకు మండల తెలుగుయువత అధ్యక్షుడే మేడగం చంద్రశేఖరరెడ్డి, తాళ్లూరు గ్రామపార్టీ అధ్యక్షుడు తూము శివ నాగిరెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన కొత్తపల్లి నాగార్జున, కొత్తపల్లిప్రశాంత్, కొత్తపల్లి వేణు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు మంత్రి శిద్దారాఘ వరావు సహకారంతో ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ 15 వేలలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బాధంవెంకట్రామిరెడ్డి,(పంతులు) బిజ్జం అంజిరెడ్డి, మారం అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు 20న సన్మానం

బేస్తవారపేట : మండలంలోని మోక్షగుండం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, సైయింట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ బోధనపు వెంకట మోహన్‌రెడ్డికి స్వగ్రామంలో గ్రామ పెద్దలు ఈ నెల 20న సన్మానిం చనున్నారు. మోహన్‌రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధికి రూ.25 లక్షలు, ఆర్‌వో ప్లాంట్లు, బోరు పైప్‌లైన్‌కు రూ. 13 లక్షలు అంద జేశారు. ప్రభుత్వం నుంచి కూడా నిధులు మంజూరు చేయించి, గ్రామం లో రోడ్లు, ట్యాంక్‌లు నిర్మించారు. ఈ సేవలకు కృతజ్ఞతగా ఆయనను ఘనంగా సత్కరించనున్నట్లు గ్రామ స్థుడు తిరుపతిరెడ్డి తెలిపారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	ఫిదా
శ్రీనివాస	లై
శివశంకర్	జయ జానికి నాయక
భాస్కర్	నేనే రాజు నేనే మంత్రి



బదిలీ టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

బదిలీ టీచర్లకు సన్మానం

కురిచేడు : పడమరవీరాయపాలెం ప్రాథమికోన్నత పాఠశాల నుంచి వేరే ప్రాంతానికి బదిలీ అయిన నలుగురు ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వస్రాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదన్నారు. యు ప్రసన్నాంజనేయులు, బొల్లి కొండయ్య, టి శ్రీనివాసరావు, కె జ్యోతిని ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం పచ్చా పూర్ణచంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి సూర్యనారాయణ, షేక్ ఖాదర్ వలి, ఆర్ సుబ్బారావు, ఆర్ కొండానాయక్, ఎన్ సంధ్యారాణి, పుష్పలత, చంద్రిక, ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ గణపర్తి తిరుపతయ్య, విద్యా కమిటీ చైర్మన్ గణపర్తి మునెయ్య, పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీపూజలు



వాసవీ ఆలయంలో లక్ష్మీ పూజ చేస్తున్న మహిళలు

కురిచేడు : శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వాసవీ ఆలయంలో మహిళలు కుంకుమ పూజ, లక్ష్మీ పూజ చేశారు. ఆలయ అర్చకులు నారాయణం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నంద్యాలలో 'మర్రెడ్డి' ప్రచారం



మంత్రి శిద్దాతో కలిసి ప్రచారం చేస్తున్న శ్రీనివాసరెడ్డి

ముండ్లమూరు : నంద్యాల టీడీపీ అభ్యర్థి తరఫున రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావుతో కలసి మండల టీడీపీ నాయకుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఆయన మంత్రితో కలిసి పలు వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మంత్రి వెంట మండలంలోని పలు గ్రామాల నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

ముండ్లమూరు : ప్రభుత్వం పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఆయన హెచ్ఎంలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 67 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేయడానికి రంగం సిద్ధం చేసినట్టు చెప్పారు. ఒక్కొక్క గ్యాస్ కనెక్షన్ రూ.4,061లు చొప్పున గ్యాస్ కంపెనీకి చెక్కు లేదా నగదు రూపంలో అందజేయాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, అక్బర్‌ఖాన్, వెంకటేశ్వర్లు, వసంతకుమారి, షేక్‌మస్తాన్‌వలి పాల్గొన్నారు.

సమన్వయంతోనే ప్రగతి

ముండ్లమూరు మండల సమావేశంలో ఎంపీపీ వెంకట్రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట్రావు

ముండ్లమూరు : అన్ని శాఖల అధికారులు సమన్వయంగా వ్యవహరిస్తేనే మండలం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఎంపీపీ మందలపు వెంకట్రావు అన్నారు. ఎంపీపీ మందలపు వెంకట్రావు అధ్యక్షతన మండల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు.జెడ్పీటీసీ కొక్కెర నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఏవో శ్రీధర్ మాట్లాడుత మండలంలో రైతురథం పథకానికి 31 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని, జిల్లా ఇంచార్జ్ మంత్రి అర్హులను ఎంపిక చేస్తారని చెప్పారు తహసీల్దార్ బి. గంగాధరరావు మాట్లాడుతూ మండలంలో 30 రేషన్‌షాపులు ఉన్నాయని చెప్పారు. వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ చంద్రన్న బీమా యోజన పథకం గడువు అక్టోబర్ 2తో ముగియను న్నందున సభ్యత్వం ఉన్నవారంతా తిరిగి రెన్యువల్ చేయించుకోనేలా సూచించారు. సమావేశంలో డాక్టర్ పురుషోత్తంరాజు, హౌసింగ్ ఏఈ రవిశంకర్, ఏపీవో నాగేశ్వరరావు, ఈవోఆర్డీ చూడామణి పాల్గొన్నారు.



ప్రభాకర్‌బాబును సన్మానిస్తున్న ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు నాగరాజు తదితరులు

ప్రభాకర్ సేవలు స్ఫూర్తిదాయకం

ముండ్లమూరు : మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ బి. ప్రభాకర్‌బాబు సేవలు స్ఫూర్తిదాయకమని జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు, ఎంపీపీ మందలపు వెంకట్రావు పేర్కొన్నారు. ఉలవపాడు ఎంపీడీవోగా నియమితులైన ఆయన్ని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మందలపు వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు మాట్లాడుతూ ప్రభాకర్‌బాబు అంకితభావానికి ప్రతిరూపమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి, తహసీల్దార్ బి. గంగాధరరావు, ఈవోఆర్డీ బీ చూడామణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఏ హనుమాన్‌బాబు,పశువైద్యాధికారి పురుషోత్తంరాజు, ఏపీఎం జ్యోతిప్రసాద్‌బాబు పాల్గొన్నారు.



గుండ్లకమ్మ లో చేరిన వరద నీరు

గుండ్లకమ్మకు జలకళ

ముండ్లమూరు : గత వారం రోజుల నుంచి విరివిగా వర్షాలు కురవడంతో గుండ్లకమ్మ నదిలో వరద నీరు వచ్చి చేరింది. గత మూడేళ్ళ నుండి వర్షాలు లేకపోవడంతో గుండ్లకమ్మ ఎడారిగా తయారైంది. తాజా వర్షాలతో మారెళ్ళ, జమ్మలమడక, తూర్పు కంభంపాడు, మక్కెనవారిపాలెం గ్రామాలకు తాగునీటి సమస్య తీరనున్నది. అలాగే భూగర్భజలాలు మరింత మెరుగుపడే సూచనలు కనిపిస్తున్నాయి. గుండ్లకమ్మ నదిపై ఇటీవల నిర్మించిన ఎత్తిపోతల పథకాలు కూడా వినియోగంలోకి రానున్నాయని రైతులు తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సూక్ష్మ పోషకాలు అందించండి

పత్తిపైరును పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



పత్తి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

దర్శి : పత్తి పైరుకు సూక్ష్మపోషకాలు తప్పనిసరిగా అందించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పి. వినయ్‌లక్ష్మి సూచించారు. బండివెలిగండ్ల, ఎర్ర ఓబనపల్లిలో పత్తిపైరును శాస్త్రవేత్తలు వినయ్‌లక్ష్మి, శ్రావణి, రవి పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భూమిలో సూక్ష్మపోషకాలు లోపిస్తే ఆ ప్రభావం పైరులో కనిపిస్తోందన్నారు.సూక్ష్మపోషకాలులోపించిన మొక్కల ఆకులు ఎరువు రంగుగా మారి క్రమేపి ఎండిపోతాయన్నారు. సూక్ష్మధాతు లోపాల నివారణకు ఆగ్రోమీన్ మాక్స్ 5 గ్రాముల చొప్పున లీటర్ నీటిలో కలపి పిచికారి చేయాలని కోరారు. పత్తిపైరు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా మెగ్నిషియం సల్ఫేట్ 10గ్రాములు మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు. ఆకులు తెల్లగా మారితే జింక్ ధాతు లోపంగా గుర్తించి జింక్ సల్ఫేట్ 2గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని వివరించారు. రైతులు ఈ సూచనలు పాటించి అధికదిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పెద్దన్నపాలెంలో కూలిన చెట్టు



పెద్దన్నపాలెంలో రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు

దొనకొండ : పెద్దన్నపాలెం గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీ చెట్టు కూలిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు భూమి కుంగిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒంగోలు వెళ్లే ప్రధాన రహదారి మధ్య ఈ దుస్థితి నెలకొనడంతో వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దొనకొండ నుండి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రహదారంతా గోతులమయమైంది. అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

దొనకొండలో పోస్టల్ ఉద్యోగుల సమ్మె



దొనకొండలో సమ్మె చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

దొనకొండ : తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. స్థానిక సబ్ పోస్టాఫీస్ వద్ద వారు ఆందోళన చేశారు. 7వ వేతన సంఘాన్ని వెంటనే అమలు చేయాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు శ్రీధర్, మస్తాన్, గణేష్, రాజేష్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలపై దృష్టి

వీఆర్వోలకు తహసీల్దార్ గంగాధరరావు సూచన

ముండ్లమూరు : పెండింగ్ సమస్యలను తక్షణం పరిష్కారించాలని తహసీల్దార్ బి. గంగాధరరావు వీఆర్వోలను ఆదేశించారు. తన కార్యాల యంలో శుక్రవారం ఆయన వారితో సమావేశమయ్యారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్య లను గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని సూచిం చారు. పదే పదే కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని సూచించారు. ఇళ్ల లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయాలని నిర్దేశించారు. అల్ప పీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున గ్రామీణులకు వీఆర్వోలు అందు బాటులో ఉంటాలన్నారు. నీరుపడని బోరు బావులను తక్షణం పూడ్చివేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కె. రవికుమార్, వీఆర్వోలు బి. గురవయ్య, శేషగిరిరావు, సరోజిని కోటయ్య పాల్గొన్నారు.

పైర్లకు జీవ కళ



పత్తి పైరులో నిలచిన వర్షపు నీరు

దొనకొండ : విరివిగా వర్షాలు కురవడంతో పైర్లు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఖరీఫ్ ప్రారంభ సమయంలో కొద్దిగా వర్షాలు కురవటంతో పలు గ్రామాల్లో కొందరు రైతులు పంటలను సాగుచేశారు. కాగా, జూన్, జులై నెలల్లో మండలంలో తక్కువ వర్షపాతం నమోదైంది. ఆగస్టు మొదటి వారం నుంచి కురుస్తున్న వర్షాలతో పైర్లకు జీవం పోసినట్టు అయ్యింది. మరికొందరు విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారు.

22న గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల గిరిజన కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఈ నెల 22వ తేదీన దోర్నాలలోని సంఘ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి దేవండ్ల బాలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ఎస్టీ డైరెక్టర్ స్థానాలకు చేతులు ఎత్తే పద్ధతిన ఎన్నుకుంటారని చెప్పారు. సంఘ మహాజన సభ 22వ తేదీ ఉదయం 11 గంటలకు దోర్నాలలో నిర్వహిస్తారని తెలిపారు.

నామినేషన్లు అదే రోజు స్వీకరిస్తారని, పరిశీలన అనంతరం ఉప సంహరణ కూడా జరుగుతుందన్నారు. పోలింగ్ కూడా అదే రోజు జరుగుతుందన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన గుడ్లూరు విద్యార్థులు

గుడ్లూరు: స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి 9.5 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన చెమిడితపాడు గ్రామానికి చెందిన కాపులూరి శ్రావణి అనే విద్యార్థినీ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోగా రెండో విడత జాబితాలో శ్రావణి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు మాల్యాద్రి, సామ్రాజ్యం హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలి

● **ఎమ్మెల్యే పోతుల రామారావు**

వలేటివారిపాలెం: గ్రామాలలోని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు తెలిపారు. మండలంలోని శాఖవరం, కొండసముద్రం, కూనిపాలెం, నేకునాంపురం గ్రామాలలో ఎమ్మెల్యే రామారావు శుక్రవారం పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గొర్రెలు దాహర్తి తీర్చేందుకు నీటితొట్లెల నిర్మించి ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయాలని వాటర్‌షెడ్ పంచాయతీ అధికారులకు ఎమ్మెల్యే రామారావు సూచించారు. గొర్రెల సొసైటీ ఏర్పాటు చేసుకున్న వారికి బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగుచ ర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రవేటు పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి హైస్కూలును ఎత్తివేయకుండా నిలబెట్టాలన్నారు.



శాఖవరంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రతి రైతు తమ పొలంలో ఫారంఫాండు నీటికుంటలు తవ్వించుకోవాలన్నారు. ఐదు ఎకరాలకు పైబడిన రైతుల పొలాలలో యంత్రాల ద్వారా ఫారం ఫాండ్ కుంటలు తవ్వించుకోవచ్చునని చెప్పారు. ఫారంఫాండ్ నీటి కుంటల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఫారంఫాండ్ కుంటల నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. రైతులు తమ పొలాలలో నీటికుంటలు తవ్వించుకున్నందున కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, వెలుగు శాఖల ద్వారా రైతులకు అందే ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించి ఆయా పంటలపై సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించి, పనులు చేసిన కూలీలందరికి త్వరిత గతిన బిల్లులు చెల్లించాలన్నారు. మరుగు దొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులందరికి బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పరిటాల భాస్కర్‌రావు, బండారు సోమరాజు, ఘట్టమనేని సుబ్బారావు, మాదాల లక్ష్మీ నరసింహం, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు, గృహనిర్మాణశాఖ డిఈ జయ రావు, ఘట్టమనేని సుబ్బారావు, నవ్వులూరి రాజార మేష్, గోసు వెంకటేశ్వర్లు, పరుచూరి మాలకొం డయ్య, మన్నం చిరంజీవి, ఘట్టమనేని సుబ్బారావు (కొండసముద్రం) తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

గుడ్లూరు: రాష్ట్ర మార్కెట్‌శాఖ మంత్రి సిహెచ్ ఆదినారాయ ణ రెడ్డి దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రసంగించడం దారుణంగా ఉందని మండల మాలమహానాడు నాయకులు గంగోలు మాల్యాద్రి, మండల సిపిఎం కార్యదర్శి మద్ధిశెట్టి జాలయ్య తీవ్రంగా విమర్శించారు. ఎస్సీ,ఎస్టీలు పరిశుభ్రంగా ఉండరని, చదువులు రావని మంత్రి వాఖ్యానించి రాజ్యాంగాన్ని అవమానపరిచాడని మండల మాలమహానాడు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక సభలో ఎవరైనా ఎస్సీ,ఎస్టీలుగా పుట్టాలనుకుంటారా అనడంపై మరో మంత్రి ఇంకా రిజర్వేషన్లు ఎందుకని వ్యాఖ్యానించడం పట్ల దళితుల మనోభావాన్ని దెబ్బతీస్తున్నారని వారు విమర్శించారు. దళితులపై ఇలాంటి దాడులు చేస్తుంటే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాలమహానాడు నాయకులు కె కుటుంబరావు, మాల్యాద్రి, ఎస్ చెన్నయ్య, టి ఎల్లయ్య, బి పూర్ణ, టి మహేంద్ర పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలకు వంట గ్యాస్ తీసుకోవాలి

గుడ్లూరు: మండలంలో ఉన్న అన్నీ ప్రభుత్వ పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్లు తప్పక తీసుకోవాలని ఎంఈఓ సి కల్లయ్య ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ సి కల్లయ్య అధ్యక్షతన వంట గ్యాస్ కనెక్షన్లపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఇక నుంచి కుకింగ్ ఏజెంట్లు అందరూ వంట గ్యాస్ వినియోగించి మధ్యాహ్న భోజనం తయారు చేయాలన్నారు. మండలంలో ఉన్న 64 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు తమ బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్‌కార్డు జెరాక్సు కాపీలతో స్థానిక విద్యావనరుల కేంద్రంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి 60 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లకు శనివారం లోగా దరఖాస్తు చేయాలి

లింగసముద్రం: శనివారంలోగా మండలంలోని అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేయాలని ఎంఈఓ టిఎల్ కాంతారావు చెప్పారు. శుక్రవారం లింగసముద్రంలోని ఎంఆర్‌సిలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయుడు గ్యాస్ కనెక్షన్లు పొంది ఈ నెల 22న అన్ని పాఠశాలల్లో గ్యాస్ పైనే మధ్యాహ్న భోజనం వండాలన్నారు. పాఠశాలల్లో వంట గదులలోనే గ్యాస్‌స్టౌవ్‌లపై భోజనం వండాలని వంట గదులు లేని పాఠశాలల్లో విద్యార్థులకు ఇక్కట్లు లేకుండా గ్యాస్‌స్టౌవ్‌లపై భోజనం వండాలన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి మూడు సార్లు విద్యార్థులకు కోడిగుడ్లు అందించాలని ఆయన చెప్పారు.కోడిగుడ్లు సరఫరా చేసే సమయంలో ప్రధానోపాధ్యా యులు వాటిని పరిశీలించి బాగున్న కోడిగుడ్లనే తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులకు5 నెలలకు సంబంధించిన బిల్లులను అందజేశారు. విద్యార్థులకు రుచిగా శుచిగా భోజనం, కూరలు అందించాలని ఆయన చెప్పారు.

పెదపవనిలో గ్రామసభ తెలియజేయకుండా నిర్వహించడంపై విమర్శలు

లింగసముద్రం: మండలంలోని పెదపవని గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభను గ్రామంలో ఎవరికి తెలియజేయకుండా అధికారులు నిర్వహించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి మాలకొండయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గ్రామంలో మామిడి మొక్కల పెంపకానికి కేవలం కొద్దిమందిని మాత్రమే ఎంపిక చేయడంపై ఆయన విమర్శించారు. గ్రామసభ నిర్వహిస్తున్న విషయం గ్రామస్థులందరికి తెలిసియుంటే ఎక్కువ మంది గ్రామసభకు హాజరయ్యే వారని దీంతో అర్హులైన లబ్దిదారులను మరింత మందిని ఎంపిక చేసే అవకాశముండేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామసభను మరోసారి నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ విషయమై మండల వెలుగు ఏపిఎం మధుసూదన్‌రావును వివరణ కోరగా గ్రామైఖ్య సంఘాల వారు ఎంపిక చేసిన వారిని మామిడి మొక్కల పెంపకానికి లబ్దిదారులుగా గుర్తించారని చెప్పారు. గ్రామంలో 5 ఎకరాలలోపు పొలం ఉండి నీటి సౌకర్యం, జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతులు లింగసముద్రంలోని వెలుగు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లింగసముద్రం: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు ఉమ్మనేని నరసింహరావు చెప్పారు. మండలంలోని నపవని ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన మెల్లిక మాల్యాద్రి(19) తండ్రి వెంకటేశ్వర్లుకు శుక్రవారం ఎంపిటీసి సభ్యులు నరసింహరావు చంద్రన్న బీమా కింద దహనసంస్కరణ ఖర్చుల కోసం 5వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమా పథకంలో చేరాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుం దన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా టీడీపీ సభ్యత్వం పొందితే భీమాపరిహారం అందు తుందన్నారు. ఈ సందర్భంగా బీమా మిత్ర జయమ్మ మాట్లాడుతూ మాల్యాద్రికి చంద్రన్న బీమా కింద రావాల్సిన మిగిలిన రూ.25వేలను ఆయన తండ్రి వెంకటేశ్వర్లు ఖాతాలో జమచేస్తామన్నారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేసినేని నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు కూచి శ్రీను, గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర్లుకు చంద్రన్న బీమా అందిస్తున్న ఎంపీటీసీ నరసింహారావు

ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ తానా

● **అధ్యక్షుడు సతీష్ వేమన**

శాఖవరం(వలేటివారిపాలెం): అమెరికాలో 40 ఏళ్ళ కిందట ఏర్పడిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) సంస్థ ప్రపంచంలోనే అతిపెద్దదని తానా అధ్యక్షుడు సతీష్ వేమన తెలిపారు. మండలంలోని శాఖవరంలో వడ్లమూడి శ్రీనివాసులు సొంతనిధులతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం భూమి పూజకు సతీష్ వేమన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విలేఖరులతో సతీష్ వేమన మాట్లాడుతూ తానా సంస్థ అమెరికాలో 40 ఏళ్ళ క్రితం ఏర్పడిందని చెప్పారు. ఆ సంస్థలో 15 ఏళ్ళ నుండి సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తానా సంస్థ 700 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించిందని చెప్పారు. పలు ప్రాంతాలలో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించి లక్షమందికి పైగా కంటిచూపు వచ్చినట్లు తెలిపారు. అమెరికాలో సుమారు వెయ్యి తెలుగు పాఠశాలలు ఏర్పాటు చేసి మనబడి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తెలుగు విద్య నందిస్తున్నట్లు తెలిపారు. అమెరికాలో 500ల మందికి పైగా కూచిపూడి నాట్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కొక్క శ్మశానం అభివృద్ధికి 10లక్షలు చొప్పున 200ల శ్మశానాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 5వేల పాఠశాలలోని 2250 పాఠశాలల్లో కంప్యూటర్లు, డిజిటల్ తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అలాగే 200ల అంగన్‌వాడీ భవనాలను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. వైజాగ్‌లో తుఫాను బాధితులకు 2కోట్లు తానా సంస్థ ముందుంటుందని ఆయన తెలిపారు.

అతిపెద్ద సంస్థగా పేరుపొందిన తానా సంస్థ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు,మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్ వేమన, ఎమ్మెల్యే పోతుల

రామకృష్ణాపురంలో అధ్వానంగా అంతర్గత రోడ్లు

● **చినుకుపడితే రోడ్లపై చిత్తడే**



రామకృష్ణాపురంలో బురదమయమై అధ్వానంగా ఉన్న మట్టి రోడ్లు

లింగసముద్రం: లింగసముద్రం పంచాయతీలోని రామకృష్ణాపురం గ్రామంలో అంతర్గత మట్టిరోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఈ రోడ్లు చినుకుపడితే త్తడే అన్నట్లుగా రోడ్లు తయారయ్యాయి. ఈ వర్షాలు కురిస్తే గ్రామస్థులు రోడ్లపై నడిచే పరిస్థితి లేదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో బురదమయమై దోమలకు కేంద్రాలుగా తయార య్యాయి. దీంతో రాత్రి వేళల్లో దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామంలోని అన్ని రోడ్లను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

• సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- గౌతమ్‌నంద
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

నేడు ఎమ్మెల్యే పోతుల పర్యటన

గుడ్లూరు: మండలంలోని దారకానిపాడు, నాయుడుపాలెం, చినలాటరపి గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే పోతుల రామారావు పర్యటిస్తారని స్థానిక ఎంపిడిఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు మండల స్థాయి నాయకులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని వారు కోరారు.


వేమనను సత్కరిస్తున్న రాజామాష్టరు, శ్రీకాంత్ తదితరులు

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

శాఖవరం(వలేటివారిపాలెం): ప్రతి ఒక్కరిలో సేవా భా వం కలిగిన పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు తెలిపారు. మండలంలోని శాఖవరంలో ఆ గ్రామ నివాసి వడ్లమూడి శ్రీనివాసులు సొంత నిధులతో నిర్మించనున్న అంజమ్మ అనసూయమ్మ కళ్యాణ మండపం శంకు స్థాపనకు ఎమ్మెల్యే రామారావు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం తానా అధ్యక్షుడు సతీష్ వేమనలు ముఖ్య అతి థులుగా హాజరైనారు. వీరందరూ కళ్యాణమండపం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం స్వర్గీయ వడ్లమూడి కొల్లపనాయుడు విగ్రహం ఏర్పాటుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రామారావు మాట్లాడుతూ తానా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజవర్గంలో అభివృద్ధికి తానా సంస్థ సహకరించాలని ఆయన తెలిపారు. అనం తరం గ్రామస్తులు తానా ప్రెసిడెంట్ సతీష్ వేమన, ఎమ్మెల్యే రామారావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాంలను నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మా నించారు. మాజీ ఎమ్మెల్యే కుసుకుర్తి ఆదెన్న, వడ్లమూడి శ్రీనివాసులు, విశ్వనాథ్, బండారు సోమరాజు, ఘట్టమనేని సుబ్బారావు, వడ్లమూడి బసవయ్య, వైస్ ఎంపిపి వడ్లమూడి వెంకటేశ్వర్లు, పరిటాల భాస్కరరావు, కంచర్ల శ్రీకాంత్‌చౌదరి పాల్గొన్నారు.

'చంద్రబాబు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు'

కందుకూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు, ప్రపంచదేశాలలో ఆయనపై ఉన్న నమ్మకం వల్లనే విభజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, ఆయన ముందుచూపు వల్లే అమెరికా వంటి అగ్రదేశాలలో తెలుగువారు ఐటీరంగంలో పెద్ద సంఖ్యలో స్థిరపడ్డారని తానా అధ్యక్షుడు సతీష్ వేమన పేర్కొన్నారు. కందుకూరులోని ప్రకాశం ఇంజనీ రింగ్ కళాశాలలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి నాయకత్వ శిక్షణ శిబిరాన్ని సతీష్ వేమన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరం డైరక్టరు దాసరి రాజామాష్టరు ఆధ్వర్యంలో సతీష్ వేమనను ఘనంగా సత్కరించారు. కందుకూరు జడ్పిటిసి కంచర్ల శ్రీకాంత్ చౌదరి, శిక్షణ శిబిరం నిర్వాహకులు పసుపులేటి పాపారావు, జె.చైతన్య, కృష్ణభరత్, కో ఆర్డినేటర్ కాకర్ల మల్లిఖా ర్జున తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీవ్రతం

కందుకూరు : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. అయ్యప్ప స్వామి సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అయ్యప్పసేవా సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీకాసులను అందజేశారు.


సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న మహిళలు

రాళ్లపాడు ప్రాజెక్టు భూముల్లో యథేచ్ఛగా ఆక్రమణలు

- ప్రాజెక్టులో అడుగంటిన నీటిని సైతం చిన్న చిన్నకాలువల ద్వారా తరలిస్తున్న వైనం
- మంచినీటి పథకాలకు సరిపోదని ప్రజల ఆందోళన

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు భూములు యథేచ్ఛగా ఆక్రమణలకు గురౌతున్నాయి. ప్రాజెక్టు దక్షిణభాగంలోని సేకునాంపేట నుంచి మర్రిగుంట వరకు సుమారు 100 నుంచి 200ల ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురయ్యాయి. ఈ భూములను ఆక్రమించిన పలువురు వ్యక్తులు పైర్లను సాగుచేస్తూ వాటికి నీరందించేందుకు బోర్లను, మోటార్లను ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ విషయం తెలిసిన అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. భూముల ఆక్రమణలతో దక్షిణం వైపున ప్రాజెక్టు కుదించుకొనిపోయింది. ఈ ఆక్రమణలను తొలగించాలంటే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ట్రెంచ్‌లు కూడా ఏర్పాటు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై గత ఏడాది నుంచి ప్రాజెక్టు అధికారులు సర్వే చేయించేందుకు కొండాపురం మండలం రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.


దక్షిణం వైపున ప్రాజెక్టు భూములు ఆక్రమించి పైర్లను సాగుచేస్తున్న దృశ్యం


ప్రాజెక్టులో అడుగంటిన నీటిని చిన్న చిన్న కాలువల ద్వారా తరలిస్తున్న దృశ్యం

అయినప్పటికి ఎలాంటి ఫలితం కనిపించడం లేదని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టులో నీరు అడుగంటిపోయి తా గునీటి అవసరాలకు కూడా సరిపోక రాళ్లపాడు- రోళ్లపాడు, చుండి- చెర్లోపాలెం మంచినీటి పథకాల పరిధిలోని గ్రామాల రైతులు ఒకవైపు అల్లాడుతుంటే మరో వైపు ఆక్రమణదారులు అడుగంటిన నీటిని సైతం ఆక్రమించిన భూములలో పైర్లకు పారించుకు నేందుకు ప్రాజెక్టు లోతట్టు నుండి చిన్నచిన్న కాలువలు ఏర్పాటు చేసుకొని అడుగంటిన నీటిని పొలాల సమీ పంలోకి తరలించి అక్కడి నుంచి ఆయిల్‌ఇంజన్ల ద్వారా పొలాలకు పారించుకుంటున్నారు. అడుగంటిన నీరుసైతం పొలాలకు తరలించుకొని పోతుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

వివేకానందుని స్ఫూర్తితో యువత కలలు సాకారం చేసుకోవాలి

- తానా అధ్యక్షుడు సతీష్ వేమన

కందుకూరు: స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని యువతీ యువకులు తమ కలలను సాకారం చేసుకోటానికి నిరంతరం ప్రయత్నించాలని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) అధ్యక్షుడు సతీష్ వేమన యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి యువజనోత్సవాలను సతీష్ వేమన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతీయువకుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ అమెరికాలో ఉన్నత చదువులతో పాటు సంపాదనకు సైతం అవకాశం ఉందని, యువత దీనిని ఉపయోగించుకుని తిరిగి వచ్చి మాతృభూమి సేవలో తరించాలని



యువజనోత్సవాల్లో విద్యార్థుల నృత్యాలు

ఉద్బోధించారు. సమాజ సేవా కార్యక్రమాలలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అమెరికాలో ఉన్న తెలుగు వారి సంక్షేమం కోసం తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, అంతేగాకుండా తెలుగు రాష్ట్రాలలో సైతం పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ ఉన్నారు. గ్రామీణ ప్రాంతంలో అత్యున్నత ప్రమాణాలతో ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించటంతో పాటు యువత ఉపాధి కోసం ఎయిర్‌టెల్ కాల్ సెంటర్ నెలకొల్పిన 'ప్రకాశం' యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. కార్యక్ర మంలో సెట్ప్ సిఇఓ రవి మాట్లాడుతూ యువతలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీయటానికి నిర్వహిస్తున్న ఈ యువజనోత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపర చుకోవాలని సూచించారు. కళాశాల ట్రెజరర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడు తూ ప్రభుత్వాలకు సైతం సాధ్యం కానిరీతిలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న తానాను ఆదర్శంగా తీసుకుని యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్, సెట్ప్ సీఈవో రవిల ఆధ్వర్యంలో తానా అధ్యక్షుడు సతీష్ వేమన, తానా సభ్యులు విష్ణు, వడ్లమూడి శ్రీనివాస్‌లను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ పైనే వంట చేయాలి

వలేటివారిపాలెం: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 22 నుండి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు గ్యాస్ పైనే వంట తయారు చేయాలని ఇన్‌ఛార్జ్ ఎంఈఓ కాంతారావు తెలిపారు. వలేటివారిపాలెం మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ తక్షణమే ఎస్ఎంసి నిధులలో నుండి గ్యాస్ కనెక్షన్ కొనుగోలు చేయాలన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలన్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ అమలు చేయాలన్నారు. గ్యాస్‌పై వంట తయారు చేయని నిర్వాహకులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలన్నారు. సిఆర్‌పిలు రాజేష్, అరుణ, శివరామయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి చొరవతో పాఠశాల అభివృద్ధి

కందుకూరు : అధ్వాన్నస్థితిలో శిథిలస్థితికి చేరుతున్న పాఠశాలను తీర్చిదిద్దేందుకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు నడుం కట్టారు. ఎస్టి కాలనీలోని పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దటంతో పాటు పాఠశాలను అందంగా ముస్తాబు చేయటం ద్వారా ఎస్టి విద్యార్థులలో పరిశుభ్రత, విద్యాభ్యాసం పట్ల ఆసక్తి కలిగేలా ఆమె చేస్తున్న ప్రత్యేక కృషి మరికొందరు ఉపాధ్యాయులకు స్ఫూర్తి కలిగించేలా ఉంది. పాఠశాల అభివృద్ధి కోసం ఆమె తన బంధువుల నుండి 20వేలు విరాళం సేకరించటంతో పాటు స్వంతంగా తాను మరో 20వేలు సమకూర్చి పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గుడ్లూరు ఎస్టి కాలనీ పాఠశాలలో 28 మంది విద్యార్థులు ఉండగా ఈ పాఠశాల భవనం అధ్వాన్నస్థితిలో ఉండటాన్ని గుర్తించిన ఉపాధ్యాయురాలు మన్నం వెంకట కవిత ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురుచూడకుండా తానే పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పెచ్చులూడుతూ రంగు వెలిసి పోయిన భవనానికి నలభై వేలతో చిన్న చిన్న మరమ్మతులు చేయించి చక్కగా రంగులు వేయించారు. పాఠశాల భవనంతో పాటు ప్రహరీగోడకు కూడా రంగులు వేయించటంతో పాటు పాఠశాలలో ఫర్నీచర్ కూడా ఏర్పాటు చేయించారు. పాఠశాలను అందంగా ముస్తాబు చేసిన ఆ ఉపాధ్యాయురాలు ఎస్టి కాలనీలోని విద్యార్థులకు కూడా పరిశుభ్రత ప్రాముఖ్యతను, విద్య ద్వారా లభించే అభివృద్ధిని వివరిస్తూ వారు చక్కగా చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా ఈ పాఠశాలలోని విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు కూడా ఆమె స్వంత ఖర్చుతో కొనుగోలు చేసి పంపిణీ చేయటం విశేషం. తాను పనిచేస్తున్న పాఠశాలను అభివృద్ధి చేయటం ద్వారా చక్కని విద్యాబోధన జరిగేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు మన్నం వెంకట కవిత మరికొందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిద్దాం.


ఉపాధ్యాయురాలి కృషితో రూపురేఖలు మారిన పాఠశాల


ఎంఇఓతో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయురాలు కవిత (ఫైల్)

చంద్రన్న బీమా నగదు పంపిణీ

సింగరాయకొండ రూరల్: సోమరాజుపల్లిలోని యానాదికాలనీకి చెందిన చిరుతోటి జాలయ్య(53) శుక్రవారం సహజ మరణం చెందాడు. ఆయన భార్య క్రిష్ణవేణికి చంద్రన్న బీమా కింద మట్టిఖర్చులకు జన్మభూమి కమిటీ సభ్యులు శీలం సుబ్రమణ్యం రూ.5 వేలు అందజేశారు. చంద్రన్న బీమా పేదలకు వరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మిగిలిన నగదు త్వరలో అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వామికి చంద్రబాబు శుభాకాంక్షలు

కొండపి: ఎమ్మెల్యే స్వామికి శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో సీఎం చంద్రబాబు ఫోన్ చేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే, సతీమణి రాజేశ్వరి ఇద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్సీ కరణం బలరాం, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కరణం వెంకటేష్, టీడీపీ జిల్లా నాయకులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

టంగుటూరు మండలంలో...

కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామిని శుక్రవారం తూర్పునాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో పలువురు టంగుటూరు నాయకులు కలిశారు. ఎమ్మెల్యేకు బొకేలు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టంగుటూరు సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, పార్టీ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కామని శ్రీనివాసరావు ఉన్నారు

జరుగుమల్లి మండలంలో...

ఎమ్మెల్యే స్వామికి నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులు, తెదేపా నాయకులు, అధికారులు శుక్రవారం ఉదయం వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారిలో దామచర్ల పూర్ణచంద్రరావు, ఏఎంసీ ఛైర్మన్ గొర్రిపాటి రామయ్య, మండలాల అధ్యక్షులు పి.రవీంద్రబాబు, కె.శ్రీనివాసరావు, బి.యల్లమందనాయుడు, కె.విజయకుమార్, వి.శింగయ్య, సిహెచ్.నర్సారెడ్డి, ఎంపీపీలు పోటు పద్మావతి, జడ్పీటీసీ గాలి పద్మావతి, కర్ణా కోటిరెడ్డి, మండవ ప్రసాదు, ఎస్సైలు రమణ య్య, హజరత్తయ్య, సోమశేఖర్, సర్పంచ్‌లు బెల్లం జయంత్‌బాబు, పాతూరి కోటేశ్వరరావు, ఏలూరి రాంబాబు, చదలవాడ బ్రహ్మేంద్రం ఉన్నారు.




ఇనగలేరులో నీటి ప్రవాహం, జాతీయ రహదారి వద్ద ముసిలో పారుతున్న నీరు

ఇనగలేరులో నీటి ప్రవాహం

- చెక్‌డ్యాంలకు జలకళ
- ముసి బ్రిడ్జి వరకు చేరుతున్న నీరు
- రైతుల్లో హర్షం

టంగుటూరు: మండలంలోని కొణిజేడు ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శుక్రవారం ఇనగలేరులో నీటి ప్రవాహం వచ్చింది. ఇనగలేరు కొణిజేడు నుంచి మర్లపాడు, ఎం.నిడమలూరు, కారుమంచి మీదుగా తూర్పునాయుడుపాలెం సమీపాన జాతీయ రహదారిలోని బ్రిడ్జి వద్ద ముసిలో కలుస్తుంది. నీటి ఉధృతితో ప్రవహిస్తూ ముసిలో నుంచి ఆలకూరపాడు సమీపంలోని కొత్త చెక్‌డ్యాంల వరకు చేరుతుంది. ఇనగలేరుకు వరద రావడంతో పరివాహక ప్రాం తం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది దానికి చుక్కనీరు రాలేదు. ఇప్పుడు ముసికి వరద రాకున్నా కనీసం ఇనగలేరు కన్నా నీరు వచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇనగలేరు పరివాహక ప్రాంతంలోని మర్లపాడు వద్ద ఇనగలేరుపై ఇటీవల నీరు ప్రగతి పథకంలో రెండు చోట్ల చెక్‌డ్యాంలు నిర్మించారు. ప్రస్తుతం వచ్చిన వరద నీటితో అవి జలకళ సంతరించుకున్నాయి. చెక్‌డ్యాంల పరిసరాల రైతుల ఆరుతడి పంటలకు అవస్థలు తీరినట్లేనని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంల లక్ష్యం నెరవేరబోతుందని వారు ఆశిస్తున్నారు. ఇనగలేరు నీటి ప్రవాహం కారణంగా జాతీయ రహదారిలోని ముసి బ్రిడ్జి వద్ద నీరు కొద్ది మేరకు తూర్పుకు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆలకూరపాడుకు పైభాగాన ఇటీవల టంగుటూరు వాటర్‌షెడ్ పథకంలో రెండు చెక్‌డ్యాంలు నిర్మించారు. ఇనగలేరు నీరు ముసిలో కలసి ఆలకూరపాడు సమీపాన కట్టిన మొదటి చెక్‌డ్యాం వరకు శుక్రవారం నీరు ప్రవహించింది. ముసిలో నీటి ఉధృతి పెరిగితే ఈ రెండు చెక్‌డ్యాంలు దాటి నీరు ఆలకూరపాడు సమీపంలో పాత పుల్లారెడ్డిపాలెం వద్ద ముసిపై నిర్మించిన కాజ్‌వే వరకు ప్రవహించే అవకాశం ఉంది. ఇంకా వరద పెరిగితే తప్ప నీరు అనంతవరం సమీపంలోని చెక్‌డ్యాంకు చేరదు. ముసికి వరద వస్తేనే నీరు అనంతవరం చెక్‌డ్యాం వరకు చేరగలదు. ఇప్పుడు కేవలం ఇనగలేరుకు మాత్రమే వచ్చిన నీరు కావడంతో ప్రస్తుతం ఆలకూరపాడు సమీపంలోని వాటర్‌షెడ్ వారి కొత్త చెక్‌డ్యాం వరకు నీరు చేరింది. జాతీయ రహదారిలో బ్రిడ్జి వద్ద ముసిలో నీటి ప్రవాహం చూసిన జనం ముసికి వరద వచ్చిందని తొలుత భావించారు. గత ఏడాది ముసికి వరద లేదు...ఈసారైనా వచ్చిందిలే అనుకున్నారు. తర్వాత ఇది ఇనగలేరు నీటి ప్రవాహం అని తెలుసుకున్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవార ప్రత్యేక పూజలు



సింగరాయకొండ పోలేరమ్మ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సింగరాయకొండ: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక సుందర్‌నగర్ ప్రసన్న పోలేరమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవార పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం క్షీరఫల రసాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూలంకరణలతో మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక రైల్వే రోడ్డు తెట్టు మహాలక్ష్మి దేవస్థానంలోనూ శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలతో అమ్మవారు అభయప్రదాతగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

జరుగుమల్లి మండలంలో...

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మండలంలోని కామేపల్లి గ్రామంలో కొలువైఉన్న పోలేరమ్మ తల్లి అమ్మవారిని పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.




కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు, అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

అధ్వానంగా వావిలేటిపాడు అంతర్గత రహదారులు

రాకపోకలకు ఇక్కట్లు

జరుగుమల్లి: మండలంలోని వావిలేటిపాడు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. వర్షాలు కురిస్తే నడిచే వీలు కూడా లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. రోడ్లు చిత్తడి చిత్తడిగా మారడంతో పాటు వర్షపు నీరు గుంతలలో నిల్వ ఉండి దుర్వాసన వస్తున్నాయి. మురుగు నీటితో పాటు దోమల బెడద ఎక్కువైంది. పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



వర్షం నీరు, గోతులతో అధ్వానంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కాలనీలోని రహదారి

ప్రతి పేద చంద్రన్న బీమాలో చేరాలి

మూలగుంటపాడు(సింగరాయకొండ): ప్రతి నిరుపేద చంద్రన్న బీమాలో చేరాల ని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాయి పేర్రాజు పేర్కొన్నారు. పంచాయతీ వీధిలో నివాస ముంటున్న నక్కా ప్రభాకర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబస భ్యులకు 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు, నర్రా సుధాకర్, బీమా మిత్ర శ్రీదేవి పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి: ఎంపీపీ

సింగరాయకొండ: మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ యాటగిరి శోభారాణి పేర్కొన్నారు. స్థానిక మత్స్యశాఖ కార్యాలయంలో సుందర్‌నగర్‌లోని చేపలు పట్టి జీవనం సాగించే ఎస్టీ(యానాదుల)కు శుక్రవారం వలలు, సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపలను వేటాడి జీవనం సాగించే ఎస్టీలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపె ట్టిందని అధికారుల సూచనలతో సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరూ అందుకోవాలన్నారు. అనంతరం 14 మంది ఎస్టీలకు చేపలు పట్టేందుకు 10 వేల విలువ చేసే వలలు, వాటిని రవాణా చేసేందుకు సైకిళ్లను అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల మత్స్యశాఖ అధికారి ఎస్.శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కూన పరెడ్డి సుబ్బారావు, సుదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన పెంచుకోవాలి

సింగరాయకొండ: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అందరూ అవగాహన పెంచు కోవాలని కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రిష్ణమూర్తినాయక్ పేర్కొన్నారు. స్థానిక జామియా మసీదు ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వ హించిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎంలకు తగు సూచనలిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలలో రోజూవారీ ఎంత మంది వస్తున్నారు? ఎంత మందికి వ్యాక్సిన్ వేస్తున్నారు? అనే వివరాలు అంగన్ వాడీ కార్యకర్తల దగ్గర తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం ఈద్గామిట్ట దర్గా సెంటర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. క్రాంతికిరణ్, సామాజిక ఆరోగ్యాధికారి ఆవుల వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, శ్రీనివాస్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నారికి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ డోస్‌ను తప్పనిసరిగా అందించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వైలెన్స్ మెడికల్ ఆఫీసర్ డా. శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక బాలయోగినగర్ మల్లె తోట ప్రాంతాలలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను శుక్రవారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి సెయింట్ జోసెఫ్ స్కూలు విద్యార్థులకు జరిగిన వ్యాక్సినేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా.క్రాంతికిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ సయ్యద్ మసూద్ అలీ ఆయన వెంట ఉన్నారు.

48 స్కూళ్లకు స్పోర్ట్స్ సామగ్రి పంపిణీ

కొండపి: మండలంలోని 48 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ, హైస్కూళ్లకు శుక్రవారం క్యారం బోర్డులు, స్పోర్ట్స్ సామగ్రిని ఎంఈవో కె.సురేఖ ఆయా స్కూళ్ల హెచ్ఎంలకు అందజేశారు. ప్రతి స్కూల్‌లో విద్యార్థులకు ఉపయుక్తంగా వీటిని వాడాలని ఆమె ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మండలం లోని అన్ని స్కూళ్లకు మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు ప్రభుత్వం గ్యాస్ సౌకర్యం కల్పించిందని తెలి పారు. ప్రతి స్కూల్‌కు మెయిం టెనెన్స్ గ్రాంటు ఉంటుందని, దాని నుంచి రెండు సిలిండర్లు, స్టవ్, రెగ్యులేటర్, పైపు సోమ వారం లోగా తీసుకోవాలన్నారు. మెయింటెనెన్స్ గ్రాంటు లేక పోతే ప్రధానోపాధ్యాయుడు సొంత నిధులతో అయినా తీసు కోవాలని తర్వాత ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని వివరించారు.



స్పోర్ట్స్ సామగ్రిని అందజేస్తున్న ఎంఈవో

ఎన్యూమరేషన్ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

సింగరాయకొండ: సీఆర్పీలు ఎన్యూమరేషన్ సర్వేను సక్రమంగా నిర్వహించా లని జిల్లా సర్వశిక్షా అభియాన్ అధికారి వి.సత్యసాగర్ పేర్కొన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 24వ తేదీ నుంచి విద్యాగణన కార్య క్రమం జరుగుతున్నదని మండల స్థాయిలో ఎన్యూమరేషన్ 24.29 శాతం మాత్రమే అయిందన్నారు. దానిని గరిష్టంగా పెంచే దిశగా నలుగురు సీఆర్పీలు పునఃపరిశీల న చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బి.శివన్నారాయణ, ఎంఐ ఎస్ కోఆర్డినేటర్ శ్రీహరి, సీఆర్పీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ముగిసిన సాయిబాబా మండల పూజ

జమ్ములపాలెం(టంగుటూరు): జమ్ములపాలెంలో షిర్డి సాయిబాబా భక్తులు గురుపౌర్ణమి నుంచి కొనసాగిస్తున్న సాయినామ భజనలు, పూజలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రాత్రి అన్నదానం నిర్వహించారు. వచ్చే ఏడాది సాయి మందిర నిర్మాణం ప్రారంభించనున్నట్లు సాయి భక్తుడు, టుబాకో బోర్డు మాజీ డైరెక్టర్ రావూరి అయ్యవారయ్య ప్రకటించారు.

జాబ్ మేళాకు పేర్లు నమోదు చేసుకోవాలి

టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

కొండపి: సింగరాయకొండ మండ లం సోమరాజుపల్లిలో పీఎన్‌సీఏ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న ఆంధ్రప్ర దేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా జరుగుతుందని కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం టంగు టూరు మండలం తూర్పు నాయుడు పాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకుల సమన్వయ కమిటీ సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పదో తరగతి పాస్, ఫెయిల్ అయిన వారి తో పాటు ఇంటర్, డిగ్రీ, బీ.టెక్, ఎంబీఏ ఏదైనా చదివిన నిరుద్యోగులు ముందుగా రిజిస్టర్ చేయించుకుని అడ్మిట్ కార్డు తీసుకోవాలని సూచిం చారు. వెబ్‌సైట్ జాబ్ స్కిల్స్ డాట్ ఏపీఎస్ఎస్‌డీసీ డాట్ ఇన్‌లో లాగిన్ అయ్యాక కంపెనీ కోసం దరఖాస్తు చేసి అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసు కోవాలని సూచించారు. సోషల్ మీడి యా ట్విట్టర్, ఫేస్‌బుక్, యూ ట్యూబ్ లో కూడా సమాచారం ఉందని సూచించారు. ఎంపికైన వారికి నెల జీతం రూ.9 వేల నుంచి రూ.18 వేల వరకు వారి వారి సామర్థ్యాన్ని బట్టి నిర్ణయిస్తారని తెలిపారు. వివరాలకు 9618474610, 9247203786, 9848953753 సెల్ నెంబర్లలో సంప్రదించా లని సూచించారు.

పార్టీ రహితంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు...

పార్టీ రహితంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా సమన్వయ కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పేదల గృహనిర్మాణ కార్యక్రమాలు వేగవంతమయ్యేలా చూడాలని సూచించారు. పెండింగ్ పనులను సమన్వయ కమిటీ సభ్యులు అధికా రులతో సమన్వయం చేసుకుని పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో కొండపి ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ లు, జడ్పీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాలో అర్హులందరూ నమోదయ్యేలా చూడాలి

టంగుటూరు: చంద్రన్న బీమా యోజన పథకంలో కొత్త గా చేపట్టబోయే పేర్ల నమోదు, పాత పేర్ల రెన్యూవల్‌లో అర్హులై న ప్రతి ఒక్కరిని నమోదు చేయాలని సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు సూచించారు. చంద్రన్న బీమా యోజన పథకం లో రెన్యూవల్స్, కొత్త పేర్ల నమో దుపై గ్రామైక్య సంఘాల అధ్య క్షులు, సహాయకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం టంగుటూరు పంచాయతీ కార్యా లయంలో వెలుగు ఏపీఎం తూమాటి రాజారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొ న్న జయంత్‌బాబు మాట్లాడు తూ అక్టోబర్ నుంచి ఈ పథకం ద్వారా సాధారణ మృతికి సైతం రూ.2 లక్షలు చెల్లిస్తారని తెలిసి చాలా ఆనందం వేసిందన్నారు. అర్హులైన వారి ని కూడా అనేక మందిని పథకంలో చేర్చలేదని,



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ జయంత్‌బాబు

ఇక నుంచి అలా జరగకూడద న్నారు. డీపీఎం ఇన్సూరెన్స్ నర సింహారావు మాట్లాడుతూ పం చాయతీ, బ్లాక్‌ల వారీగా ఈ ప థకంలో ఉన్న వారి జాబితాలు వచ్చాయని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి వారిలో పేర్లు లేని వారుంటే గుర్తించాలన్నారు. ఇంటింటికి నేరుగా వెళ్లి ఇప్పటికే నమోదైన పేర్లలో పొరపాట్లు ఉంటే సరిచేయాలని, కొత్త పేర్ల ను నమోదు చేసుకోవాలన్నారు. సభ్యుల పూర్తి వివరాలు తెలిపే ఆధార్ ఇతర సమాచారం విధి గా నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని వివరాలు సేకరించి సిద్ధంగా ఉంటే త్వరలో వాటిని ఏ విధంగా నమోదు చేయాలన్న విషయం మీకు తెలి యజేస్తామని రాజారావు చెప్పా రు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భారతి, టీడీపీ నాయకుడు బెజ వాడ వెంకటేశ్వర్లు, సీసీ వెంక ట్రావు పాల్గొన్నారు

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

సింగరాయకొండ రూరల్: మండలం లోని పాత సింగరాయకొండ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి యద్దపల్లి భైరాగి చౌదరి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ వ్రతంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు ఉదయగిరి వెంకట శేషాన రసింహాచార్యులు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేస్తే మహిళా ముత్తైదువులకు సంతానం, సౌభాగ్యం, ఐశ్వర్యం, ఆరోగ్యం సిద్ధిస్తాయని తెలిపారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

కొండపి: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలుంటాయని కొండపి ఎస్సై అంబటి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కొండపిలోని జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చెడు సహవాసాల బాట పట్టి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే జీవితం నాశనం అవుతుందని, చక్కగా చదువుకుని తల్లితండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నారుమడులను పరిశీలిస్తున్న వేలం నిర్వహణాధికారి మధుసూదనరావు

పొగనారు మడుల పరిశీలన

పెరిదేపి(కొండపి): పెరిదేపి గ్రామంలోని ముసి తీరంలో తువ్వ నేల ల్లో రైతులు పెడుతున్న నారుమడులను కొండపి వేలం నిర్వహణాధికారి కె.మధుసూదనరావు, వేలం కేంద్రం సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నారుమడులు పెడుతున్న రైతులకు పలు సూచనలు చేశారు. పదేపదే ఒకే పొలంలో నారుమడులు పెట్టవద్దని, కొత్త పొలాల్లో నారు మడులు పెట్టాలని ఈ సందర్భంగా ఏఎస్ రైతులకు సూచించారు. ప్రస్తుతం నారు మడులలో మొక్కలు వస్తున్నందున తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నారుమడులలో విత్తనాలు పలచనగా చల్లుకోవాలని సూచించారు. ఏఎస్ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సత్కారం

వెలిగండ్ల : స్థానిక జెడ్పీ హెచ్ స్కూల్‌లో బదిలీ అయిన 13 మంది ఉపాధ్యాయులను శుక్రవారం హెచ్‌ఎం విజయభాస్కరరెడ్డి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మున్నెల్లి తిరుపతిరెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, సీహెచ్ వెంకట్రామయ్య, షేక్ ఖాదర్‌బాషా, బీ సరోజినీదేవి, ఎ లక్ష్మీనారాయణరెడ్డి, సుజాత, దిల్షాద్‌బేగం, శ్రీనివాసరావు, లక్ష్మణ్ కుమార్, రజనీ, నారాయణమ్మ పాల్గొన్నారు.

పీసీపల్లి :మండలంలో బదిలీ అయిన 27 మంది ఉపాధ్యాయులకు స్థానిక ఎంఆర్సీలో శుక్రవారం ఎంఈవో ఎం నరసింహారావు ఘనంగా సన్మానించారు. 27 మంది ఉపాధ్యాయులును సన్మానించారు. ఈ సందర్భంగా వారు అందించిన సేవలను పలువురు ప్రశంసించారు.



పామూరులో అనుమతి లేని వెంచర్లు

ఇష్టారాజ్యం

అనుమతి లేకుండా వెంచర్ల ఏర్పాటు

ప్రభుత్వ ఆదాయానికి రియల్ వ్యాపారుల గండి

పట్టించుకోని అధికారులు

కనిగిరి : అక్రమ లే అవుట్లు అడ్డూ ఆపు లేకుండా పోతుంది. కొందరు రియల్ వ్యాపారులు వెంచర్లను అడ్డగోలుగా వేస్తున్నారు. ఇలాంటి లే అవుట్లు జిల్లాలో వెయ్యికి పైగా ఉన్నట్టు తెలిసింది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. కనిగిరి, పామూరు పట్టణాల్లో 100కు పైగా అక్రమ లేఅవుట్లు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కనిగిరి నుంచి పొదిలి, కంబం, గార్లపేట, కందుకూరు, పామూరు రోడ్ల పరిధిలో 50కు పైగా అనుమతి లేని వెంచర్లు ఉన్నాయి. పామూరు పట్టణం నుంచి ఇరువూరు, నెల్లూరు, కందుకూరు రోడ్లులో అక్రమ లే అవుట్లు 50 వరకూ ఉన్నాయి. పామూరు ఆర్టీసీ డిపో ప్రాంతంలో 15 ఎకరాల్లో అనుమతి లేకుండానే వెంచర్ల ఏర్పాటైనట్టు తెలిసింది.

ప్రభుత్వ ఆదాయానికి గండి : పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అక్రమ వెంచర్ల ఏర్పాటు కావడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. కొన్ని చోట్ల అధికార పార్టీల నేతల వెంచర్లు ఉండటంతో అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. వ్యవసాయ భూమిని, వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవల్సి ఉంది.

బాబా ఆలయంలో పూజలు

కనిగిరి : స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం సామూహిక దీపలక్ష్మీ పూజలు జరిగాయి. గణపతి పూజ, స్త్రీ సూక్తం, కుంకుమార్చనలు చేపట్టారు. పూజా కార్యక్రమాలను వంశీ, రమేష్ స్వాములు నిర్వహించగా, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, శ్రీరాం మురళీ, దరిశి బుచ్చిబాబు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర ఆలయంలో...

స్థానిక విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సామూహిక పూజలుచేశారు. కన్యకాపరమేశ్వరి ఆలయం, వెంకటేశ్వనస్వామి, హనుమాన్ భజన సంఘం వద్ద ఈ పూజలు జరిగాయి.



పూజలు చేస్తున్న మహిళలు

వాసవీ కన్యకాపరమేశ్వరికి కంఠాభరణం

◆ ఘనంగా అలంకరణ వేడుకలు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి బంగారు కంఠాభరణం అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్యులు దానిని తయారు చేయించి ఇచ్చారు. వేద పండితులతో శాంతి పూజలు నిర్వహించి కంఠాభరణాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, కలశ స్థాపన, కంఠాభరణం సంప్రోక్షణ, అష్టలక్ష్మి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సూరే వంశస్తులు నిర్మించిన రథశాల ప్రారంభోత్సవం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు మంగళ హారతులు ఇచ్చి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కందూరి కాశీవిశ్వనాథ్, జక్కా సుబ్బారావు, కోశాధికారి కాకుమాను వెంకట సురేష్‌బాబు, కమిటీ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ఆర్.శ్రీరామచంద్రమూర్తి వేద మంత్రోచ్చారణ చేశారు.



కంఠాభరణం బహూకరిస్తున్న ఆలయకమిటీ అధ్యక్షుడు కందూరి కాశీవిశ్వనాథ్, కార్యదర్శి జక్కా సుబ్బారావు, ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాఠశాలల్లో గ్యాస్‌పై వంట చేయాలి

ఎర్రగొండపాలెం: మండలంలో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ వినియోగించి ఇక నుంచి వంట చేయాలని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాటించాలని తెలిపారు. హెచ్‌ఎంలు ఎస్‌ఎంసీ నిధుల నుంచి 4327 నగదు చెక్కును స్థానిక భవాని గ్యాస్ ఏజన్సీ పేరిట మంజూరు చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలో వారంలో మూడురోజులు విద్యార్థులకు భోజనంతో పాటు గుడ్లు వడ్డించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సుబాని, ఇందిరా ప్రసాదు, శ్రీదేవి, పాల్గొన్నారు.

పెద్దదోర్నాల మండలంలో...

మధ్యాహ్న భోజన పథకానికి వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయ్యాయని వాటిని వినియోగించుకోవాలని ఎంఈవో మస్తాన్ నాయక్ అన్నారు. ఎంఈవో కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తర్లుపాడు మండలంలో...

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న కుకింగ్ ఏజెన్సీలు వెంటనే గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఏరియా కో ఆర్డినేటర్ ఎం.ఏసోబు తెలిపారు. విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. బడిబయట పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుజాత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. .

నాయిబ్రాహ్మణ సేవా సంఘ కన్వీనర్‌గా ప్రసాదరావు

మార్కాపురం వన్‌టౌన్: మార్కాపురం డివిజన్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్‌గా కాకర్ల చెన్నకేశవ ప్రసాదరావు మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా మిరియాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక శివాజి నగర్‌లోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ మిరియాల రాఘవ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు అభివృద్ధికి నోచుకోవటం లేదని, పేదరికంలోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనేక పథకాలు కల్పిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో దరిచేరటం లేదన్నారు. బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని, ముద్ర రుణాలు కూడా ఇవ్వటం లేదన్నారు. దీంతో విధిలేని పరిస్థితులలో ఫైనాన్స్ వ్యాపారుల బారినపడి అధిక వడ్డీలు కట్టుకోలేక దుకాణాలు మూసివేస్తున్నారన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నాయి ఫెడరేషన్ నుంచి నేరుగా రుణాలు ఇవ్వాలన్నారు. తెలంగాణలో మాదిరిగా క్షవరశాలలకు ఉచిత విద్యుత్ పథకం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలన్నారు.

నాటుసారా స్వాధీనం

పుల్లలచెరువు: గ్రామాల్లో అక్రమంగా బెల్టుషాపు నిర్వహిస్తూ నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. అక్కపాలెం, యర్రబాలెం గ్రామాల్లో బెల్టుషాపులు, నాటుసారా ఊటలపై దాడులు జరిపారు. అక్కపాలెం బెల్టుషాపులో 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని చిన్న అంకయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. మర్రివేముల పంచాయతీలోని యర్రబాలెంలో నాటుసారా విక్రయిస్తున్న వెంకటేశ్వర్ల వద్ద 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

రైతులకు ఉచితంగా మోటార్లు

● విద్యుత్ డీఈ సత్యనారాయణ

మేదరమెట్ల : రైతులకు ఖర్చు లేకుండా విద్యుత్‌ను ఆదా చేస్తే మోటార్లను ప్రభుత్వమే అందిస్తుందని విద్యుత్ శాఖ డీఈ కేవీ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మేదరమెట్ల విద్యుత్ సబ్ స్టేషన్‌లో రైతులకు విద్యుత్ ఆదా చేసే మోటర్లపై అవగాహన కారక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రై తులకు పాత మోటార్లను స్థానంలో ఇఇఎస్‌ఎల్ కంపెనీ కొత్త మో టార్లను బిగిస్తుందని తెలిపారు. పాత మోటార్లను అక్కడే పనికి రాకుండా చేస్తారని తెలిపారు. ప్రస్తుతం అద్దంకి సబ్ డివిజన్‌లో విద్యుత్‌ను ఆదా చేసే 900 వ్యవసాయ విద్యుత్ మోటార్లు మం జూరయ్యాయని తెలిపారు. దశల వారీగా వ్యవసాయ విద్యుత్ మోటర్లన్ని మారుస్తామన్నారు. కొత్తగా బిగించే మోటర్లకు 5 సంవత్సరాల పాటు వారంటీ, ఆన్‌సైట్ గ్యారెంటీలు ఉంటాయన్నా రు. కొత్తగా బిగించిన విద్యుత్ మోటారు ఏదైనా సమస్య వస్తే 72 గంటల లోపు కొత్త మోటారు బిగిస్తారన్నారు. రైతులు సిమ్ కార్డులను మోటారు కు అనుసంధానం చేస్తే కరెంటు వచ్చినా పో యినా మెసేజ్ వ స్తుందని ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ ద్వారానే మోటార్‌ను ఆ పరేట్ చేయవచ్చున్నారు. కార్యక్రమంలో ఏఈ దీపిక్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎల్‌ఐలు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల వినియోగంపై అవగాహన సదస్సు

పంగులూరు : మండలంలోని ముప్పవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఇఇఎస్‌ఎల్ కంపెనీ అందజేయనున్న నూతన విద్యుత్ మోటర్ల వినియోగం పట్ల రైతులకు అవగాహన కార్యక్ర మం శు క్రవారం జరిగింది. విద్యుత్ ఏఈ ఏవీబీ బ్రహ్మాచారి అధ్యక్షతన జ రిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అద్దంకి ఏడీఈ శ్రీ నివాసులు మాట్లాడుతూ వ్యవసాయ పంపు సెట్లలో విద్యుత్ వినియోగంలో ఇఇఎస్‌ఎల్ కంపెనీ అందజేసే మోటారు సెట్లు రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. పాత మోటా ర్లు స్వీకరించి వాటి స్థానంలో 5 హా ర్స్‌పవర్ కొత్త మోటర్లు కంపెనీ వారు రైతులకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఐదుళ్ల గ్యారెం టీతో పాటు నూతన సాంకేతికతతో సెల్ ఫోన్ ద్వారా మోటారు ఆపరేట్ చేసుకునే సౌకర్యం, విద్యుత్ వినియోగంలో కలిగే పొదుపు రైతులకు లా భం చేకూరుస్తాయన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి కె.రామేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

3వ విడత రుణమాఫీ సొమ్ము చెల్లించాలి

బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు చెల్లించాల్సిన 3వ విడత రుణమాఫీ సొమ్మును ఇవ్వాలని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన చెంచు గరటయ్య కోరారు. శుక్రవారం స్థా నిక పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : జయ జానకి నాయక

కార్మిక సంక్షేమమే ఎన్‌ఎంయూ లక్ష్యం

కనిగిరి టౌన్ : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎన్‌ఎంయూ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని యూనియన్ నాయకులు నజీర్, ఓకె రెడ్డి చెప్పారు. ఎన్‌ఎంయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 50 వ స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 1952లో నిజాం ట్రాన్స్‌పోర్టు ఆవిర్భవించిందన్నారు.1967 ఆగస్టు 18న స్వర్గీయ పీ రామ్మోహనరావు, పేర్ని కృష్ణమూర్తి నాయకత్వంలో ఎన్‌ఎంయూగా అవతరించిందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూ నాయకులు మల్యాద్రి, ఎర్రయ్య, తిరుపాలు, రమేష్, వెంకట్రావు, బాజీబాషా, రసూల్, ప్రశాంతి, భారతి, రాధ, పోలు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దూరం

కనీస సౌకర్యాలకు నోచుకోని కనక పట్టణం

ప్రజలకు తప్పని పాట్లు : పట్టించుకోని అధికారులు



బురదమయమైన కనక పట్టణ రహదారి

కనిగిరి : నగర పంచాయతీలోని శివారు ప్రాంతాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. నగర పంచాయతీ ఏర్పడి నాలుగేళ్ల దాటినా కనక పట్టణం అభివృద్ధికి నోచుకోలేదు. అంతర్గత రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సదుపాయాలు లోపించాయి.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

కనక పట్టణంలో సుమారు 200 ఇళ్లు ఉన్నాయి. కాలనీలో నాలుగు రోడ్లు ఉండగా, చిల్లకంపలు, గుంటమిట్టలు పేరుకుపోతున్నాయి. కొద్దిపాటి వర్షాలు వచ్చిన బురదమయమవుతున్నాయి. కాల్వలు నిర్మించిన అధికారులు సీసీ రోడ్లు వేయలేదు. కనీసం వర్షాలకు గోతులు పడి మట్టికోసుకుపోయి కాలుపెట్టడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అంతర్గత రహదారులు బురదమయమై మురుగు నీరు చేరి కాలుపెట్టడానికి వీలు లేకుండా పోయింది. అయినా నగర పంచాయతీ అధికారులు, పాలకవర్గం రోడ్లకు మరమ్మత్తు చేసేందుకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నివాసాల మధ్య మురుగు ఉండిపోవడంతో దోమలు పెరిగి రోగాలు ప్రబలుతున్నాయి.



నివాసాల మధ్య ప్రవహిస్తున్న మురుగు

తాగునీటికి అవస్థలు : కనకపట్టణం కాలనీలో 8 బోర్లు ఉండగా నాలుగు బోర్లు పనిచేయడం లేదు. మిగిలిన బోర్లలోను నీరు సక్రమంగా రావటం లేదు. సాగర్‌నీరు వారానికి ఒకరోజు మాత్రమే ఇస్తుండటంతో నీటికోసం కాలనీ వాసులు అల్లాడుతున్నారు. బోర్లలో ఉన్న నీరు, ఫ్లోరైడ్‌శాతం అధికంగా ఉన్నందున గత్యంతరం లేక అనీటినే తాగుతున్నారు. నగర పంచాయతీ ఏర్పాటు చేసిన ట్యాంకర్లు రెండు, మూడురోజులకోసారి రావటంతో వాడుక నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.



అధ్వానంగా అంతర్గత రహదారులు

భోజన పథకానికి గ్యాస్ కనెక్షన్లు



మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో సుబ్బరత్నమ్మ

కనిగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం విధిగా వంట గ్యాస్‌ను వినియోగించాలని డిప్యూటీ డీఈవో జి సుబ్బరత్నమ్మ సూచించారు. స్థానిక మండల మానవవనరుల కేంద్రంలో శుక్రవారం జరిగిన హెచ్‌ఎంలో ఆమె మాట్లాడారు. ప్రతి పాఠశాల లోనూ తప్పని సరిగా రెండు సిలెండర్లు తీసుకోవాలని, మొదటి సిలెండరు రూ.1600లు, రెండో సిలెండర్‌కు రూ1450లు చెల్లించాలని సలహా ఇచ్చారు. గ్యాస్ స్టౌవులు కొనుగోలు చేయాలన్నారు. ఆర్‌ఎమ్‌ఎస్‌ఏ, యూపీ, ప్రైమరీ స్కూలు గ్రాంటు నుంచి అందుకోసం నిధులు వినియోగించుకోవచ్చునని సలహా ఇచ్చారు. కనిగిరి మండలంలో 110 పాఠశాలు ఉండగా, స్వాతి, హెచ్‌పీ గ్యాస్ కంపెనీలకు వాటిని కేటాయించినట్టు చెప్పారు. సమావేశంలో హెచ్‌ఎంలు నారాయణరెడ్డి, రామశర్మ, ఆర్ శ్రీనివాసులు, బత్తుల పద్మావతి, మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

155 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ గద్దె ఏడుకొండలు

సీయస్‌పురం(పామూరు) : ఆరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం విజయవంతమయ్యింది. 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధుల పట్ల ప్రజలు జగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో కేవీ రమణారావు, మన్నేపల్లి చిన్నమ్మ, ఎం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

త్రిపురాంతకం: రసాయినిక ఎరువు లు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేయడం ఎంతో మేలని మండల వ్యవసాయాధికారి డి.బాలాజీనాయక్ అన్నా రు. త్రిపురాంతకంలో రెండేళ్లగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ లాభాలు గడిస్తున్న రైతు త్రిపురాంతకేశ్వరరెడ్డి సాగుచేసిన జీలుగ, వరినారును ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు గత ఏడాది రసాయనిక ఎరువులు వాడకుండా 30 సెంట్ల పొలంలో బెండ పంటను సాగుచేసి 38 వేల ఆదాయం పొందినట్టు తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం వరిపంటను సాగు చేస్తున్నాడని తెలిపారు. దీనికోసం ముందుగా జీవామృతంతో విత్తన శుద్ధి చేసి నారు ఏపుగా పెరగటం కోసం మొదట విడతగా 200 లీటర్లు, రెండవ విడతగా 200 లీటరు జీవామృతం పోసినట్టు చెప్పారు. నారుపై ఇంతవరకు ఎటువంటి చీడపీడ పురుగులు, తెగుళ్లు రాలేదని అన్నారు.

జూదరుల అరెస్టు

కనిగిరి టౌన్ : నల్లారెడ్డిపల్లిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని ఎస్‌ఐ ఉప్పు శ్రీనివాసులు ఆకస్మికంగా దాడిచేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ9,600లు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకోండి

కనిగిరి : బ్రాహ్మణ కార్పొరేషన్ అమలు చేస్తున్న పెన్షన్ పథకాన్ని వినియోగించుకోవాలని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ పరశు సత్యగోపాల్ ఒక ప్రకటనలో సూచించారు. ఈ పథకం కింద నెలకు రూ. 1000 పెన్షన్ వస్తుందని,దీనిని అందరు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనే పథకాలను అమలు చేస్తోందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. వివరాలకు మొబైల్ నంబర్ 9440147956ను డయల్ చేయాలని ఆయన కోరారు.

గ్యాస్ కనెక్షన్ల మంజూరు

పీసీపల్లి : ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినట్టు ఎంఈవో నరసింహారావు తెలిపారు. మండలంలోని 56 ప్రాథమిక, యూపీ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లను ఇవ్వనున్నట్టు చెప్పారు. కుకింగ్ ఏజెన్సీలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసిందన్నారు.

శంకుస్థాపనకే పరిమితం

ముందుకు సాగని మున్సిపల్ భవన నిర్మాణం

కనిగిరి : అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. మున్సిపాలిటీ భవన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసినా ఫలితం లేకపోయింది. నాలుగేళ్ల కిందట నిధులు మంజూరుచేసినా భవన నిర్మాణం ముందుకు సాగడం లేదు.

మూలుగుతున్న నిధులు

మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు కావడంతో కొత్తూరు వద్ద కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మాణ స్థలం మార్చాలని కొందరు పట్టుబట్టడంతో పనులు ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో మున్సిపల్ భవనాలు నిర్మించాలని పాలకవర్గం తీర్మానించింది. అయితే ఆ స్థలం గ్రామకంఠం కావడంతో రెవెన్యూ నుంచి ఎన్‌వోసీ పత్రం కావాలని మున్సిపల్ అధికారులు కోరినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ భవనాలు ఇరుగ్గా ఉండడంతో పనులుకు ఇబ్బందిగా మారింది.



నాలుగేళ్ల కిందట వేసిన శిలాఫలకం

ఎన్‌వోసీ రాలేదు

కేవీ పద్మావతి, కమిషనర్

మున్సిపల్ భవన నిర్మాణం కోసం బోర్డు స్కూల్ స్థలం కేటాయిస్తూ తీర్మానించాం. రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌వోసీ రాకపోవడంతో అక్కడ పనులు చేపట్టలేకపోతున్నాము. నిధులకు కొరత లేదు.

అంగన్‌వాడీలో కలర్స్ డే

మార్కాపురం వన్‌టౌన్: స్థానిక గాంధీ బజారులోని అంగన్‌వాడీ కేంద్రంలో కలర్స్‌డేను పురస్కరించుకొని అర్బన్ సీడీపీవో జి.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్ బ్లూమ్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పీఎంపీ షేక్ మహబూబ్ బాష మాట్లాడుతూ అంగన్‌వాడీలలో మానసిక వికాసం పెంపునకు దోహదం చేస్తుందన్నారు. సీడీపీవో జి.లక్ష్మీదేవి మాట్లాడుతూ చిన్నారులకు రంగుల మీద అవగాహన కల్పించటానికి నెలకు ఒక కలర్‌ను పరిచ యం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. విద్యార్థులకు రెడ్ కలర్‌లో ఉన్న వస్తువులను చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీయస్ కో ఆర్డినేటర్ జె.భాగ్యలక్ష్మీ, సూపర్‌వైజర్ నీలోఫర్, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకట రత్నం, పద్మావతి, ధనలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు.

ఎన్ఐఓఎస్ పరీక్షలు రేపు

చినగంజాం : సాక్షరభారత్ కేంద్రాల్లోని వయోజనులకు ఆదివారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూల్ ద్వారాపరీక్షలు నిర్వహించనున్నట్లు సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ నున్నం అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి 9న జరిగిన 7వ విడత ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సీ-గ్రేడు వచ్చిన 83మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

లక్కవరం సమస్యల మయం


లక్కవరం గ్రామం వ్యూ

మార్టూరు: సాగర్ కాలువ పక్కన, జాతీయ రహదారికి 3 కి.మీ దూరంలో మండలంలో విసిరేసినట్లుగా ఉన్న లక్కవరం గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. తమ గ్రామంలో కనీస వసతులు కూడా లేవని గ్రామం గురించి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో చుట్టం చూపుగా అధికారులు వస్తారు కాని తమ సమస్యలు గురించి ఎవరు పట్టించుకోరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కోలలపూడి గ్రామ పంచాయతీలో శివారు గ్రామంగా లక్కవరం ఉండేది. కేవలం ఎస్సీలు మాత్రమే గ్రామంలో ఉండేవారు. దాదాపుగా 700 ఓట్లు ఉన్నాయి. అయితే ప్రత్యేక పంచాయతీగా 2013లో మొదటి పంచాయతీ ఎన్నికల్లో లక్కవరం ఏర్పడింది. దీంతో గ్రామం అభివృద్ది చెందుతుందని ప్రత్యేక పంచాయతీగా ఏర్పడటంతో తమ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఇతర గ్రామాల ప్రజా ప్రతినిధుల పెత్తనం తమపై ఉండదని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. మరి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని అంటున్నారు. సాగర్ కాలువ పక్కనే ఉన్నా తాగేందుకు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు.

నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్


నీరు రాని కొళాయి


పూర్తిగాని మరుగుదొడ్డి

గ్రామంలో మంచినీటి కోసం ప్రపంచ బ్యాంకు నిధులతో 40 వేల లీటర్ల కెపాసిటీతో ఓ వర్ హెడ్ ట్యాంక్ కూడా ఏర్పాటు చేశారు. గ్రామం పక్కనే ఉన్న రామకూరు చెరువు నుంచి ఈ గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుకు నీళ్ల చేరాలి ఇక గ్రామంలో పబ్లిక్ కుళాయిలు కూడా ఏర్పాటు చేశారు కాని రాంకూరు చెరువు నుండి ఓవర్ హెడ్ ట్యాంకుకు నీళ్లు సక్రమంగా చేరవు. గ్రామంలోని వీధి కుళాయిలకు నీరు అందదు.

పనిచేయని వీధిలైట్లు

గ్రామంలో వీధి లైట్లు పనిచేయడం లేదని రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో రాత్రిళ్లు పురుగు పుట్రా కారణంగా వీధులలో నడవాలంటే భయంగా ఉందని మహిళలు, పిల్లలు వాపోతున్నారు.

ఎక్కడ మురుగు అక్కడే

గ్రామంలో సైడు కాల్వలు లేవు. ఏదో ఓ కటి అర రోడ్డు మాత్రమే వేశారు. దీంతో ఇళ్లల్లో నుంచి వచ్చిన మురుగు ఎక్కడికక్కడే నిలిచి పోతున్నది. రాత్రయితే దోమలు కారణంగా పిల్లలు మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నా బిల్లులు రావని వాటి జోలికి వెళ్లకుండా ఆగిపోయారు.

కరువు డబ్బులు రాలేదు



-తాళ్లూరి పిచ్చియ్య, లక్కవరం

కరువు డబ్బులు 3 నెలల నుంచి రాలేదు. ఏ రోజు కారోజు కూలి పనులు చేసుకొని బతుకుతాం. మా గ్రామం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.

వీధి లైట్లు వెలగవు



-తాళ్లూరి అత్య, లక్కవరం

రాత్రంతా చీకటిగా ఉంటుంది. వీధి లైట్లు వెలగవు. సపరేట్‌గా పంచాయితీ అయ్యిందన్న సంతోషం లేదు. ఏమి అభివృద్ధి పనులు జరగడం లేదు.


నంద్యాలలో ప్రచారంలో పాల్గొన్న ఏలూరి

నంద్యాల ఎన్నికల ప్రచారంలో
పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నంద్యాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం భారీగా ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నాయకులతోపాటు, ఏలూరి అభిమానులు నంద్యాల తరలి వెళ్లి అక్కడ ప్రచారంలో పాల్గొంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలే తమ అభ్యర్థిని గెలిపిస్తాయని ఏలూరి ధీమా వ్యక్తం చేశారు. ఏలూరి సాంబశివరావుతో పాటు, బీమా మంత్రి అఖిల ప్రియ ప్రచారంలో పాల్గొని టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.

గ్రామంలో పందులు తిరిగితే చర్యలు

ఇంకొల్లు : పందుల యజమానులు ఇష్టానుసారంగా వదిలివేయటం కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇకపై పందులను అలా వదిలినట్లయితే వాటిని గ్రామం బయటకు తరలించి యజమానులపై చర్యలు తీసుకుంటామని గ్రామసర్పంచ్ తానికొండ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం ప్రత్యేకసిబ్బందితో పందులను పట్టుకునే కార్యక్రమం ప్రారంభించగా యజమానులందరూ పంచాయతీ కార్యాలయంకు చేరుకుని 20వ తేదీ వరకు గడువు ఇవ్వమని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాల పెంపుపై హర్షం

పర్చూరు: సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న క్లష్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెస్సెంజర్స్‌గా, కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న వారికి ప్రభుత్వం వేతనాల పెంపునకు సంబంధించిన ప్రొసీడింగ్స్ విడుదల చేయటంపై శుక్రవారం ఏపీసీఆర్‌పీడబ్ల్యూ తరుపున హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు గిరి శ్రీనివాసరావు, ఉపాసి సాయికుమార్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నూరుశాతం అక్షరాస్యత సాధించాలి

ఇంకొల్లు : గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులుగా ఉన్న వారిని నూరుశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సాక్షరభారత్ జిల్లా పర్యవేక్షకుడు పోతురాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సమన్వయకర్త గిద్యాన్‌బాబు అధ్యక్షతన సాక్షరభారత్ గ్రామ సమన్వయకర్తల సమావేశంలో మాట్లాడారు.

పూనూరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

యద్దనపూడి : మండల పరిధిలోని పూనూరు హైస్కూల్‌లో గత విద్యాసంవత్సరం 10వ తరగతిలో 10 పాయింట్లు పొందిన మేకా పవన్‌కల్యాణ్‌కు ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు లభించినట్లు ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

చినగంజాం : స్థానిక భావనారాయణస్వామి కల్యాణమండపంలో శ్రావణమాస సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆలయ కల్యాణమండలపంలో రాజ్యలక్ష్మీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టు వస్త్రాలతో, పలురకాల పూలతో విశేషంగా అలంకరించి వేదపండితులు నారాయణం బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కుంకుమ, అష్టోత్తర విశేషపూజలు చేశారు. స్థానిక లలితాంబ ఆలయంలో అమ్మవారిని వరలక్ష్మీదేవిగా అలంకరిం 108కలశాలతో నీలాభిషేకం, పంచామృతాభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన మహిళలు వ్రతాలలో అధికసంఖ్యలో పాల్గొన్నారు.


చినగంజాంలో
వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు


చెరుకూరులో వరలక్ష్మీ పూజాకార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు

ముగిసిన శ్రావణ ఆధ్యాత్మిక సమ్మేళనం

పర్చూరు(చెరుకూరు): విశిష్ట దేవాలయంగా పేరుగాంచిన పర్చూరు మండలం చెరుకూరులోని త్రివిక్రమ స్వామివారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రావణ ఆధ్యాత్మిక సమ్మేళన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీదేవి-భూదేవి అమ్మవార్లకు కుంకుమార్చన చేపట్టారు. నూటొక్క మంది మహిళా భక్తులచే వరలక్ష్మీ పూజా కార్యక్రమాలను పరాశం దీక్షితులు నల్లూరి రాంబాబు సారథ్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరికథ భక్తులను అలరింపజేసింది. వేకువ జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్యాస్ ఏర్పాటు చేయాలి

యద్దనపూడి : పాఠశాల విద్యార్థులకు గ్యాస్‌ద్వారానే మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయాలని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఎంఆర్సీ బిల్డింగ్‌లో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. గ్యాస్ లేకపోతే ఎస్ఎంఎస్ నిధులతో వెంటనే గ్యాస్ కనెక్షన్ఏర్పాటు చేసుకోవాలని, వంటగదుల్లోనే వంట చేయాలని ఆయన తెలిపారు.

22నుంచి పర్చూరులో ఉచిత కంప్యూటర్ శిక్షణ

పర్చూరు: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పర్చూరులో ఈనెల 22నుంచి పర్చూరులో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అన్నవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కూరపాటి జగన్ శుక్రవారం తెలిపారు. శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలను కూడా అందజేయటం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9666115733, 7658950504 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో జయరాజు

ప్రతిపాఠశాలకు గ్యాస్‌కనెక్షన్ తప్పనిసరి

ఇంకొల్లు : మండలంలో మధ్యాహ్నభోజనపథకం నిర్వహించే ప్రతి ప్రభుత్వపాఠశాల తరుపున రెండుసిలిండర్లు కలిగిన గ్యాస్‌కనెక్షన్లు తప్పనిసరిగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి జయరాజు సూచించారు. శుక్రవారం స్థానిక విద్యావనరుల కేంద్రం లో మండలంలోని ఆయా పాఠశాలల హెచ్ఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాయింట్‌కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో తమ మెయింటినెన్స్ గ్రాంటు నుంచి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్‌కనెక్షన్ పొందాలన్నారు. ఇందుకోసం ఖర్చు చేసిన రూ.4,800లను ప్రభుత్వం నుంచి అందుతాయన్నారు.

సమయ పాలన పాటించకుంటే చర్యలు

పర్చూరు: సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోక తప్పదని మండల విద్యాశాఖాధికారి దామా నాగేశ్వరావు హెచ్చరించారు. స్థానిక ఎంఆర్సీలో శుక్రవారం ప్రాథమిక, ప్రాథమికోత్నత్న పాఠశాలల స్థాయిలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 24నుంచి వార్షిక తనిఖీలు జరుగుతాయని, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు

చినగంజాం : మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తప్పనిసరిగా ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా మధ్యాహ్నభోజనం వండటానికి ఎల్‌పీజీ తీసుకోవాలని ఎంఈఓ సూచించారు.

ఆంధ్రజ్యోతి
4
సంతనూతలపాడు
ప్రకాశం • శనివారం 19 ఆగస్టు 2017

కాలువల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

కలెక్టర్‌కు రైతు నాయకుల వినతి

మద్దిపాడు రూరల్ : గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని రైతు నాయకులు లింగా సంజీవరెడ్డి, నారిపెద్ది వరహాలచౌదరి కలెక్టర్ వినయ్‌చంద్‌ను కోరారు. శుక్రవారం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన కలెక్టర్‌ను వారు కలిసి కొద్దిసేపు మాట్లాడారు. మేజరు కాల్వల చివర నిర్మించాల్సిన టెయిలెండ్‌లు పూర్తికాకపోవడం, పూర్తయిన చోట్ల డ్రెయిన్ నీరు దగ్గర్లోని వాగులకు, చెరువులకు మళ్లించకపోవడంతో కాల్వలకు నీళ్ల వదిలినప్పుడు చివరి భూములు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. దీని వలన తరచూ రైతులు నష్టపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాల్వల్లో ఉన్న చెట్లను తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న వంతెనలను నిర్మించాలని కోరారు. ప్రాజెక్టు నీళ్లు లీకవుతుండడం వలన తమ గ్రామ పొలాలన్నీ ముంపునకు గురవుతున్నాయని మల్లవరంనకు చెందిన వరహాల చౌదరి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని చెంచిరెడ్డి కుంట నుంచి నేరేడు వాగుకు నీళ్ల మళ్లించే పనులు పెండింగ్‌లో పడ్డాయని వాటిని త్వరగా పూర్తి చేయగలిగితే మల్లవరం రైతులకు ఇబ్బందులు తప్పుతాయని నివేదించారు. సావధానంగా విన్న కలెక్టర్ వినయ్‌చంద్ సమస్యల పరిష్కారానికి అవసరమయిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న సంజీవరెడ్డి, వరహాల చౌదరి

పొలాల్లో ఇసుక తవ్వకాలు నిలిపివేయించాలని వినతి

మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్టు పరిసరాల్లోని పొలాల్లో అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయించాలని ఆప్రాంత రైతులు కలెక్టర్ వినయ్ చంద్‌ను కోరారు. శుక్రవారం రిజర్వాయర్ సందర్శనకు వచ్చిన ఆయనకు వినతి పత్రం అందజేశారు. కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వుతుండటంతో తమ పొలాలు కోతకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టును నిర్మించిన కాంట్రాక్టు సంస్థ నది కట్టలకు ఇరువైపులా రివెట్‌మెంటు చేయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. దీనిపై స్పందించిన కలెక్టరు వినయ్‌చంద్ రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.



కేక్‌ను కట్ చేస్తున్న రావిపాటి, పక్కన టీడీపీ నాయకులు

ఘనంగా 'రావిపాటి' జన్మదిన వేడుకలు

చీమకుర్తి : టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి మన్నం ప్రసాద్, ఆర్యవైశ్య సంఘ నాయకులు శిద్దా సుధాకర్, నూకల సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



బీఎన్‌కు బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్న దిలీప్‌కుమార్

టీడీపీ ఈదుమూడి గ్రామ అధ్యక్షుడిగా దిలీప్‌కుమార్

నాగులుప్పలపాడు : టీడీపీ ఈదుమూడి గ్రామ అధ్యక్షుడిగా కొండ్రగుంట దిలీప్ కుమార్ ఎంపికయ్యారు. ఈమేరకు ఆయన శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జి బి.ఎన్. విజయ్‌కుమార్ నుంచి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఒంగోలులో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి, టీడీపీ నాయకులు కావూరి వాసు, కుర్రా వీరాంజనేయులు పాల్గొన్నారు.

పార్వతీదేవికి బంగారు నగ బహూకరణ

చీమకుర్తి : పట్టణంలోని శిద్దావారి వీధిలో ఉన్న గంగా పార్వతి సమేత నాగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న పార్వతీదేవికి మూల లక్ష్మీరెడ్డి, ఆయన సతీమణి పద్మావతిలు బంగారు నక్లెస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్, సుందరం, శ్రీనివాసులు, పి. సుబ్బారావు, కె. సుబ్బారావు, గ్రంధిశెట్టి శ్రీనివాసులు, నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది మంది ఉపాధ్యాయులకు వీడ్కోలు

సంతనూతలపాడు : మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన తొమ్మిది మంది ఉపాధ్యాయులకు శుక్రవారం గ్రామస్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎ. దయాకర్ అధ్యక్షతన జరిగిన సభలో తొమ్మిది మందినీ సత్కరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మద్దిపాడు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో ఆయన వైద్యులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో విష జ్వరాలు, డయేరియా, మలేరియా విజృంభించే అవకాశం ఉందన్నారు. ఈ దృష్ట్యా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. 9 నుంచి 15 సంవత్సరాలోపు పిల్లలకు విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయాలన్నారు. సమావేశంలో సీహెచ్‌వో దీవెనమ్మ, భాస్కర్, బాలకోటయ్య, శ్రీదేవి, ఇందిర, దరియ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

మద్దిపాడు: గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కె.ఎల్. నరసింహారావు హెచ్చరించారు. శుక్రవారం అయన తహసీల్దార్ కార్యాలయంలో విలేఖరుతో మాట్లాడారు. గృహ నిర్మాణాల కోసం ఇసుక అవసరమైన వారు తప్పని సరిగా తహసీల్దార్ అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించి ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అనుమతించిన రీచ్‌లలోనే ఇసుక తవ్వుకోవాలన్నారు.

520మందికి ఎంఆర్ టీకాలు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : ఉప్పుగుండూరులో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) టీకాలకు సంబంధించి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. 520 మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కులదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.ఎల్. నాగేశ్వరరావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పలపాడు రోడ్డులో చిల్లచెట్ల తొలగింపు

అమ్మనబ్రోలు (నాగులుప్పలపాడు) : అమ్మనబ్రోలు - చీర్వానుప్పలపాడు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్లచెట్ల తొలగింపునకు అమ్మనబ్రోలులోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చింది. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న చెట్లను శుక్రవారం ఎక్సకవేటర్‌తో తొలగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆళ్ల సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ పని చేశామన్నారు.

రేపు సాక్షర భారతి పరీక్షలు

సంతనూతలపాడు : సాక్షర భారతి కేంద్రాలలో విద్యనభ్యసించిన 461 మందికి ఆదివారం పరీక్షలు జరుగుతాయని వయోజన విద్య సూపర్ వైజర్ రమణారావు తెలిపారు. వీరికోసం మండలంలో 21 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఐవోఎస్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాక్షర భారతి మండల కోఆర్డినేటర్ బొంతా సుబ్బారావు, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. దేవసేన తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

12

ఒంగోలు

ప్రకాశం ● శనివారం 19 ఆగస్టు 2017

సాగర్ నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే సాగర్ నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ నగర సమితి కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒంగోలులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండు ఎస్ఎస్ ట్యాంకులతో పాటు గుండ్లకమ్మ నుంచి నీటిని తెచ్చేందుకు కోట్లు వెచ్చించి నిర్మాణాలు చేశారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం లేని కారణంగా ప్రస్తుతం నగరంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



సంతపేట సాయిబాబా ఆలయంలో..



కొప్పోలులో వరలక్ష్మి వ్రతాలు



కొప్పోలులో వరలక్ష్మి వ్రతాలు చేస్తున్న మహిళలు

నగర పరిధిలోని కోప్పోలులో చెన్నకేశవస్వామి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పురోహితులు పరాంకుశం సమీర్‌కుమార్ ప్రసంగిస్తూ వరలక్ష్మీవ్రతాల వలన సకల సౌఖ్యాలు ఫలిస్తాయని, కుటుంబవృద్ధి, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యత నెలకొంటుందన్నారు. మహిళలు సౌభాగ్యవంతులుగా ఉంటారని వివరించారు. పురోహితులు పరాంకుశం నారాయణం కళ్యాణ చక్రవర్తి, సుబ్రమణ్యశాస్త్రిలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త, చైర్మన్ కొలును వెంకటశేషారెడ్డి, ఈవో ఆళ్ల సాంబశివరావు పర్యవేక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. -ఒంగోలు రూరల్

'ఆంధ్రకేసరి' జీవితంపై వ్యాసరచన పోటీ

ఒంగోలు కల్చరల్ : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి వారోత్సవాలలో భాగంగా ఆయన జీవిత చరిత్రపై విద్యార్థినులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గాయత్రి ఆధ్యాత్మిక మండలి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని జ్వాలాదీపక్, ద్వితీయ బహుమతిని టి.రాజారత్నం, తృతీయ బహుమతిని జి.లలిత దక్కించుకున్నారు. విజేతలకు సూపర్‌బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్ బహుమతులను అందజేశారు. మండలి అధ్యక్ష, కార్యదర్శులు మైనంపాటి సాయికుమార్, పమిడిఘంటం శివరామకృష్ణ ప్రసాదు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాయిశ్రీధర్, ఉపాధ్యాయునిలు ఎస్.తులసీ ప్రభ, పి.అంజలి, వి.వరలక్ష్మి పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా

రత్నమహల్---ఆనందోబ్రహ్మ

గోపి ---జయజానకి నాయక

సాయిసరోజ్ -- లై

తులసీరాం --- జయ జానకి నాయక

జయరాం ---నిన్నుకోరి

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----

నక్షత్రం, గౌతమ్‌నంద, జయజానకి నాయక, నేనే రాజు నేనేమంత్రి,

ఆంధ్రకేసరినగర్‌లో మద్యం దుకాణం వద్దంటూ నిరసన

ఒంగోలు క్రైం : కర్నూలురోడ్డులో ఆంధ్రకేసరి నగర్ రెండో లైన్‌లో బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులు రద్దు చేయాలని ఆ ప్రాంత ప్రజానీకం నిరసన తెలిపారు. శుక్రవారం డీవైఎఫ్ఐ నేతృత్వంలో స్థానిక మహిళలు నిరసన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా గుడి, బడి, వసతిగృహం, ఆసుపత్రి ఉన్న ప్రాంతాల్లో మద్యం దుకాణాలు పెట్టకూడదనే నిబంధనను తుంగలో తొక్కి కేవలం మద్యం యజమానులకు ఒత్తాసు పలకడమేమిటని ప్రశ్నించారు. అక్కడ బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులు రద్దు చేయాలని నినాదాలు చేశారు. డీవై ఎఫ్ఐ నగర కార్యదర్శి కె.ఎఫ్.బాబు హెచ్చరించారు.



ఆందోళన చేస్తున్న యువత, మహిళలు

సాక్షర భారతి పరీక్షలను బాధ్యతగా నిర్వహించాలి



ఒంగోలు రూరల్ : సాక్షర భారతి గ్రామ కోఆర్డినేటర్లు ఈ నెల 20వ తేదీన జాతీయ సార్వత్రిక విద్యా పరీక్షలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూపర్‌వైజరు రమణారావు చెప్పారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సాక్షరబారతి కోఆరినేటర్ల సమావేశంలో మండల సాక్షరభారతి కోఆర్డినేటర్ నత్తల అజైబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా పరీక్ష పత్రాలు, పోస్టర్లను గ్రామ కోఆర్డినేటర్లుకు సూపర్‌వైజర్ అందజేశారు.

గ్రామ సాక్షర భారతి గ్రామ కోఆర్డినేటర్ల కు పోస్టర్లు, పరీక్ష పత్రాలు ఇస్తున్న సూపర్‌వైజర్

దశరాజుపల్లి వద్ద 400 మొక్కలు నాటిన డ్వాక్రా మహిళలు

ఒంగోలు రూరల్ : ఒంగోలు మండలం దశరాజుపల్లిలో ఒక కిలోమీటరు మొక్కలునాటే కార్యక్రమం వెలుగు ఏపీఎం కె.విజయకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 మొక్కలు నాటినట్లు ఆమె తెలిపారు. చెట్లు పెంచితేనే మానవుని మనుగడకు ఆధారమన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ శ్రీనివాసులు, డ్వాక్రాగ్రూపు గ్రామ అధ్యక్షురాలు వనితాదేవి, సహాయకురాలు సుభాషిణి పాల్గొన్నారు.



నగరంలో ఈ వారం

రేపు మెగా రక్తదాన శిబిరం

ఒంగోలు కలెక్టరేట్ : ప్రముఖ సినీ నటుడు, రాజ్యసభ సభ్యుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటలకు స్థానిక సరస్వతి శిశు మందిర్ వద్ద మెగా రక్తదాన శిబిరం, ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు చెరుపతి రాంబాబు, నగర అధ్యక్షుడు పిల్లి రాజేష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కిమ్స్ వైద్యుల ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపు జరుగుతుందని పేర్కొన్నారు.

రేపు చేవూరి సంతాపసభ

ఒంగోలు కలెక్టరేట్ : యానాది సంగాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, జర్నలిస్టు దివంగత చేవూరి శ్రీరామమూర్తి సంతాప సభ ఆదివారం స్థానిక అంబేద్కర్ గ్రంథాలయంలో జరుగుతుందని గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరం సత్యం ఒక ప్రకటనలో తెలిపారు.

20న విజయవాడలో జరిగే సభను విజయవంతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : విజయవాడలో ఈ నెల 20వ తేదీన జరగనున్న ఆంధ్రరాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల యువజన సంఘం శంఖారావాన్ని విజయవంతం చేయాలని గాండ్ల సంఘం నాయకులు గాండ్ల వెంకట సుబ్బయ్య, గాండ్ల రుద్దర గోపీ, ముత్యాలపాటి రాంబాబు, వి. సురేష్‌లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. జిల్లాలో గాండ్ల తెలికులందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

21న వృషభ సహిత గోపూజ

ఒంగోలు కల్చరల్ : అమావాస్య రోజున సూర్యగ్రహణం సందర్భంగా ప్రత్యేక వృషభ సహిత గోపూజ నిర్వహిస్తున్నట్లు జ్ఞానసింధు అధ్యక్షుడు పరమాత్ముని రామచంద్రమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జయరాం సెంటర్‌లోని శ్రీ బాపూజీ గో సంరక్షణశాలలో సోమవారం సాయంత్రం 6.30 గంటలకు పూజ కార్యక్రమం ఉంటుందని, ఎటువంటి రుసుం లేదని, భక్తులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

23న శ్రీనివాస కల్యాణం

ఒంగోలు కల్చరల్ : కొత్తపట్నం మండలం ఆకుల అల్లూరు గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన శంఖు, చక్ర, నామాల ప్రారంభోత్సవ కార్యక్రమం, శ్రీనివాస కల్యాణోత్సవం ఈ నెల 23వ తేదీ జరుగుతుందని ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాససాహిత్య ప్రాజెక్టు విశేషాధికారి శ్రీశ్రీశ్రీ పగడాల ఆనందతీర్థాచార్యుల చేతులమీదుగా కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.